


www.aksharamtelugudaily.com

# సుఫల అక్షరం

సామాన్యుడి అస్త్రం తెలుగు దినపత్రిక

శనివారం 9 డిసెంబర్ 2023 ఎడిటర్ : షేక్ యాకూబ్ పాషా

పేజీలు : 12+12 సంపుటి : 06 సంచిక : 263 వెల : రూ.3/- కొత్తగూడెం తెలంగాణ

CIRCULATED BY : ADILABAB,, ASIFABAD, BHADRADRI KOTHAGUDEM, HYDERABAD, JAGITYAL, JAYASHANKER, JOGULABMA, KAMAREDDY, KHAMMAM, MAHABUBABAD, MAHABOODNAGAR, MANCHIRYAL, MEDCHAL, MALKAJGIRI, NAGARKARNOOL, NALGONDA, NIRMAL, NIJAMABAD, RAJANNA SIRICILLA, RANGAREDDY, SANGA REDDY, SIDDIPET, SURYAPET, VIKARABAD, WANAPARTHY, WARANGAL (RURAL), WARANGAL (URBAN), YADADRI

## నేడు బీఆర్ఎస్ఎల్పీ సమావేశం

తెలంగాణ భవన్‌లో కేటీఆర్ అధ్యక్షతన భేటీ

సభలో అనుసరించాల్సిన వ్యూహంపై చర్చ



# విద్యుత్తు పరిస్థితిపై సీఎం సమీక్ష

## హాజరైన మంత్రులు, సీఎస్, ఉన్నతాధికారులు

## నాకు సమాచారం లేదు : ట్రాన్స్‌కో, జెన్‌కో సీఎండీ

**హైదరాబాద్, డిసెంబర్ 8 అక్షరం న్యూస్**

రాష్ట్రంలో విద్యుత్తు పరిస్థితిపై డాక్టర్ బీఆర్ అంబేద్కర్ సచివాలయంలో ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్‌రెడ్డి అధ్యక్షతన శుక్రవారం ఉన్నతస్థాయి సమీక్ష సమావేశం జరిగింది. మంత్రులు ఉత్తమ్‌కుమార్‌రెడ్డి, పొన్నం ప్రభాకర్, పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డితోపాటు ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారి, ముఖ్యమంత్రి కార్యాలయం ముఖ్య కార్యదర్శి శేషాద్రి, ఆర్థికశాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు, ఇంధనశాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి సునీల్ శర్మ, సింగరేణి సీఎండీ ఎన్ శ్రీధర్, ఎస్పీడీసీఎల్ సీఎండీ రఘుమారెడ్డి, ఎన్పీడీసీఎల్ సీఎండీ గోపాల్‌రావు తదితరులు హాజరయ్యారు.

**నాకు ఎలాంటి సమాచారం లేదు: ప్రభాకర్‌రావు**

విద్యుత్తుశాఖపై సమీక్ష సమావేశానికి సంబంధించి తనకు ఎలాంటి సమాచారం లేదని, అధికారికంగా పిలుపు అందలేదని ట్రాన్స్‌కో, జెన్‌కో సీఎండీ దేవులపల్లి ప్రభాకర్‌రావు మీడియాకు తెలిపారు. సమీక్షకు ఎందుకు హాజరుకాలేదన్న ప్రశ్నకు ఆయన సమాధానమిస్తూ సమావేశానికి సంబంధించి తనకు సమాచారం రాలేదని, సీఎం పిలిస్తే వెళ్లకుండా ఎందుకు ఉంటానని ఎదురు ప్రశ్నించారు. విద్యుత్తుశాఖ నుంచి కానీ.. సీఎంవో నుంచి కానీ తనకు ఎలాంటి పిలుపు రాలేదని ప్రభాకర్‌రావు స్పష్టం చేశారు.

మిగతా 2లో..



## తెలంగాణ ప్రొటెం స్పీకర్‌గా

# అక్బరుద్దీన్ ఒవైసీ




**హైదరాబాద్, డిసెంబర్ 8 అక్షరం న్యూస్**

తెలంగాణ అసెంబ్లీ ప్రొటెం స్పీకర్‌గా ఆరు సార్లు శాసనసభకు ఎంపికైన ఎంఐఎం నేత అక్బరుద్దీన్‌ను నియమించారు. కొత్తగా ఎన్నికైన ఎమ్మెల్యేలతో శనివారం ఆయన ప్రమాణస్వీకారం చేయించనున్నారు. రేపటి (శనివారం) నుంచి తెలంగాణ అసెంబ్లీ సమావేశాలు ప్రారంభం కానున్నాయి. నాలుగో రోజులపాటు ఈ సమావేశాలు కొనసాగనున్నాయి. కొత్త స్పీకర్‌ను ఎన్నుకునే వరకు అక్బరుద్దీన్ ప్రొటెం స్పీకర్‌గా

మిగతా 2లో..

## సూర్యుడ్ని తొలిసారి ఫొటో తీసిన

# ఆదిత్య ఎల్-1



## భవిష్యత్తులో సీపీఐతో కలిసే

# ముందుకెళ్తాం



**హైదరాబాద్, డిసెంబర్ 8 అక్షరం న్యూస్**

కాంగ్రెస్ పార్టీ విజయంలో సీపీఐ సంపూర్ణ మద్దతు ఉన్నదని, భవిష్యత్తులోనూ తాము కలిసే ముందుకెళ్తామని మంత్రి పొన్నం ప్రభాకర్ తెలిపారు. మంత్రిగా బాధ్యతలు తీసుకున్న నేపథ్యంలో పొన్నం.. మానకొండూరు ఎమ్మెల్యే డాక్టర్ సత్యనారాయణను వెంటబెట్టుకొని సీపీఐ నాయకులను కలిసేందుకు శుక్రవారం హైదరాబాద్ మగ్ధుం భవన్‌కు వచ్చారు. సీపీఐ జాతీయ కార్యదర్శి సయ్యద్ అజీజ్ పాషా, రాష్ట్ర కార్యదర్శి, ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు, జాతీయ కార్యవర్గ సభ్యుడు చాడ వెంకట్‌రెడ్డి తదితరులతో సమావేశమయ్యారు. అనంతరం వారు మీడియాతో మాట్లాడారు. శాసనసభలో కమ్యూనిస్టు పార్టీలు, అన్ని వర్గాల ప్రజల పక్షాన తాను నిర్మాణాత్మక సహకారాన్ని అందిస్తానని కూనంనేని తెలిపారు.

# మహిళలకు బస్సు ఉచితం

నేటినుంచే 'మహాలక్ష్మి' ఉచిత బస్సు స్కీం

ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి చేతులమీదుగా పథకం ప్రారంభం

పల్లెవెలుగు, ఎక్స్‌ప్రెస్ బస్సుల్లో మహిళలకు ఉచిత ప్రయాణం

హైదరాబాద్‌లో ఆర్డినరీ, మెట్రో ఎక్స్‌ప్రెస్ బస్సుల్లో అమలు

కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల గుర్తింపుకార్డులు ప్రామాణికం

మార్గదర్శకాలు వెల్లడించిన టీఎస్ఆర్టీసీ ఎండీ సజ్జనార్

**హైదరాబాద్, డిసెంబర్ 8 అక్షరం న్యూస్**

రాష్ట్రవ్యాప్తంగా మహిళలకు శనివారం నుంచి ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణం అందుబాటులోకి రానున్నది. హైదరాబాద్‌లోని అసెంబ్లీ ప్రాంగణంలో శనివారం మధ్యాహ్నం 1.30 గంటలకు మహిళలకు ఉచిత ప్రయాణ పథకం 'మహాలక్ష్మి'ని సీఎం రేవంత్‌రెడ్డి లాంఛనంగా ప్రారంభిస్తారని

మిగతా 2లో..



# కేసీఆర్‌కు సర్జరీ విజయవంతం

ఎర్రవల్లి నివాసంలో జారిపడిన కేసీఆర్

హుటాహుటిన హైదరాబాద్ తరలింపు

ఎడమ కాలి తుంటిలో ఫ్రాక్చర్ గుర్తింపు

దవాఖానకు భారీగా తరలివచ్చిన నేతలు

రికవరీకి 6-8 వారాల సమయం పట్టొచ్చు


కోలుకోవాలని ప్రధాని, పలువురి ఆకాంక్ష

అభిమానులు ఆందోళన చెందొద్దు: కేటీఆర్

మిగతా 2లో..

**హైదరాబాద్, డిసెంబర్ 8 అక్షరం న్యూస్**

బీఆర్ఎస్ అధినేత, మాజీ సీఎం కేసీఆర్‌కు శుక్రవారం తుంటి ఎముక మార్పిడి శస్త్రచికిత్స జరిగింది. ఆయన ఎర్రవల్లిలోని తన నివాసంలో గురువారం రాత్రి కాలు జారిపడ్డారు. దీంతో కుటుంబసభ్యులు హుటాహుటిన ఆయనను సోమాజిగూడలోని యశోద దవాఖానకు తరలించారు. వైద్యులు సీటీ స్కాన్ సహా అనేక రకాల వైద్య పరీక్షలు



# కొత్త అసెంబ్లీ కొలువు నేడే

ఉదయం 11 గంటలకు మూడో శాసనసభ ప్రారంభం

ప్రొటెం స్పీకర్‌గా ప్రమాణం చేయనున్న అక్బరుద్దీన్ ఒవైసీ

కొత్తగా ఎన్నికైన ఎమ్మెల్యేలతో అసెంబ్లీలో ప్రమాణ స్వీకారం

తొలిసారి అసెంబ్లీలో అడుగుపెట్టనున్న 51 మంది



**హైదరాబాద్, డిసెంబర్ 8 అక్షరం న్యూస్**

తెలంగాణ రాష్ట్ర మూడో శాసనసభ తొలి సమావేశం శనివారం ఉదయం 11 గంటలకు ప్రారంభం కానున్నది. గవర్నర్ తమిళసై సౌందరరాజన్ ఆదేశాల మేరకు శాసనసభ కార్యదర్శి వీ నర్సింహాచార్యులు శుక్రవారం గెజిట్ నోటిఫికేషన్ విడుదల చేశారు. సభలో సీనియర్ ఎమ్మెల్యే అయిన అక్బరుద్దీన్ ఒవైసీతో ఉదయం 8.30 గంటలకు స్పీకర్ ప్రొటెంగా రాజ్‌భవన్‌లో గవర్నర్ ప్రమాణస్వీకారం చేయిస్తారు. 11 గంటలకు అసెంబ్లీ సమావేశం ప్రారంభమవుతుంది. ఆ వెంటనే శాసనసభ నియమావళిని అనుసరించి ఎమ్మెల్యేలతో ప్రొటెం స్పీకర్ ప్రమాణ స్వీకారం చేయిస్తారు. ఎన్నికైన ఎమ్మెల్యేలందరూ ప్రమాణస్వీకారానికి హాజరు కావాలని కోరుతూ అసెంబ్లీ కార్యదర్శి లేఖలు రాశారు. మూడో శాసనసభ మొదటి సమావేశాన్ని పురస్కరించుకొని అసెంబ్లీకి రంగులు వేయించి సర్వాంగ సుందరంగా తీర్చిదిద్దారు. శాసనసభ ప్రాంగణంలోని

# ప్రజాదర్బార్ ప్రారంభం

తొలిరోజు అర్జీలు స్వీకరించిన సీఎం రేవంత్‌రెడ్డి

సమస్యల పరిష్కారానికి అధికారులకు ఆదేశాలు

దివ్యాంగులకు ప్రాధాన్యం ఇచ్చిన ముఖ్యమంత్రి

సాయంత్రం వరకు వినతులు స్వీకరించిన సీతక్క

ఫిర్యాదుదారులను అదుపు చేసేందుకు బారికేడ్లు ఏర్పాటు





# కేసీఆర్‌కు సర్జరీ విజయవంతం

నిర్వహించారు. కేసీఆర్ ఎడమ కాలి తుంటి భాగంలో ఫ్రాక్చర్ అయినట్టు గుర్తించారు. ఈ మేరకు వైద్యులు హెల్త్ బులెటిన్ విడుదల చేశారు. సాయంత్రం కేసీఆర్‌కు తుంటి ఎముక మార్పిడి శస్త్ర చికిత్స నిర్వహించారు. శస్త్ర చికిత్స అనంతరం కేసీఆర్ సంపూర్ణంగా కోలుకోవడానికి 6-8 వారాల సమయం పడుతుందని వెల్లడించారు. కేసీఆర్ ఆరోగ్య పరిస్థితి నిలకడగానే ఉన్నదని తెలిపారు. కేసీఆర్ వెంట ఆయన సతీమణి శోభ, కుమారుడు కేటీఆర్, కూతురు కవిత, మనుమడు హిమాన్షు, ఎంపీ సంతోశ్ కుమార్, మాజీ మంత్రి హరీశ్‌రావు, ఇతర కుటుంబ సభ్యులు ఉన్నారు.

ఎవరూ దవాఖానకు రావొద్దు: హరీశ్‌రావు

కేసీఆర్ ఆరోగ్య పరిస్థితి తెలుసుకున్న బీఆర్ఎస్ నేతలు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద ఎత్తున దవాఖానకు తరలివచ్చారు. ఈ నేపథ్యంలో ఎవరూ దవాఖానకు రావొద్దని మాజీ మంత్రి హరీశ్‌రావు కోరారు. దవాఖాన వద్ద ఆయన మీడియాతో మాట్లాడారు. కింద పడటంతో తుంటి ఎముక విరిగిందని, ప్రస్తుతం ఆరోగ్యం నిలకడగా ఉన్నదని చెప్పారు. ఇన్ఫెక్షన్ సోకే ప్రమాదం ఉన్నందున కార్యకర్తలు ఎవరూ దవాఖాన వద్దకు రావొద్దని విజ్ఞప్తి చేశారు. కేసీఆర్ ఆరోగ్యం కోసం అందరూ ఇంటి వద్దే ప్రార్థన చేయాలని కోరారు. నేతలు, అభిమానులు కార్యకర్తలు ఎవరూ ఆందోళన చెందవద్దని బీఆర్ఎస్ వరింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తెలిపారు.

ప్రస్తుతం ఆయన ఆరోగ్యం నిలకడగా ఉన్నదని చెప్పారు. కేసీఆర్ ఆరోగ్య పరిస్థితి తెలుసుకొనేందుకు మండలి చైర్మన్ గుత్తా సుఖేందర్‌రెడ్డి, బీఆర్ఎస్ నేతలు పోచారం శ్రీనివాస్‌రెడ్డి, శేరి సుభాష్‌రెడ్డి, సత్యవతి రాథోడ్, జగదీశ్‌రెడ్డి, తలసాని శ్రీనివాస్‌యాదవ్, పల్లా రాజేశ్వర్‌రెడ్డి, కౌశిక్‌రెడ్డి, వేముల ప్రశాంత్‌రెడ్డి, దానం నాగేందర్, జీవన్‌రెడ్డి, సబితా ఇంద్రారెడ్డి, గంగుల కమలాకర్, ఫారుఖ్ హుస్సేన్, ఎర్రబెల్లి దయాకర్‌రావు, శ్రీనివాస్‌గౌడ్, ఇంద్రకరణ్‌రెడ్డి, దాసోజు శ్రవణ్, రామచంద్ర నాయక్, అల్లిపురం వెంకటేశ్వర్‌రెడ్డి తదితరులు దవాఖానకు వచ్చారు. మాజీ మంత్రి, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేత జానారెడ్డి కూడా యశోద దవఖానకు వచ్చి కేసీఆర్ ఆరోగ్య పరిస్థితిపై వాకబు చేశారు. కేసీఆర్ త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. సీఎం రేవంత్‌రెడ్డి ఆదేశాల మేరకు వైద్యారోగ్య శాఖ కార్యదర్శి శుక్రవారం యశోద దవాఖానకు వెళ్లి కేసీఆర్ ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. మెరుగైన వైద్యం అందించాలని అధికారులను ఆదేశించారు.



కేసీఆర్ త్వరగా కోలుకోవాలి: ప్రధాని

కేసీఆర్ త్వరగా కోలుకోవాలని పలువురు ఆకాంక్షించారు. కొందరు ట్వీట్ చేయగా, మరికొందరు కేటీఆర్‌తో ఫోన్‌లో మాట్లాడి పరిస్థితిని తెలుసుకున్నారు. కేసీఆర్ గాయపడిన విషయం తెలిసి బాధపడ్డానని, ఆయన త్వరగా కోలుకోవాలని ప్రధాని నరేంద్రమోదీ ట్వీట్ చేశారు. కేసీఆర్ త్వరగా కోలుకొని, సంపూర్ణ ఆరోగ్యవంతులు కావాలని ప్రార్థిస్తున్నట్టు గవర్నర్ తమిళిసై సౌందరరాజన్ ట్వీట్ చేశారు. కేసీఆర్ ఆరోగ్య పరిస్థితిపై సీఎం రేవంత్‌రెడ్డి ఆరా తీశారు. మెరుగైన వైద్యం అందించాలని, ఎప్పటికప్పుడు తనకు వివరాలు అందజేయాలని ఆరోగ్య శాఖ కార్యదర్శి రిజ్వీని ఆదేశించారు. ఏపీ సీఎం జగన్, హర్యానా గవర్నర్ బండారు దత్తాత్రేయ తదితరులు కేటీఆర్‌కు ఫోన్ చేసి ఆరా తీశారు. కేసీఆర్ కోలుకోవాలని దేవుడిని ప్రార్థిస్తున్నట్టు బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు కిషన్‌రెడ్డి, చంద్రబాబు, లోకేశ్, బీఆర్ఎస్ లోక్‌సభా పక్ష నేత నామా నాగేశ్వరరావు, సినీ నటుడు చిరంజీవి ఆకాంక్షించారు.

### తెలంగాణ ప్రొటెం స్పీకర్‌గా

# అక్బరుద్దీన్ ఒవైసీ

వ్యవహరించనున్నారు.సీనియారిటీ ప్రకారం బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ ప్రొటెం స్పీకర్‌గా వ్యవహరించాల్సి ఉంది. ఆయన 8 సార్లు శాసనసభకు ఎన్నికయ్యారు. కానీ ఇవాళ ఆయన కాలు జారిపడటంతో గాయాలయ్యాయి. దాంతో ఆస్పత్రిలో చేరి చికిత్స పొందుతున్నారు. వైద్యులు ఆయనకు 8 వారాల పాటు విశ్రాంతి అవసరమని చెప్పారు. ఇక తర్వాత వరుసలో బీఆర్ఎస్ నుంచి పోచారం శ్రీనివాస్‌రెడ్డి, దానం నాగేందర్, తలసాని శ్రీనివాస్ యాదవ్ ఉండగా, ఎంఐఎం నుంచి అక్బరుద్దీన్ ఒవైసీ, కాంగ్రెస్ నుంచి ఉత్తమ్ కుమార్‌రెడ్డి, తుమ్మల నాగేశ్వరరావు ఉన్నారు. కాంగ్రెస్ నేతలు ఇద్దరూ మంత్రులుగా ప్రమాణస్వీకారం చేశారు. దాంతో రేవంత్ సర్కారు అక్బరుద్దీన్ ఒవైసీ వైపు మొగ్గుచూపింది. ప్రభుత్వ వినతిని అక్బరుద్దీన్ స్వీకరించారు.

## నేడు బీఆర్‌ఎస్‌ఎల్పీ సమావేశం

**హైదరాబాద్, డిసెంబర్ 8 అక్షరం న్యూస్**

: బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు శనివారం ఉదయం 8.30 గంటలకు హైదరాబాద్‌లోని తెలంగాణ భవన్‌లో సమావేశం కానున్నారు. తెలంగాణ రాష్ట్ర మూడో అసెంబ్లీ మొదటి సమావేశాలు ఉదయం 11 గంటలకు ప్రారంభం కానున్నాయి. సభలో ఇటీవల జరిగిన ఎన్నికల్లో గెలిచిన ఎమ్మెల్యేల ప్రమాణ స్వీకారోత్సవ కార్యక్రమం ఉన్న నేపథ్యంలో బీఆర్ఎస్ పార్టీ ప్రజాప్రతినిధులు సమావేశమై పార్టీ విధివిధానాలు, అభ్యర్థుల ప్రవర్తనా నియమావళి, సమావేశంలో అనుసరించాల్సిన వ్యూహం తదితర అంశాలపై చర్చిస్తారు.అక్కడి నుంచి నేరుగా అసెంబ్లీ ముందు ఉన్న తెలంగాణ అమరవీరుల స్థూపం వద్దకు వెళ్లి, నివాళులు అర్పించి అసెంబ్లీ సమావేశాలకు హాజరుకానున్నారు. పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అధ్యక్షతన ఈ సమావేశం జరుగనున్నది. పార్టీ నుంచి గెలిచిన 39 మంది ఎమ్మెల్యేల్లో పార్టీ అధినేత కేసీఆర్ మినహా (కేసీఆర్ దవాఖానలో ఉన్నారు) అందరూ ఈ సమావేశానికి హాజరు కానున్నారు. బీఆర్ఎస్ పార్టీ శాసనసభాపక్ష నేతగా పార్టీ అధినేత కేసీఆరే ఉండాలని ఏకవాక్య తీర్మానం ప్రవేశపెట్టే అవకాశం ఉన్నట్టు సమాచారం. అలాగే పార్టీ విప్, పీఏసీ చైర్మన్ వంటి పదవులకు ఎవరిని నియమించాలనే అంశంపై కూడా చర్చ జరిగే అవకాశాలున్నాయి.

## నాకూ ఒక మంత్రి పదవి కావాలి

### మునుగోడు కాంగ్రెస్ ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి

**హైదరాబాద్, డిసెంబర్ 8 అక్షరం న్యూస్**

మునుగోడు కాంగ్రెస్ ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. మంత్రివర్గ విస్తరణ నేపథ్యంలో మనసులోని మాటను బయపెట్టారు. తనకూ మం త్రి పదవి కావాలని పేర్కొన్నారు. శుక్రవారం మీడియాతో మాట్లాడుతూ.. మంత్రి పదవి తనను వెతుక్కుని వస్తుందని ధీమా వ్యక్తం చేశారు.అన్నయ్య వెంకటరెడ్డికి వస్తే ఏంటని.. తనకూ వస్తుందని ధీమా వ్యక్తం చేశారు. అన్న తెలంగాణ కోసం మంత్రి పదవిని త్యాగం చేస్తే.. తాను తెలంగాణ కోసం పార్లమెంటులో పోరాటం చేశానని గుర్తు చేశారు. సమర్థులైనప్పుడు ఇద్దరికీ ఇవ్వొచ్చని పేర్కొన్నారు. కుటుంబంలో ఇద్దరికి మంత్రి పదవులు ఇస్తే తప్పేలా అవుతుందని ప్రశ్నించారు. తెలంగాణ ప్రజల కోసం పాటుపడే వ్యక్తిని కాబట్టి మంత్రివర్గంలో తనకూ స్థానం కల్పిస్తారని ఆశిస్తున్నానని రాజగోపాల్‌రెడ్డి పేర్కొన్నారు.



# ప్రజాదర్బార్ ప్రారంభం

**హైదరాబాద్, డిసెంబర్ 8 అక్షరం న్యూస్**

ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి శుక్రవారం ఉదయం హైదరాబాద్‌లోని జ్యోతిబాఫూలే ప్రజాభవన్‌లో ప్రజాదర్బార్‌ను ప్రారంభించారు. ప్రజాభవన్‌కు వచ్చిన వారి నుంచి అర్జీలను స్వయంగా స్వీకరించారు. వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. సమస్యల పరిష్కారానికి సంబంధిత అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. మొదటగా దివ్యాంగులకు ప్రాధాన్యం ఇచ్చిన రేవంత్ వారి సమస్యలను అడిగి తెలుసుకుని వినతులను స్వీకరించారు. ముఖ్యమంత్రితో పాటు రాష్ట్ర మంత్రులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి, దనసరి అనసూయ (సీతక) ఉన్నారు. అత్యవసర సమావేశం నిమిత్తం సీఎం సెక్రటేరియట్ బయలుదేరగా, ప్రజా దర్బార్‌కు వచ్చి న వారి నుంచి మంత్రి సీతక సాయంత్రం వరకు దరఖాస్తులు స్వీకరించారు.

సీఎం కార్యాలయం ముఖ్యకార్యదర్శి శేషాద్రి, డీజీపీ రవిగుప్తా, జలమండలి ఎండీ దాన కిశోర్, జీహెచ్ఎంసీ కమిషనర్ రోనాల్డ్ రోస్, హైదరాబాద్ కలెక్టర్ అనుదీప్, ముషారఫ్ అలీ తదితర అధికారులు ప్రజాదర్బార్ నిర్వహణను సమన్వయం చేశారు. గ్రీవెన్స్ రిజిస్ట్రేషన్‌లకు 15 డెసులను ప్రత్యేకంగా ఏర్పాటు చేశారు. లోపల 350కిపైగా కుర్చీలు వేశారు. బయట క్యూలో ఉన్నవారికి ఎండ నుంచి రక్షణ కోసం టెంట్లు, నీటి వసతి కల్పించారు. ప్రతి దరఖాస్తు పత్రాన్ని ఆన్‌లైన్ ఎంట్రీ చేసి, ప్రత్యేక గ్రీవెన్స్ నంబర్, రసీదు ఇచ్చారు. ప్రింట్ అందని వారికి ఎస్ఎంఎస్ పంపారు.

దరఖాస్తుల నిర్వహణ బాధ్యత 'యాప్‌జోన్ టెక్నాలజీస్ ప్రైవేట్ లిమిటెడ్' సిబ్బందికి ఇచ్చినట్టు తెలుస్తున్నది. హైదరాబాద్ నుండే కా కుండా వివిధ జిల్లాల నుంచి వినతులతో వచ్చిన ప్రజలతో ప్రజాదర్బార్ రద్దీగా మారిం ది. ఉదయం 8 గంటల నుంచే ప్రజాభవన్‌కు వినతులతో ప్రజల తాకిడి ఎక్కువ కావటంతో తోపులాట జరిగింది. వారిని అదుపు చేసేందుకు పోలీసు బలగాలను దింపి, బారికేడ్లను ఏర్పాటు చేయాల్సి వచ్చింది. మూడు చెక్ పాయింట్లలో అందర్నీ పరీక్షించాకే లోపలికి అనుమతించారు. ప్రజా దర్బార్‌కు భారీగా తరలి రావటంతో ప్రజాభవన్ పరిసర ప్రాంతాల్లో ట్రాఫిక్ జామ్ అయ్యి, వాహనదారులు ఇబ్బందులు పడ్డారు.

# మహిళలకు బస్సు ఉచితం

ప్రభుత్వం శుక్రవారం తెలిపింది. అనంతరం మధ్యాహ్నం 2 గంటల నుంచి రాష్ట్రవ్యాప్తంగా ఉచిత బస్సు ప్రయాణం మహిళలకు అందుబాటులోకి వస్తుందని మార్గదర్శకాలను ఖరారు చేస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. దీని ప్రకారం.. రాష్ట్రానికి చెందిన బాలికలు, విద్యార్థినులు, మహిళలు, ట్రాన్స్‌జెండర్లు ఆర్టీసీకి చెందిన పల్లెవెలుగు, ఎక్స్‌ప్రెస్ బస్సుల్లో ఉచితంగా ప్రయాణం చేయవచ్చు. హైదరాబాద్‌లో సిటీ ఆర్డినరీ, మెట్రో ఎక్స్‌ప్రెస్ బస్సుల్లో ఉచిత ప్రయాణం వర్తిస్తుంది.

మహిళలకు ఉచిత బస్సు ప్రయాణ మార్గదర్శకాలను శుక్రవారం హైదరాబాద్‌లోని బస్‌భవన్‌లో ఉన్నతాధికారులతో కలిసి టీఎస్ఆర్టీసీ ఎండీ వీసీ సజ్జనార్ వివరించారు. ఉచిత బస్సు ప్రయాణ స్కీంను సీఎం రేవంత్ ప్రారంభిస్తారని, మహిళా మంత్రులు, ఎమ్మెల్యేలు, సీఎస్, మహిళా అధికారులు, ఉద్యోగులు హాజరవుతారని తెలిపారు. ఈ పథకాన్ని పూర్తిస్థాయిలో అమలు చేసేందుకు టీఎస్ఆర్టీసీ సిద్ధమైందని వెల్లడించారు. క్షేత్రస్థాయిలో విధులు నిర్వహిస్తున్న దాదాపు 40 వేల మంది డ్రైవర్లు, కండక్టర్లతో ఈ పథకం అమలుపై శుక్రవారం ఉదయం, మధ్యాహ్నం రెండుసార్లు అవగాహన కల్పించేందుకు సమావేశాలు నిర్వహించామని వివరించారు. ఉచిత ప్రయాణంతో బస్సుల్లో రద్దీ పెరిగే అవకాశమున్నందున, బస్‌స్టేషన్ల నిర్వహణపై దృష్టిసారించాలని అధికారులను ఆదేశించారు. ఉచిత ప్రయాణంలో ప్రతి సిబ్బంది క్రమశిక్షణతో వ్యవహరించాలని సూచించారు. గత రెండేండ్లుగా సిబ్బంది ప్రవర్తనలో మార్పు వచ్చిందని, దాని వల్లే సంస్థ రెవెన్యూ ఆదాయం పెరిగిందని గుర్తుచేశారు.

రోజుకు 7 కోట్లు నష్టం

రాష్ట్రవ్యాప్తంగా టీఎస్ఆర్టీసీ 7,292 బస్సులను ఈ పథకానికి వాడుకోనున్నట్టు సజ్జనార్ పేర్కొన్నారు. ప్రస్తుతం ఆర్టీసీ బస్సుల్లో 40 శాతం మంది మహిళలు (దాదాపు 15 లక్షల మంది) నిత్యం ప్రయాణిస్తున్నారని, ఉచిత బస్సు ప్రయాణంతో 55 శాతం దాకా వెళ్లే అవకాశం ఉన్నదని వెల్లడించారు. దానికి అనుగుణంగా భవిష్యత్తులో మరిన్ని సర్వీసులు పెంచే అవకాశం ఉన్నదని వివరించారు. ఆర్టీసీకి రోజువారీగా రూ.14 కోట్ల ఆదాయం వస్తున్నదని, పథకం అమలైతే ఇది 50 శాతానికి తగ్గే అవకాశం ఉంటుందని, అంటే రోజుకు సంస్థపై రూ.7 కోట్ల భారం పడుతుందని అంచనా వేస్తున్నామని అన్నారు.


ఈ తగ్గిన ఆదాయాన్ని రీయింబర్స్ చేస్తామని ప్రభుత్వం చెప్పిందని తెలిపారు. రాబోయే రోజుల్లో 1,050 కొత్త బస్సులు తీసుకుంటున్నట్టు తెలిపారు. 1,000 ఎలక్ట్రిక్ బస్సులు మూడు నెలల్లో వస్తాయని, వీటిలో 500 హైదరాబాద్‌లో, మరో 500 జిల్లాలకు వస్తాయని వివరించారు. ఇప్పటికే బస్‌పాసులు రెన్యువల్ చేసుకున్న మహిళలు, విద్యార్థినులకు మాత్రం రీయింబర్స్‌మెంట్ ఉండదని స్పష్టం చేశారు. సమావేశంలో టీఎస్ఆర్టీసీ సీవోవో డాక్టర్ వీ రవీందర్, ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్లు మునిశేఖర్, పురుషోత్తం, కృష్ణకాంత్, వెంకటేశ్వర్లు, సీటీఎం జీవన్‌ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

మార్గదర్శకాలు ఇవీ

రాష్ట్రవ్యాప్తంగా పల్లెవెలుగు, ఎక్స్‌ప్రెస్ బస్సుల్లో మహిళలు, బాలికలు, ట్రాన్స్‌జెండర్లు ఉచితంగా ప్రయాణించవచ్చు.
హైదరాబాద్‌లో ఆర్డినరీ, మెట్రో ఎక్స్‌ప్రెస్ బస్సుల్లో ప్రయాణించవచ్చు.
మహిళలకు వయసుతో సంబంధం లేదు.
రాష్ట్రవ్యాప్తంగా ఎక్కడి నుంచి ఎక్కడికైనా ప్రయాణించవచ్చు.
అంతరాష్ట్ర బస్సులకు తెలంగాణ సరిహద్దు పరిధి వరకు ఉచితం.
కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు జారీ చేసిన ఏదైనా గుర్తింపు కార్డు చూపించాలి.
మొదటి వారం రోజులు గుర్తింపు కార్డులు లేకున్నా ప్రయాణించవచ్చు.



# కొత్త అసెంబ్లీ కొలువు నేడే



మహాత్మాగాంధీ, బీఆర్ అంబేద్కర్ విగ్రహాలను ప్రత్యేకంగా అలంకరించారు. సభ్యుల వాహన పార్కింగ్ కోసం ప్రత్యేక ఏర్పాట్లు చేశారు. ఎమ్మెల్యేల ప్రమాణ స్వీకారోత్సవానికి వారి కుటుంబ సభ్యులు, బంధుమిత్రులు హాజరుకానున్న నేపథ్యంలో అందుకు తగిన ఏర్పాట్లు చేశారు. స్పీకర్, ముఖ్యమంత్రి చాంబర్లను ప్రత్యేకంగా తీర్చిదిద్దారు.

ఏర్పాట్ల పరిశీలన

శాసనసభ సమావేశాల నేపథ్యంలో ఏర్పాట్లను శుక్రవారం రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారి, డీజీపీ రవిగుప్తా, హైదరాబాద్ సిటీ పోలీస్ కమిషనర్ సందీప్ శాండిల్య, అసెంబ్లీ కార్యదర్శి నర్సింహాచార్యులు పరిశీలించారు. సభ జరుగుతున్న సమయంలో శాసనసభ ప్రాంగణం, వెలుపల ప్రశాంత వాతావరణం నెలకొనేందుకు తీసుకోవాల్సిన జాగ్రత్తలు, సభ వెలుపల ట్రాఫిక్ విధుల నిర్వహణ తదితర అంశాలపై ఉన్నతాధికారులకు పలు సూచనలు చేశారు.

అసెంబ్లీకి 51 కొత్తముఖాలు

ఈసారి అసెంబ్లీలో 51 మంది కొత్తవారు అడుగుపెడుతున్నారు. వీరిలో ముగ్గురు మహిళా ఎమ్మెల్యేలు ఉన్నారు. ఉమ్మడి కరీంనగర్ జిల్లా నుంచి ఈసారి ఏకంగా 8మంది కొత్తవారు ఎన్నికయ్యారు. కొత్తగా అడుగుపెడుతున్న వారిలో 18మంది ఎమ్మెల్యేలకు ఎలాంటి రాజకీయ రాజకీయ అనుభవం లేకపోవడం గమనార్హం. వీరందరూ తొలిసారి పోటీచేసి గెలుపొందినవారే.

కొత్త సభ్యులు తీసుకురావాల్సిన పత్రాలు ఇవే

శాసనసభకు ఎన్నికైన ప్రతి ఒక్కరు ప్రమాణ స్వీకారానికి వచ్చే ముందు శాసన సభ్యునిగా తాను ఎన్నికైనట్టు రిటర్నింగ్ అధికారి జారీ చేసిన ధ్రువీకరణపత్రం (ఒరిజినల్)తోపాటు రెండు జిరాక్స్ కాపీలను శాసనసభ సచివాలయ అధికారికి సమర్పించాలి. ఒరిజినల్ పత్రాన్ని పరిశీలన అనంతరం తిరిగి ఎమ్మెల్యేకు అందజేస్తారు.
భారత రాజ్యాంగ నిర్దేశిత నమూనాలో ఎమ్మెల్యేలకు ప్రమాణం, ప్రతిజ్ఞా స్వీకారం, తెలంగాణ శాసనసభ ప్రమాణ నమూనా పత్రాలను తెలుగు, ఇంగ్లిష్, ఉర్దూ, హిందీ భాషల్లో అందిస్తారు.
ప్రతి సభ్యుడు రెండు పాస్‌పోర్టు సైజు ఫొటోలతోపాటు వారి జీవిత భాగస్వామికి చెందిన 4 పాస్‌పోర్ట్ సైజ్ ఫొటోలను అందించాలి.
ప్రతి ఎమ్మెల్యే నిర్దేశిత నమూనాలో బయోడేటా ఫామ్ నింపి ఇవ్వాలి.
ప్రతి ఎమ్మెల్యేకు తెలంగాణ శాసనసభ కార్యవిధాన, కార్యక్రమ నిర్వహణ నియమావళి, శాసనసభ్యుల హ్యాండ్‌బుక్‌లను అందిస్తారు.
ఎమ్మెల్యేలు తమ బ్యాంకు ఖాతా తెరిచేందుకు, జీతభత్యాల క్లెయిమ్స్‌కు సంబంధించిన ఎమ్మెల్యేలు తమ బ్యాంక్ ఖాతా తెరిచేందుకు, జీత భత్యాల క్లెయిమ్స్‌కు సంబంధించిన ఫారాలు, లెటర్‌హెడ్స్ అందజేస్తారు.
ఎమ్మెల్యే వ్యక్తిగత గుర్తింపు కార్డు జారీ చేయటానికి శాసనసభా ప్రాంగణంలోని ఏర్పాటు చేసిన ఫొటోగ్రాఫర్ వద్దకు వెళ్లి సభ్యులు ఫొటో దిగే ఏర్పాట్లు చేశారు.

అక్బరుద్దీన్ ముందు ప్రమాణస్వీకారం చేయను

మజ్లిస్ ఎమ్మెల్యే ప్రొటెం స్పీకర్‌గా ఉంటే ఆయన సమక్షంలో తాను ఎమ్మెల్యేగా ప్రమాణస్వీకారం చేయబోనని గోషామహల్ బీజేపీ ఎమ్మెల్యే టీ రాజాసింగ్ స్పష్టం చేశారు. అసెంబ్లీకి పూర్తిస్థాయి స్పీకర్ వచ్చాక ఆయన చాంబర్‌లోనే ప్రమాణస్వీకారం చేస్తానని తేల్చి చెప్పారు. 2018 ఎన్నికల తర్వాత కూడా రాజాసింగ్ ఇలాగే చేశారు. అప్పటి ప్రొటెం స్పీకర్ ముంతాజ్‌ఖాన్ వద్ద ప్రమాణ స్వీకారం చేసేందుకు నిరాకరించిన ఆయన స్పీకర్‌గా పోచారం శ్రీనివాసరెడ్డి ఎన్నికైన తర్వాత ఆయన సమక్షంలో ప్రమాణ స్వీకారం చేశారు. ఎంతోమంది సీనియర్లు ఉండగా, వారందరినీ కాదని అక్బరుద్దీన్‌ను ప్రొటెం స్పీకర్‌గా ఎలా నియమిస్తారని ఈ సందర్భంగా రాజాసింగ్ ప్రశ్నించారు.

బీజేపీ శాసనసభాపక్ష నేతగా రాజాసింగ్!

బీజేపీ శాసనసభాపక్ష నేతగా రాజాసింగ్ ఎన్నికయ్యే అవకాశం ఉంది. గోషామహల్ నుంచి మూడుసార్లు ఎన్నికైన ఆయన ప్రస్తుతం బీజేపీ శాసనసభ్యుల్లో సీనియర్. ఈ నేపథ్యంలో ఆయనను శాసనసభాపక్ష నేతగా నియమించే అవకాశం ఉందని తెలుస్తున్నది.

ఏ జిల్లా నుంచి ఎంతమంది కొత్తవారు ఎన్నికయ్యారంటే? ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లా
1) అలంపూర్ %--% విజయుడు
2) నారాయణపేట -పరిణితారెడ్డి
3) మక్తల్ -వాకిటి శ్రీహరి
4) దేవరకద్ర- మధుసూదన్‌రెడ్డి
5) వనపర్తి -తూడి మేఘారెడ్డి
6) జడ్చర్ల -అనిరుధ్‌రెడ్డి
7) కల్వకుర్తి -కసిరెడ్డి నారాయణరెడ్డి

ఉమ్మడి ఖమ్మం జిల్లా
1) పాలేరు -పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి
2) వైరా- రాందాస్‌నాయక్
3) అశ్వరావుపేట %--% ఆదినారాయణ
4) సత్తుపల్లి -మట్టా రాగమయి
5) భద్రాచలం -తెల్లం వెంకట్రావు

ఉమ్మడి వరంగల్ జిల్లా
1) వరంగల్ పశ్చిమ- నాయిని రాజేందర్‌రెడ్డి
2) వర్ధన్నపేట- కేఆర్ నాగరాజు 3) పాలకుర్తి -యశస్వినిరెడ్డి

4) మహబూబాబాద్ %--% మురళీనాయక్

5) డోర్నకల్ -రాంచంద్రనాయక్

6) భూపాలపల్లి- గండ్ర సత్యనారాయణరావు

7) జనగామ- పల్లా రాజేశ్వర్‌రెడ్డి

ఉమ్మడి కరీంనగర్ జిల్లా
1) హుజూరాబాద్ -పాడి కౌశిక్‌రెడ్డి
2) వేములవాడ-ఆది శ్రీనివాస్
3) కోరుట్ల- డాక్టర్ సంజయ్
4) మానకొండూర్ -కవ్వంపల్లి సత్యనారాయణ
5) రామగుండం-రాజ్ ఠాకూర్
6) ధర్మపురి-అడ్లూరి లక్ష్మణ్
7) చొప్పదండి-మేడిపల్లి సత్యం
8) హుస్నాబాద్ -పొన్నం ప్రభాకర్

ఉమ్మడి హైదరాబాద్, రంగారెడ్డి జిల్లా
1) సికింద్రాబాద్ కంటోన్మెంట్- లాస్య నందిత
2) మలాజ్‌గిరి -మర్రి రాజశేఖర్‌రెడ్డి
3) తాండూరు -మనోహర్‌రెడ్డి
4) ఉప్పల్- లక్ష్మీరెడ్డి

ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా
1) ఆదిలాబాద్ %--% పాయల్ శంకర్
2) బోథ్ %--% అనిల్‌జాదవ్
3) మంచిర్యాల- ప్రేమ్‌సాగర్ రావు
4) సిర్పూర్-హరీశ్
5) చెన్నూర్ -వివేక్
6) ఖానాపూర్-ఎడమ బొజ్జు
7) ముథోల్ %--% రామారావుపటేల్

ఉమ్మడి మెదక్ జిల్లా
1) దుబ్బాక -కొత్తప్రభాకర్‌రెడ్డి
2) మెదక్ %--% మైనంపల్లి రోహిత్‌రెడ్డి

ఉమ్మడి నల్లగొండ జిల్లా
1) ఆలేరు- బీర్ల ఐలయ్య
2) నాగార్జునసాగర్- జైవీర్‌రెడ్డి
3) మిర్యాలగూడ- బత్తుల లక్ష్మీరెడ్డి
4) భువనగిరి- కుంభం అనిల్‌రెడ్డి
5) తుంగతుర్తి- మందుల శామ్యేల్

ఉమ్మడి నిజామాబాద్ జిల్లా
1) కామారెడ్డి -వెంకటరమణారెడ్డి
2) ఆర్మూర్- రాకేశ్‌రెడ్డి
3) నిజాబాద్ రూరల్ %--% డాక్టర్ భూపతిరెడ్డి,
4) నిజామాబాద్ అర్బన్- సూర్యనారాయణగుప్తా
5) జుకల్ %--% లక్ష్మీకాంతారావు
6) ఎల్లారెడ్డి -మదన్ మోహన్‌రావు

# భద్రాద్రి దివ్య క్షేత్రంలో 108 కోట్ల శ్రీ రామనామ లిఖిత పుస్తకాలతో శోభాయాత్ర......

## రాముడు నడయాడిన ఈ పుణ్యభూమిలో రామకోటి పుస్తకాలతో శోభాయాత్ర చేయడం మా పూర్వజన్మ సుకృతం..డా.కృష్ణ చైతన్య స్వామి.

**భద్రాద్రి కొత్తగూడెం/ భద్రాచలం/ డిసెంబర్ 8/ అక్షరం న్యూస్ :**

శ్రీ నృసింహ సేవా వాహిని వారి ఆధ్వర్యంలో జరుగుతున్న గో గోవింద కల్ప వృక్షం నరసింహ సాలగ్రామ ఆశ్రమం ప్రారంభోత్సవ వేడుకలలో భాగంగా ఈరోజు 108 కోట్ల శ్రీరామ నామ లిఖిత పుస్తకాలతో అంగరంగ వైభవంగా భద్రాద్రి పురవీధులు పులకించిపోయేలా శ్రీ రామ భజనలతో డప్పునృత్యాలతో అంగరంగ వైభవంగా శోభాయాత్రను నిర్వహించడం జరిగినది.ఈ సందర్భంగా సంస్థ వ్యవస్థాపకులు డా.కృష్ణ చైతన్య స్వామి మాట్లాడుతూ రాముడు నడయాడిని ఈ పుణ్యభూమిలో రామ నామాన్ని లిఖించి శ్రీ రామనామ కోటి జప యజ్ఞంగా 108 కోట్ల రామనామ లిఖిత పుస్తకాలతో ఈరోజు ఇంత గొప్పగా శోభాయాత్ర చేయడం మా పూర్వజన్మ సుకృతం అని అన్నారు. అలానే కల్పవృక్ష నరసింహమూర్తికి పట్టణ ప్రముఖులు రవి ఇంజనీరింగ్ వారు శ్రీనివాస్ మరియు జ్యోత్స్నాదేవి దంపతులు ఆభరణాలు అందజేయడం జరిగినది. ఐ ఎస్ డి ఎస్ రీజినల్ డైరెక్టర్ శ్రీనివాసరావు కల్పవృక్ష నారసింహ సాలగ్రామమూర్తిని దర్శించి నరసింహ సేవా వాహిని చేస్తున్న సేవలను కొనియాడారు. నిజంగా ఇంతటి మహత్తర కార్యక్రమంలో ఎంతోమంది సుదూర ప్రాంతాల నుంచి రావడం రామ తత్వాన్ని హైందవ ధర్మ ఖ్యాతిని లోకానికి చాటి చెప్పడానికి మేము చేస్తున్న ఈ ప్రయత్నంలో ప్రతి ఒక్కరూ పాలుపంచుకోవడం ఎంతో ఆనందదాయకమని స్వామీజీ అన్నారు. ఇంత చక్కటి కార్యక్రమాన్ని నిర్వహించిన నృసింహ సేవా వాహిని బృందాన్ని పలువురు అభినందనలు తెలియజేయడం జరిగినది.ఈ కార్యక్రమంలో సంస్థ వ్యవస్థాపకులు డా. కృష్ణ చైతన్య స్వామి ఐ ఎస్ డి ఎస్ రీజనల్ డైరెక్టర్ శ్రీనివాసరావు మరియు నృసింహ భక్త కుటుంబ సభ్యులు,భక్తులు తదితరులు పాల్గొన్నారు.



## డిసెంబర్ 26 నుంచి నెహ్రూ కప్ అంతరాష్ట్ర క్రికెట్ పోటీలు

### నెహ్రూ కప్ వ్యవస్థాపకులు వాతాడి దుర్గా అశోక్, తోటమల్ల బాలయోగి వెల్లడి



**భద్రాద్రి కొత్తగూడెం/ భద్రాచలం /డిసెంబర్ 8 /అక్షరం న్యూస్ :**

భద్రాచలం ప్రభుత్వ జూనియర్ కళాశాల క్రీడా మైదానంలో డిసెంబర్ 26 నుంచి జనవరి 7 వరకు 29 వ నెహ్రూ కప్ అంతరాష్ట్ర క్రికెట్ పోటీలు నిర్వహిస్తున్నట్లు నెహ్రు కప్ వ్యవస్థాపకులు వాతాడి దుర్గా అశోక్, తోటమల్ల బాలయోగి లు తెలిపారు. భద్రాచలంలో శుక్రవారం జరిగిన సమావేశంలో టోర్నమెంట్ నిర్వహణకు సంబంధించిన పలు వివరాలను వారు వెల్లడించారు.

1994 నుంచి ఈ నెహ్రూ కప్ క్రికెట్ పోటీలు నిర్వహించటం జరుగుతోందని, రాష్ట్ర, దేశవ్యాప్తంగా నెహ్రూ కప్ కు మంచి ఆదరణ లభించిందని తెలిపారు.ఈ ఏడాది నెహ్రూ కప్ అంగరంగ వైభవంగా నిర్వహించేందుకు తగు ఏర్పాట్లను చేస్తున్నట్లు వెల్లడించారు. టోర్నీలో విజేతకు, రన్నర్స్ కు నగదు బహుమతితో పాటు ట్రోఫీలు అందజేస్తామని పేర్కొన్నారు. ఆసక్తి గల క్రికెట్ జట్లు తమ తమ టీం ఎంట్రీలను డిసెంబర్ 15వ తేదీలోగా కన్వీనర్, ఎస్ కే సలీం, అబ్బాస్ ఫుట్ వేర్, భద్రాచలం, సెల్ 9440101108 పంపించాలని వారు సూచించారు.ఈ సమావేశంలో నెహ్రూ కప్ అధ్యక్షులు అట్లూరి శ్రీధర్, కన్వీనర్ ఎస్ కే సలీం, ఉపాధ్యక్షులు గుమ్మలూరి శ్రీనివాస్, ఆర్గనైజింగ్ సెక్రటరీ మడిపల్లి నాగార్జున, కోశాధికారి కుంచాల సదానందం (సిద్దు ), సహాయ కార్యదర్శి బాలమురళీకృష్ణ తదితరులు పాల్గొన్నారు

## మహిళలు విద్యార్థినిలు ప్రశ్నించడం అలవర్చుకోవాలి

### -అక్కన్నపేట కేజీబీవీలో షీ టీం అవగాహనా సదస్సులో అడిషనల్ డీసీపీ అందె శ్రీనివాస రావు




**అక్కన్నపేట/సిద్దిపేట డిసెంబర్ 08 (అక్షరం న్యూస్)**

తెలియని ఫోన్ నెంబర్లనుండి ఫోన్ కాల్స్ మెసేజ్ లు వస్తే జాగ్రత్తగా ఉండాలని అక్కన్నపేట కేజీబీవీ విద్యార్థులకు అడిషనల్ డీసీపీ అడ్మిన్ అందె శ్రీనివాస రావు,హుస్నాబాద్ ఏసిపి సతీష్ సూచించారు. శుక్రవారం కేజీబీవీ విద్యార్థులకు అన్ వాంటెడ్ ఫోన్ కాల్స్, మెసేజ్లు లకు స్పందించవద్దని అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సైబర్ క్రైమ్ మోసాల నుండి జాగ్రత్తగా ఉండాలని డబ్బులు ఆశ చూపి మోసం చేస్తారని అన్నారు. తక్కువ పెట్టుబడితో ఎక్కువ లాభం లాటరీ, పార్ట్ టైం జాబ్, లోన్ యాప్, పాన్ కార్డు అప్డేట్స్, ఆధార్ కార్డు లింక్ తదితర సందేశాలతో మెసేజ్లు ఫోన్లు చేస్తారని వాటికి స్పందించవద్దని సూచించారు. గుర్తుతెలియని ఫోన్ నెంబర్ ద్వారా వీడియో కాల్ వస్తే తిరస్కరించాలని విద్యార్థులకు తెలిపారు ఒకవేళ సైబర్ క్రైమ్ కు గురైతే వెంటనే 1930 కి ఫోన్ చేసి వివరాలు తెలపాలని సూచించారు. చైల్డ్ అబ్యూజ్, ఫోటో మార్ఫింగ్, ట్రోలింగ్ గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో సిఐ కిరణ్,ఎస్ఐ మహేష్, ప్రిన్సిపాల్ శ్రీలత, అధ్యాపకులు,పోలీస్ సిబ్బంది, షీ టీమ్ బృందం తదితరులు పాల్గొన్నారు.

## నాటి కాకతీయ యూనివర్సిటీ విద్యార్థి నేడు సివిల్ జడ్జీ

**హనుమకొండ జిల్లా / అదాలత్ / అక్షరం న్యూస్**



సాధారణ సామాన్య కుటుంబానికి చెందిన బక్కెర. కిషన్ , కమలం ,దంపతుల కుమార్తె బక్కెర. నాగలక్ష్మి కాకతీయ యూనివర్సిటీ లో 2009,2014మధ్య కాలంలో ఎల్ ఎల్ బి పూర్తి చేసుకుంది. అనంతరం ఎన్రోల్మెంట్ చేసుకొని, వరంగల్ కోర్టులో సీనియర్ లాయర్ యెగ్నేశ్వర్ వద్ద జాయిన్ కావడం జరిగింది.జూనియర్ న్యాయవాది ప్రాక్టీస్ మొదలుపెట్టి న్యాయవాద వృత్తిలో ఎన్నో రకాలైన కేసులు చూసి వాటిపై క్షుణ్ణంగా పరిశీలనలు చేసి కేసుల్లో ఉన్న మంచి చెడులను గుర్తించి న్యాయవాద వృత్తిలో ఉండి ఎంతోమందికి న్యాయం చేసింది. దాదాపు 9 సంవత్సరాలు న్యాయవాదిగా ఉండి తన తోటి న్యాయవాదులు గర్వపడే విధంగా క్లిష్ట పరిస్థితుల్లో ఉన్న కేసులను కూడా లోపాలను గుర్తించి న్యాయం జరిగేలాగా వాదించి ఎన్నో కేసుల్లో గుర్తింపు పొందింది. అందుకు ఫలితంగా 2023 నోటిఫికేన్ లో సెలెక్ట్ రావడం జరిగింది. తన కూతురు సివిల్ జడ్జిగా ఎన్నిక కావడం ఎంతో గర్వకారణంగా ఉంది అని సంతోషం వ్యక్తం చేశారు. అన్నదమ్ముడు పెద్దన్న కిషోర్ చిన్నన్నన గిరీష్ కుమార్ తమ్ముడు నీలాకాంటేశ్వర్ అందరూ న్యాయవాద వృత్తిలో ఉన్నవారే తమ చెల్లి సివిల్ జడ్జి కావడం తమకు ఎంతో గర్వకారణంగా ఉంది అని సంతోషం వ్యక్తం చేశారు. సివిల్ జడ్జి నాగలక్ష్మి మాట్లాడుతూ తమ తల్లి అన్నయ్యయల ఫోర్బలంతో ఈ ఉన్నత స్థాయిలో ఉన్న సివిల్ జడ్జి కావడం చాలా సంతోషంగా ఉంది అని అన్నారు. బంధువులు,మిత్రులు ఆనందాన్ని వ్యక్తం చేశారు

## బొడ్రాయికి 1200 కొబ్బరి కాయలు కొట్టి సంబరాలు



**ఖమ్మం జిల్లా /ఖమ్మం రూరల్ / డిసెంబర్ 8/ అక్షరం న్యూస్ :/**

ఖమ్మం రూరల్ మండలం తెల్దారుపల్లి గ్రామంలో అసెంబ్లీ ఎన్నికల్లో పాలేరు నియోజకవర్గంలో ఎక్కడ లేని విధంగా కాంగ్రెస్ పార్టీకి 1300 పైచిలుకు ఓట్లు మెజార్టీ వచ్చినందుకు పొంగులేటి శ్రీనివాసరెడ్డి తుమ్మల నాగేశ్వరరావుకు మంత్రి పదవులు లభించినందుకు ఆనందం వ్యక్తం చేస్తూ శుక్రవారం కాంగ్రెస్ నాయకులు తమ్మినేని నవీన్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ అభిమానులు గ్రామస్తులు గ్రామంలో బొడ్రాయికి 1200 కొబ్బరికాయలు కొట్టారు. ఈ సందర్భంగా నవీన్ మాట్లాడుతూ తెల్దారుపల్లిలో గతంలో ఎన్నడు లేని విధంగా ప్రజలకు కాంగ్రెస్ ను ఆదరించి పొంగులేటి కి ఓట్లు వేసినందుకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## పొంగులేటి శ్రీనివాస్ రెడ్డికి మంత్రి పదవి రావడం పట్ల హర్షం .... మాజీ సర్పంచ్ దంపతులు



**ఖమ్మం జిల్లా /ఖమ్మం రూరల్ / డిసెంబర్ 8 /అక్షరం న్యూస్ :/**

పాలేరు ఎమ్మెల్యే పొంగులేటి శ్రీనివాస్ రెడ్డికి మంత్రి పదవి రావడం పట్ల హర్షం వ్యక్తం చేశారు పొంగులేటి అభిమాని కామంచికల్ మాజీ సర్పంచ్ యాదల లింగయ్య హైమావతి దంపతులు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం ఇచ్చిన కాంగ్రెస్ పార్టీ అధికారంలో కి రావటం వలన బడుగు బలహీన వర్గాలకు సంక్షేమ ఫలాలు అందుతాయనిఅన్నారు. కార్యకర్తలుకు కష్టం వస్తే అన్నా అంటే నేనున్నా అనే నాయకుడు శ్రీనివాస్ రెడ్డి అని అన్నారు. పాలేరు నియోజకవర్గంలో అత్యధిక మెజారిటీతో గెలిపించిన ప్రజలకు ధన్యవాదాలు తెలియజేశారు.

## మంత్రిని తుమ్మలను కలిసిన కాంగ్రెస్ నాయకులు.

**ఖమ్మం జిల్లా /ఖమ్మం రూరల్ / డిసెంబర్ 8 /అక్షరం న్యూస్ :/**

ఖమ్మం ఎమ్మెల్యే గా తుమ్మల గెలుపొంది సీఎం రేవంత్ రెడ్డి క్యాబినెట్ లో మంత్రిగా ప్రమాణ స్వీకారం చేసిన తుమ్మల నాగేశ్వరరావును శుక్రవారం హైదరాబాదులో ఖమ్మం రూరల్ మండలం కామంచికల్ గ్రామ కాంగ్రెస్ నాయకులు కలిసి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ప్రతాపనేని రఘు యాదాల లింగయ్య మల్లయ్య నాగేశ్వరరావు వెంకన్న సాంబశివరావు కృష్ణ గోపాల్ ఎల్లయ్య సైదులు సంతోష్ తదితరులు పాల్గొన్నారు.



## తేలని 11 మంది మంత్రుల శాఖలు

### మంత్రివర్గ విస్తరణపై రాని స్పష్టత
### ఢిల్లీలో రేవంత్‌రెడ్డి.. కాంగ్రెస్ పెద్దలతో చర్చలు

**హైదరాబాద్, డిసెంబర్ 8 అక్షరం న్యూస్ :**

రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డితోపాటు గురువారం ప్రమాణస్వీకారం చేసిన 11 మంది మంత్రుల శాఖలు ఇంకా తేలలేదు. ఎవరికి ఏ శాఖ కేటాయిస్తారన్న అంశంపైనా ఇంకా స్పష్టత రాలేదు. దీంతో ప్రమాణస్వీకారం చేసిన మంత్రులెవరూ బాధ్యతలు స్వీకరించలేదు. శుక్రవారం ఢిల్లీ వెళ్లిన సీఎం రేవంత్‌రెడ్డి తన లోక్‌సభ సభ్యత్వానికి రాజీనామాను సమర్పించారు. అనంతరం కాంగ్రెస్ అగ్రనేతలు సోనియా, రాహుల్, ఖర్గే, కేసీ తదితరులను ఆయన కలిశారు.

వారితో మంత్రులకు శాఖల కేటాయింపుపై చర్చించారు. శాఖల కేటాయింపుపై సోషల్ మీడియాలో వచ్చిన వార్తలపై ప్రభుత్వవర్గాలు స్పందించాయి. మంత్రులకు శాఖలు కేటాయించలేదని ప్రకటించాయి. మంత్రివర్గంలోకి మరో ఆరుగురు కొత్త మంత్రులకు అవకాశముండగా, దీనిపైనా కాంగ్రెస్ అధిష్ఠానంతో సీఎం రేవంత్‌రెడ్డి చర్చించినట్టు తెలిసింది. శనివారం అసెంబ్లీ కొలువుదీరనున్న నేపథ్యంలో ముఖ్యమంత్రి ఉదయాన్నే ఢిల్లీ నుంచి నేరుగా హైదరాబాద్‌కు రానున్నారు. ఆ తర్వాతే మంత్రులకు శాఖల కేటాయింపు, మంత్రివర్గ విస్తరణపై స్పష్టత వస్తుందని ప్రభుత్వవర్గాలు తెలిపాయి.

లోక్‌సభ సభ్యత్వానికి రేవంత్ రాజీనామా

తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి తన లోక్‌సభ సభ్యత్వానికి శుక్రవారం రాజీనామా చేశారు. ఢిల్లీలో లోకసభ స్పీకర్ ఓం బిర్లాను స్వయంగా కలిసి తన రాజీనామా లేఖను సమర్పించారు. 2019 సార్వత్రిక ఎన్నికల్లో మలాజిగిరి లోక్‌సభా స్థానం నుంచి కాంగ్రెస్ పార్టీ తరఫున రేవంత్‌రెడ్డి ఎంపీగా గెలిచారు. సీఎంగా ప్రమాణస్వీకారం చేయడంతో తన ఎంపీ పదవికి రాజీనామా చేశారు. శనివారం రేవంత్‌రెడ్డి అసెంబ్లీలో ఎమ్మెల్యేగా ప్రమాణస్వీకారం చేయనున్నారు. స్పీకర్‌ను కలిసిన వారిలో రేవంత్‌తోపాటు కాంగ్రెస్ రాష్ట్ర వ్యవహారాల మాజీ ఇన్‌చార్జి మాణిక్కం ఠాకూర్ కూడా ఉన్నారు.

# రేవంత్ 'డీఎన్ఏ' వ్యాఖ్యలపై నితీశ్ ఆగ్రహం

బీహార్ ప్రస్తావన బాధాకరం

ప్రజలకు మంచి చేయడంపై దృష్టి పెట్టండి: బీహార్ సీఎం

'ఇండియా' స్పందించాలి:బీజేపీ



**హైదరాబాద్, డిసెంబర్ 8 అక్షరం న్యూస్ :**

రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి చేసిన 'బీహార్ డీఎన్ఏ' వ్యాఖ్య లు జాతీయ స్థాయిలో దుమారం రేపుతున్నాయి. మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్‌ది బీహార్ డీఎన్ఏ అని, ఆయన పూర్వీకులు బీహార్ నుంచి వలస వచ్చారని, అందుకే రాష్ట్ర ప్రజలు కేసీఆర్‌ను తిరస్కరించి తెలంగాణ డీఎన్ఏ ఉన్న తనను ఎన్నుకున్నారని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి రెండు రోజుల క్రితం వ్యాఖ్యానించిన విషయం విదితమే. ఈ వ్యాఖ్యలు బీహార్‌ను కించపరిచేలా ఉన్నాయని ఆ రాష్ట్ర నేతలు భగ్గుమంటున్నారు. తెలంగాణ డీఎన్ఏ, బీహార్ డీఎన్ఏ అంటూ వేర్వేరుగా ఉండవని, అందరిదీ హిందూస్థాన్ డీఎన్ఏనే అని జేడీయూ అధినేత, బీహార్ ముఖ్యమంత్రి నితీశ్ కుమార్ స్పష్టం చేశారు. తెలంగాణ సీఎం ఇలాంటి వ్యాఖ్యలు చేయడం బాధాకరమన్నారు. ఈ వ్యాఖ్యల వల్ల ఇండియా కూటమి మరింత బలపడుతుందని ఆశిస్తున్నారా? అంటూ రేవంత్‌ను ప్రశ్నించారు. డీఎన్ఏకి బదులుగా తెలంగాణ ప్రజలకు మంచి చేయడంపై రేవంత్ దృష్టిపెడితే బాగుంటుందని బీహార్ మంత్రి అశోక్ చౌబే సూచించారు. నితీశ్ కుమార్ డీఎన్ఏ చెడ్డదంటూ 2015లో ప్రధాని మోదీ కూడా వ్యాఖ్యానించారని గుర్తు చేశారు. అయితే రేవంత్ వ్యాఖ్యల గురించి తనకేమీ తెలియదని బీహార్ డిప్యూటీ సీఎం తేజస్వీ యాదవ్ అన్నారు.

రేవంత్‌తో క్షమాపణ చెప్పించాలి

రేవంత్ వ్యాఖ్యలు సిగ్గుచేటని బీజేపీ సైతం మండిపడింది. ఆయన మాటలు ప్రజలను విభజించేలా ఉన్నాయని కేంద్ర మాజీ మంత్రి రవిశంకర్ ప్రసాద్ ధ్వజమెత్తారు. 'దేశాన్ని ముక్కలు చేయాలని రేవంత్ అనుకుంటున్నారా? ఆయన తీరుపై బీహార్‌లోని కాంగ్రెస్ నేతలు ఎందుకు స్పదించడం లేదు?' అని ప్రశ్నించారు. రేవంత్‌తో క్షమాపణ చెప్పించాలని కాంగ్రెస్‌తోపాటు ఇండియా కూటమిలోని ఇతర పార్టీలను డిమాండ్ చేశారు. బీహార్ ఎంపీ, మాజీ డిప్యూటీ సీఎం సుశీల్ మోదీ సైతం రేవంత్ రెడ్డి క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. ఇండియా కూటమి మొదటి నుంచే హిందూ ధర్మాన్ని, సనాతన ధర్మాన్ని అవమానిస్తున్నదని నిప్పులు చెరిగారు. రేవంత్ వ్యాఖ్యలపై కేంద్ర సహాయ మంత్రి నిత్యానంద్‌రాయ్ స్పందిస్తూ.. కాంగ్రెస్ పార్టీ విభజన రాజకీయాలను ప్రోత్సహిస్తున్నదని మండిపడ్డారు. బీహార్‌ను, కుర్మి ప్రజలను విమర్శించిన పార్టీతో నితీశ్ కుమార్ పొత్తు పెట్టుకున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. కుర్మి సామాజిక వర్గీయుడైన నితీశ్ కుమార్ వెంటనే ఇండియా కూటమి నుంచి వైదొలగాలని లేదా రేవంత్ రెడ్డితో క్షమాపణ చెప్పించాలని బీజేపీ అధికార ప్రతినిధి షెహజాద్ పూనావాలా, ఐటీ సెల్ చీఫ్ అమిత్ మాలవీయ డిమాండ్ చేశారు.

## చేనేత కళాకారుల హామీ నెరవేర్చండి

### చేనేతపై జీఎస్టీ పరిహారం ఇవ్వండి

### కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీకి అఖిలభారత పద్మశాలి సంఘం లేఖ

**హైదరాబాద్, డిసెంబర్ 8 అక్షరం న్యూస్ :**



చేనేత కళాకారులకు ఇచ్చిన హామీని నెరవేర్చాలని కాంగ్రెస్ అగ్రనేత రాహుల్‌గాంధీకి అఖిల భారత పద్మశాలి సంఘం చేనేత విభాగం విజ్ఞప్తి చేసింది. ఈ మేరకు చేనేత విభాగం అధ్యక్షుడు యర్రమాద వెంకన్న శుక్రవారం రాహుల్‌కు లేఖ రాశారు.మహబూబ్‌నగర్‌లో జరిగిన భారత్ జోడో యాత్ర సందర్భంగా రాహుల్‌కు చేనేత సమస్యలతోపాటు జీరో జీఎస్టీ గురించి వివరించినట్టు తెలిపారు. కేంద్రంలో కాంగ్రెస్ అధికారంలోకి వస్తే చేనేతపై జీఎస్టీ తొలగించాలని, రాష్ట్రంలో అధికారంలోకి వస్తే కేంద్రంతో సంబంధం లేకుండా చేనేతపై ఉన్న జీఎస్టీని చెల్లించాలని తాము కోరామని గుర్తుచేశారు. రాహుల్ మద్దతు తెలపడంతోపాటు జడ్చర్ల బహిరంగసభలో చేనేత కళాకారులపై పడే జీఎస్టీని ప్రభుత్వమే భరిస్తుందని హామీ ఇచ్చారని గుర్తుచేశారు. రాష్ట్రంలో కాంగ్రెస్ అధికారంలోకి రావడం తో జీఎస్టీ భారాన్ని భరించాలని కోరారు.

# జనవరితో ముగియనున్న సర్పంచ్‌ల పదవీకాలం..

## ఇంకా కొలిక్కిరాని బీసీ రిజర్వేషన్ల పంచాయితీ
## పంచాయతీ ఎన్నికలు జరిగేనా?
## కొత్త ప్రభుత్వం నిర్ణయంపైనే పంచాయతీల భవిత

**హైదరాబాద్, డిసెంబర్ 8 అక్షరం న్యూస్ :**
జనవరి 31తో పంచాయతీల గడువు ముగియనున్న నేపథ్యంలో.. సర్పంచ్, వార్డు సభ్యుల ఎన్నికలకు రాష్ట్ర ఎన్నికల సంఘం సన్నాహాలు ప్రారంభించింది. వచ్చే ఏడాది ఫిబ్రవరి ఒకటో తేదీనాటికే రాష్ట్రంలో కొత్త సర్పంచులు, వార్డు సభ్యులు కొలువుదీరాల్సి ఉన్నది. ఈ నేపథ్యంలో కలెక్టర్లకు రాష్ట్ర ఎన్నికల సంఘం కార్యదర్శి అశోక్ కుమార్ లేఖ రాశారు. ప్రతిజిల్లాలో ఎన్నికల ప్రిసిడైంగ్ అధికారులు, పోలింగ్ అధికారులను గుర్తించాలని, వారి వివరాలను 'టీ పోల్'లో నమో దు చేయాలని సూచించారు. ఈ ప్రక్రియను ఈ నెల 30లోపు పూర్తిచేయాలని చెప్పారు.

ప్రభుత్వ ఆమోదం తప్పనిసరి

పంచాయతీ ఎన్నికల ప్రక్రియకు రాష్ట్ర ప్రభుత్వ ఆమోదం తప్పనిసరి. రాష్ట్రంలో కొత్త ప్రభుత్వం ఏర్పడిన అనంతరం మంత్రివర్గ సమావేశంలో చర్చించి ఎన్నికలపై నిర్ణయం తీసుకోవాలి. మంత్రివర్గ సమావేశంలో నిర్ణయం తీసుకోవడానికి ముందు పంచాయతీ ఎన్నికల గురించి ప్రభుత్వంలోని అన్ని స్థాయిల్లో చర్చ జరగాల్సి ఉంటుంది. ఇందుకు కొత సమయం పడుతుందన్న అభిప్రాయం వ్యక్తమవుతున్నది.

రిజర్వేషన్ల అంశం తేలలేదు

మరోవైపు స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీ రిజర్వేషన్ల శాతాన్ని స్థిరీకరించే అంశం ఒకటి పెండింగ్‌లో ఉన్నది. రిజర్వేషన్ల అమలుకు సంబంధించి సుప్రీంకోర్టు ఇచ్చిన ఆదేశాలపై రాష్ట్ర ఎన్నికల సంఘం బీసీ కమిషన్‌ను నివేదిక కోరింది. అయితే బీసీ కమిషన్ ఇంతవరకు నివేదిక ఇవ్వలేదు. ఇప్పటికిప్పుడు బీసీ కమిషన్ నివేదిక ఇచ్చినా దాన్ని ప్రభుత్వం ఆమోదించి ఎన్నికలపై నిర్ణయం తీసుకొనేందుకు కనీసం మరో నెల రోజులు పట్టేలా ఉన్నది. ఇంకోవైపు రాష్ట్ర ప్రభుత్వం కొత్తగా 224 గ్రామపంచాయతీల ఏర్పాటుకు సంబంధించిన అంశం గవర్నర్ వద్ద పెండింగ్‌లో ఉన్నది. ఒకవేళ గవర్నర్ ఆమోదం తెలుపకపోతే.. మళ్లీ అసెంబ్లీలో బిల్లు పెట్టి ఆమోదించాల్సి ఉంటుంది. ఈ విషయంలో కొత్త ప్రభుత్వం ఎలా స్పందిస్తుందో తెలియదు. జనవరిలో పంచాయతీలకు ఎన్నికలు జరగకపోతే పర్సన్ ఇన్‌చార్జిలను పెట్టే అవకాశం ఉన్నది. ఫిబ్రవరి–మార్చిల్లో లోక్‌సభ ఎన్నికల సందడి మొదలై మే నాటికి ముగుస్తుంది. ఆ తర్వాత జడ్పీటీసీ, ఎంపీటీసీ సభ్యులకు సంబంధించిన ఎన్నికలు కూడా ఉన్నాయి. పంచాయతీల ఎన్నికలను కూడా జడ్పీటీసీ, ఎంపీటీసీ, మున్సిపల్ ఎన్నికలతోపాటే పెట్టే అవకాశం ఉన్నదని పలువురు నిపుణులు చెప్తున్నారు.

# క్యాబినెట్‌లో లంబాడాలకు స్థానమేది?

## సేవాలాల్ సేన వ్యవస్థాపక జాతీయ అధ్యక్షుడు సంజీవ్ నాయక్



**హైదరాబాద్, డిసెంబర్ 8 అక్షరం న్యూస్ :**
రాష్ట్రంలో నూతనంగా ఏర్పడిన క్యాబినెట్‌లో లంబాడాలకు స్థానం కల్పించకపోవడం బాధాకరమని సేవాలాల్ సేన వ్యవస్థాపక జాతీయ అధ్యక్షుడు, గిరిజన రిజర్వేషన్ సాధన సమితి చైర్మన్, ఎల్‌హెచ్‌పీఎస్ అధ్యక్షుడు భూక్యా సంజీవ్ నాయక్ అన్నారు. సోమాజిగూడ ప్రెస్‌క్లబ్‌లో శుక్రవారం నిర్వహించిన మీడియా సమావేశంలో కాంగ్రెస్ ప్రభుత్వ వైఖరిని ఆయన తప్పుపట్టారు.

రాష్ట్రంలో కాంగ్రెస్ రావడానికి లంబాడాల ఓట్లు కీలకమయ్యాయని, ప్రమాణస్వీకారోత్సవంలో వారికి ప్రాధాన్యత ఇవ్వలేదని ఆవేదన వ్యక్తం చేశారు. సీతక్కకు మంత్రి పదవి ఇచ్చినా గిరిజనులకు ఇచ్చినట్టు కాదని స్పష్టం చేశారు. శాసనసభ, శాసన మండలిలో ఒక్క గిరిజన ప్రతినిధికి కూడా భాగస్వామ్యం కల్పించకపోవడం విచారకరమని ఆవేదన వ్యక్తం చేశారు.

# న్యాయం చేస్తా.. నేనున్నా..!

**ప్రజాదర్బారులో ప్రజలకు సీఎం రేవంత్‌రెడ్డి భరోసా**
**55 నిమిషాలకు పైగా అక్కడే ఉన్న ముఖ్యమంత్రి**
**తర్వాత సీతక్కకు వినతులు సమర్పించిన ప్రజలు**
**దరఖాస్తులతో పెద్ద ఎత్తున పోటెత్తిన ప్రజానీకం**
**దరఖాస్తుదారుల్లో అత్యధికులు 'ధరణి' బాధితులే!**
**పింఛన్లు, ఇళ్లు తదితర అంశాలపై వినతుల వెల్లువ**
**మధ్యాహ్నం 3.30 దాకా.. 2 వేల వినతుల స్వీకరణ**
**కార్యక్రమ నిర్వహణకు పక్కాగా ఏర్పాట్లు**



తెలంగాణ ఇచ్చిన సోనియా గాంధీ పుట్టిన రోజు శనివారం! ఈ సందర్భంగా ఎన్నికల మ్యానిఫెస్టోలో కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన ఆరు గ్యారెంటీల్లో రెండింటికి శ్రీకారం చుట్టనున్నారు. అవే.. ఆర్టీసీ బస్సుల్లో మహిళలకు ఉచిత ప్రయాణంబీ ఆరోగ్యశ్రీ పథకంలో ప్రస్తుతం రూ.5 లక్షలు ఉన్న బీమా పరిమితిని రూ.10 లక్షలకు పెంచడం! ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి శనివారం వీటిని ప్రారంభించనున్నారు!!

"ఆడపిల్లలను లక్ష్మీదేవిలా పూజిస్తాం. ఇలా కాళ్లు మొక్కడం తగదమ్మా.."

..సాయం కోసం వచ్చిన అంధురాలు కాళ్లకు నమస్కారం చేయబోతుంటే ఆపి సీఎం రేవంత్ అన్న మాటలివి!!

"న్యాయం చేస్తా.. పెద్దమ్మా. నేనున్నా..!

అధైర్యపడకు."

..పింఛను రావట్లేదంటూ ప్రజాదర్బారులో వృద్ధురాలి వినతికి రేవంత్ హామీ ఇది!

ప్రజల డబ్బుతో నిర్మితమైనా ప్రజలకు ప్రవేశం లేని ప్రగతి భవన్.. కొత్త ప్రభుత్వంలో 'జ్యోతిరావ్ పూలే ప్రజాభవన్'గా మారాక అక్కడ కనిపించిన దృశ్యాలివి. తాము అధికారంలోకి వస్తే.. ప్రజలు తమ సమస్యలను చెప్పుకోవడానికి స్వేచ్ఛనిస్తామని ఎన్నికల ప్రచారంలో చెప్పిన రేవంత్‌రెడ్డి.. సీఎంగా ప్రమాణస్వీకారం చేసిన మరుసటి రోజే ఆ హామీని నిలబెట్టుకుంటూ ప్రజాదర్బార్ నిర్వహించారు. తమ సమస్యలను ఆయన దృష్టికి తీసుకురావడానికి రాష్ట్రం నలుమూలల నుంచి వచ్చిన ప్రజానీకం శు క్రవారం ఉదయమే ప్రజాభవన్ ఎదుట పోటెత్తారు. ఉదయం 10.15 నిమిషాలకు ప్రజాదర్బార్‌కు వచ్చిన రేవంత్ రెడ్డి మొదటగా దివ్యాంగులకు ప్రాధాన్యమిచ్చారు. వారి సమస్యలను అడిగి తెలుసుకుని వినతులను స్వీకరించారు. ఆ తర్వాత ప్రతి ఒక్కరి వద్దకూ వెళ్లి.. 'పెద్దమ్మా.. చెల్లె.. అన్నా..' అని ఆప్యాయంగా పిలుస్తూ వినతులు తీసుకోవడంతో వారంతా ఆశ్చర్యానికి గురయ్యారు. సీఎం రేవంత్‌తో పాటు.. మంత్రులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి, సీతక్క కూడా ఉన్నారు.

దాదాపు 55 నిమిషాలకు పైగా అక్కడ ఉన్న సీఎం.. అత్యవసర సమావేశంలో పాల్గొనేందుకు పొంగులేటితో కలిసి సచివాలయానికి వెళ్లారు. సీతక్క మాత్రం నాలుగున్నర గంటల పాటు అక్కడే ఉండి ప్రతి ఒక్కరి నుంచీ వినతులు స్వీకరించారు. కాగా.. ప్రజాదర్బారులో వినతులు స్వీకరించిన ఫొటోలను సీఎం రేవంత్ ఎక్స్‌లో షేర్ చేశారు. 'కష్టాలు వింటూ.. కన్నీళ్లు తుడుస్తూ తొలి ప్రజాదర్బార్ సాగింది. జనం నుంచి ఎదిగి.. ఆ జనం గుండె చప్పుడు విని.. వాళ్ల సేవకుడిగా సాయం చేసే అవకాశం రావడానికి మించి తృప్తి ఏముంటుంది?' అని ఆయన రాసుకొచ్చారు. "పాలనను ప్రజలకు చేరువ చేయడమే ప్రజా ప్రభుత్వ లక్ష్యం. పేదల కష్టాలు విని, పరిష్కారమార్గం చూపడమే ప్రజానాయకుడుగా నా బాధ్యత. ఆ బాధ్యతలో భాగమే ఈ ప్రజా దర్బార్" అని మరో పోస్టులో పేర్కొన్నారు.

ధరణి బాధితులే ఎక్కువ..

ప్రజాదర్బార్ వచ్చిన ప్రతి ఒక్కరినీ తనిఖీ చేసిన తర్వాతే పోలీసులు వారిని లోపలికి అనుమతించారు. సీఎం అధికారిక నివాసం పక్కన ఉన్న ఆడిటోరియంలో ప్రజాదర్బార్ ఏర్పాటు చేసి.. అందులో ప్రజలు కూర్చోవడానికి 320 సీట్లను ఏర్పాటు చేశారు. బయట క్యూలైన్లు ఏర్పాటు చేశారు. ప్రజలకు తాగునీటి వసతి, ఇతర మౌలిక సదుపాయాలను కల్పించారు. ఎండ నుంచి రక్షణ కోసం క్యూలైన్ల పైన నీడను కల్పించారు. అక్కడే ఆరోగ్య సిబ్బందితో వైద్య శిబిరం ఏర్పాటు చేశారు. హెల్ప్ డెస్క్‌లో జీహెచ్ఎంసీ, వాటర్‌బోర్డు సిబ్బందిని ఏర్పాటు చేయగా వారు ప్రజలకు విజ్ఞప్తులు రాసిచ్చారు. కాగా.. తొలి రోజు ప్రజాదర్బారుకు వచ్చినవారిలో ధరణి బాధితులే ఎక్కువగా ఉన్నట్టు సమాచారం. ?అలాగే.. కొండపోచమ్మ ముంపు బాధితులు, ఆసరా ఫించన్లు, డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల కోసం వచ్చినవారు, భూకబ్జా బాధితులు ఉన్నారు. ఫీజురీయింబర్స్‌మెంట్, ఆస్పత్రుల్లో చికిత్సలకు సాయం ఇలా పలు సమస్యలపైనా పెద్దఎత్తున వినతులు అందించారు. కాగా.. సీఎం అక్కడి నుంచి వెళ్లిపోగానే భద్రతా ఏర్పాట్లను పోలీసులు గాలికొదిలేశారు. దీంతో ప్రజలు ప్రజాభవన్ ప్రాంగణంలో కలియదిరిగారు. కొందరు.. అక్కడ ప్రారంభోత్సవ శిలాఫలకంపై ఉన్న కేసీఆర్ పేరుపై.. పూలకుండీలోని మట్టి తీసి పూసేశారు. లోపల ఎక్కడ పడితే అక్కడ సెల్ఫీలు దిగారు. తెలంగాణలో నిరంకుశ పాలన పోయిందని, ప్రజాస్వామ్య పాలన వచ్చిందని పాటలు పాడారు. ఇద్దరు వ్యక్తులు.. 'తెలంగాణ అసలు దొంగలు' అంటూ కేసీఆర్, కేటీఆర్, హరీశ్‌రావు, కవిత, మాజీ ఐఏఎస్ అధికారులు రాజీవ్ శర్మ, సోమేశ్‌కుమార్, రజత్‌కుమార్, నర్సింగ్‌రావు ఫొటోలతో కూడిన బ్యానర్‌ను ప్రదర్శించారు.

అడ్డుకోవడంపై ప్రజాగ్రహం..

ప్రజాదర్బార్‌లో తమ సమస్యలను చెప్పుకొనేందుకు మధ్యాహ్నం 12 గంటల తర్వాత వచ్చినవారు లోపలికి వెళ్లకుండా పోలీసులు బారికేడ్లు పెట్టి అడ్డుకున్నారు. వారు ప్రాధేయపడ్డా లోనికి అనుమతించకపోవడంతో దాదాపు 200 మంది తీవ్రంగా ఇబ్బంది పడ్డారు. ఆ సమయంలో అక్కడే ఉన్న 'ఆంధ్రజ్యోతి ప్రతినిధి'.. లోపల ఉన్న ఉన్నతాధికారికి ఫోన్ చేసి ప్రజల ఇబ్బంది గురించి తెలిపారు. ఆయన వెంటనే స్పందించి.. ప్రజాదర్బార్‌కు వచ్చేవారెవ్వరినీ ఆపవద్దని, లోపలికి పంపించాలని పోలీసులకు చెప్పారు. దాంతో అక్కడ ఉన్నవారందరినీ పోలీసులు లోనికి పంపించారు. ఇలా మధ్యాహ్నం 3.30గంటల వరకు.. 2 వేలకు పైగా విజ్ఞాపనలు వచ్చినట్లు అధికారులు తెలిపారు. వచ్చినవారి దాహార్తి తీర్చడానికి దాదాపు 15 వేల వాటర్‌బాటిళ్లు ఇచ్చారంటే.. ప్రజాస్పందన ఎంతగా ఉందో అర్థం చేసుకోవచ్చు.

120 మంది అధికారులు.. ఉద్యోగులు..

ప్రజా దర్బార్ నిర్వహణలో ఐఏఎస్ క్యాడర్‌కు చెందిన ముగ్గురు జోనల్ కమిషనర్లు, ముగ్గురు వాటర్‌బోర్డు డైరెక్టర్లు, 12మంది తహశీల్దార్లు మొత్తంగా 120 మంది అధికారులు, ఉద్యోగులు పాల్గొన్నారు. ప్రజల వినతిపత్రాల రిజిస్ట్రేషన్‌కు 15 డెస్కులను ప్రత్యేకంగా అమర్చారు. ఒక్కో డెస్కులో ఇద్దరిని, వారి సహాయకులుగా మరో ఇద్దరిని, వారి సమన్వయం కోసం మరొకరిని.. ఇలా ప్రతి డెస్కుకూ ఐదుగురు ఉండేలా చర్యలు తీసుకున్నారు. వచ్చిన ప్రతి వినతిపత్రాన్నీ ఆన్‌లైన్‌లో ఎంట్రీ చేశారు. ప్రతి విజ్ఞాపనకూ ఒక క్రమ సంఖ్యను కేటాయించి.. వారి వినతిని అందుకున్నట్టుగా రసీదు ఇచ్చారు. వారికి ఎస్సెమ్మెస్ పంపే ఏర్పాట్లు కూడా చేశారు. మధ్యాహ్నం 3.30 గంటల వరకూ వినతులను స్వీకరించాక.. సాయంత్రం ఐదున్నర గంటల వరకూ అధికారులంతా ఉండి వాటిని క్రోడీకరించి, సచివాలయంలోని సంబంధిత శాఖల అధిపతులకు, జిల్లా కలెక్టర్లకు ఆన్‌లైన్‌లో పంపారు. ఆ సమస్యల పరిష్కారానికి తగు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఈప్రక్రియ మొత్తాన్నీ హైదరాబాద్ కలెక్టర్, జీహెచ్ఎంసీ ఉపకమిషనర్లు, పలువురు అధికారులతో జలమండలి ఎండీ దానకిశోర్ సమన్వయం చేశారు. సీఎం కార్యాలయం ముఖ్య కార్యదర్శి శేషాద్రి, డీజీపీ రవిగుప్తా, జీహెచ్ఎంసీ కమిషనర్ రోనాల్డ్ రోస్ తదితర అధికారులు ఇందులో పాల్గొన్నారు.

ఆడపిల్లవి.. కాళ్లు మొక్కొద్దమ్మా

ఓల్డ్ అల్వాల్‌కు చెందిన శ్రీలక్ష్మిశృతి.. పుట్టుకతో అంధురాలు. దివ్యాంగులకు కల్పించే సదుపాయాలు కల్పించాలని మొరపెట్టుకునేందుకు గతంలో 20సార్లు వచ్చినా.. ప్రగతి భవన్ గేటు దాటి లోనికి రానివ్వలేదని వాపోయారు. పాలకులపై విశ్వాసం కోల్పోయిన ఆ అంధురాలికి.. శుక్రవారం జరిగిన ప్రజాదర్బారు కొత్త ఆశ కలిగించింది. తండ్రి వెంకటరమణతో వచ్చిన ఆమెను సాదరంగా పలకరించిన సీఎం రేవంత్‌రెడ్డి.. ప్రభుత్వపరంగా అందవలసిన అన్ని సదుపాయాలు కల్పిస్తామని హామీనిచ్చారు. దాంతో ఆమె పొంగిపోయింది. సంతోషంతో ఆయన కాళ్లు మొక్కడానికి యత్నించగా వారించారు. ఆడపిల్లలను లక్ష్మీదేవిలా పూజిస్తామని, కాళ్లు మొక్కడం తగదని హితవు పలికారు.

# గోమూత్రం కాదు అవి గోముద్ర రాష్ట్రాలు

## తెలంగాణ గవర్నర్ తమిళిసై



**అహ్మదాబాద్, డిసెంబరు8:**
ఉత్తరాది రాష్ట్రాలు గోమూత్ర రాష్ట్రాలు కాదని పవిత్రమైన గోముద్రకు సంకేతమని తెలంగాణ గవర్నర్ తమిళిసై సౌందరరాజన్ అన్నారు. రాజకీయాల కోసం ప్రజల మధ్య ప్రాంతీయ విభేదాలు తేవడం తగదని పేర్కొన్నారు. దేశంలో సాంస్కృతిక వ్యవస్థను బలోపేతం చేయాలని, ఆలయాల పునఃనిర్మాణాలతో స్థానిక ఆర్థిక వ్యవస్థ బలోపేతం అవుతుందని తెలిపారు. యాత్రలను ప్రోత్సహించేందుకు తీర్థయాత్ర కార్డులు తీసుకురావాలని సూచించారు. ఈ మేరకు గుజరాత్ విశ్వవిద్యాలయంలో శుక్రవారం జరిగిన కల్చరల్ ఎకానమీ కాన్‌క్లేవ్‌ల్ తమిళిసై ప్రసంగించారు. ఇటీవల జరిగిన ఐదు రాష్ట్రాల ఎన్నికల్లో బీజేపీ గెలిచిన హిందీ బెల్ట్ ప్రాంతాలను గోమూత్ర రాష్ట్రాలంటూ డీఎంకే ఎంపీ సెంథిల్ కుమార్ లోక్‌సభలో మంగళవారం చేసిన వివాదాస్పద వ్యాఖ్యలను ఈ సందర్భంగా ఖండించారు. తమిళనాడుకు చెందిన ఓ ఎంపీ ఇలాంటి వ్యాఖ్యలు చేయడం దురదృష్టకరమని వాపోయారు. ఉత్తరాది రాష్ట్రాలు గోముద్ర రాష్ట్రాలని గోమూత్ర రాష్ట్రాలు కాదని, దేశాన్ని ప్రాంతాలుగా విభజించడం తగదని స్పష్టం చేశారు. కొన్నేళ్ల క్రితం వరకు తమిళనాడు ప్రజలు తమ ఇంట్లోని దేవుని మండపంలో హుండీ ఉంచి నిత్యం అందులో ఎంతోకొంత డబ్బు వేసేవారని తెలిపారు. అలా దాచిన డబ్బుతో జీవితంలో ఒక్కసారైనా కాశీ(వారాణసి) సందర్శించాలనే తమ కోరిక తీర్చుకునేవారని వివరించారు. కాగా, గత వందేళ్లలో దేశంలో 20,000 దేవాలయాలను ధ్వంసం చేశారని, ఇటీవల వాటిని తిరిగి అభివృద్ధి చేస్తున్నారని తెలిపారు. గుజరాత్‌లోని పావగద్‌లో ఇటీవల పునర్నిర్మాణం అయిన కాళీమాత ఆలయం వాటిల్లో ఒకటని పేర్కొన్నారు

# మీరు.. జైలుకెళ్లేందుకు కౌంట్‌డౌన్ మొదలు

## అక్కడ మీ భాగస్వాములైన ఆప్ లీడర్లను కలుసుకుంటారు

## కేటీఆర్, కవితను ఉద్దేశిస్తూ సుఖేశ్ బహిరంగ లేఖ



**న్యూఢిల్లీ, డిసెంబరు 8 :**
అసెంబ్లీ ఎన్నికల్లో బీఆర్ఎస్ ఓటమి నేపథ్యంలో మాజీ మంత్రి కేటీఆర్, ఎమ్మెల్సీ కవితను టార్గెట్ చేస్తూ మనీలాండరింగ్ కేసులో జైలు పాలైన సుఖేశ్ చంద్రశేఖర్ మరోసారి బహిరంగ లేఖ విడుదల చేశాడు. జైలుకెళ్లేందుకు మీకు కౌంట్ డౌన్ మొదలైంది బ్రదర్.. అంటూ లేఖలో ఎద్దేవా చేశాడు. 'డియర్ కేటీఆర్ బ్రదర్, కవిత అక్కయ్య.. మొదట మీరు సాధించిన అసెంబ్లీ ఫలితాలకు అభినందిస్తున్నాను. మీ అబద్ధాలు, అత్యాశ, అవినీతి తెలుసుకున్న తెలంగాణ ప్రజలు ఓడించి గుణపాఠం చెప్పారు. మీకు ఇచ్చిన సంపూర్ణ అధికారాన్ని భ్రష్టు పట్టించారు. మీరు జైలుకెళ్లేందుకు కౌంట్‌డౌన్ స్టార్ అయ్యింది. మీ అవినీతి విషయంలో నిజాయతీని నిరూపించుకునేందుకు సిద్ధంగా ఉండాలి. నన్ను మోసగాడు అన్నారు. కానీ ఇవ్వాళ మీరు అదే స్థానానికి వచ్చారు. త్వరలోనే మీరు మీ భాగస్వాములైన అవినీతి ఆప్ పార్టీ నేతలతో జైలు క్లబ్‌లో చేరతారు' అని సుఖేశ్ లేఖలో పేర్కొన్నాడు. అలాగే సీఎం రేవంత్‌రెడ్డితో పాటు కేసీఆర్‌ను ఓడించిన బీజేపీ ఎమ్మెల్యే వెంకటరమణారెడ్డికి శుభాకాంక్షలు తెలిపాడు.

# మా అన్ననే ఓడిస్తార్రా..? మీ అంతు చూస్తాం

**ఖబడ్దార్ బిడ్డ.. మిమ్మల్ని వారంలో మర్డర్ చేయిస్తాం**
**మల్కాజిగిరి బీఆర్ఎస్ నాయకులకు బెదిరింపు కాల్స్**
**ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్‌రెడ్డి నంబరు నుంచే ఫోన్లు..!**
**నిషేధిత యాప్ వాడుతూ నా నంబరు దుర్వినియోగం**
**చర్యలు తీసుకోవాలంటూ కమిషనర్‌కు ఎమ్మెల్యే ఫిర్యాదు**

**నేరేడ్‌మెట్, మల్కాజిగిరి, డిసెంబరు 8 :**
"మా అన్న మైనంపల్లినే ఓడిస్తార్రా? మీ అంతు చూస్తాం. ఖబడ్దార్ బిడ్డ.. వారం రోజుల్లో మర్డరైపోతారు" అంటూ మల్కాజిగిరిలో రెండు, మూడు రోజులుగా బీఆర్ఎస్ మహిళా కార్పొరేటర్లు, వారి భర్తలు, మాజీ కార్పొరేటర్లు, నాయకులకు ఫోన్లు వస్తున్నాయి. ఈ కాల్స్ అన్నీ ఇటీవల ఎన్నికైన బీఆర్ఎస్ ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్‌రెడ్డి ఫోన్ నుంచి వస్తుండడంతో ఆ పార్టీ నేతలు అయోమయానికి గురవుతున్నారు. అయితే, ఇదంతా కాంగ్రెస్ అభ్యర్థి మైనంపల్లి హన్మంతరావు అనుచరులు చేస్తున్న పని అని వారు ఆరోపించారు. కొందరు పోలీస్ స్టేషన్లలో ఫిర్యాదులు చేశారు. కాగా, తమ పార్టీ వారికి బెదిరింపులు రావడంపై ఎమ్మెల్యే శు క్రవారం రాచకొండ కమిషనర్ డీఎస్ చౌహాన్‌ను కలిసి చర్యలు తీసుకోవాలని కోరారు. నిషేధిత యాప్‌ను వాడుతూ.. తన పేరు వచ్చేలా చేసి ఫోన్ కాల్స్ చేస్తున్నారని, దారుణంగా దూషిస్తున్నారని తెలిపారు. చట్ట ప్రకారం చర్యలు తీసుకొంటామని కమిషనర్ హామినిచ్చారని ఎమ్మెల్యే చెప్పారు. బెదిరింపు కాల్స్‌పై రెండు ఫిర్యాదులు వచ్చాయని, కేసులు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని నేరేడ్‌మెట్ సీఐ శివకుమార్ తెలిపారు.

# వందకు ఏడుగురే మహిళా డ్రైవర్లు

**6.8 శాతం మందికే డ్రైవింగ్ లైసెన్స్.. మణిపూర్‌లో అత్యధికంగా 27%**
**రెండు, మూడు స్థానాల్లో గోవా, కేరళ**
**ఏటికేడు పెరుగుతున్న లైసెన్స్‌లు**



**హైదరాబాద్, డిసెంబర్ 8 (అక్షరం న్యూస్):**
దేశంలో అన్ని రంగాల్లో మహిళలు ముందుంటున్నా వాహనాలు నడిపే విషయంలో మాత్రం ఇంకా ఎంతో మెరుగుపడాల్సి ఉన్నది. దేశంలోని మహిళల్లో కేవలం 6.8 శాతం మందికే డ్రైవింగ్ లైసెన్స్ ఉన్నట్టు తాజా గణాంకాలు వెల్లడిస్తున్నాయి. అంటే ప్రతి వంద మందిలో ఏడుగురికే డ్రైవింగ్ లైసెన్స్ ఉన్నదన్నమాట. ఈ జాబితాలో మణిపూర్ మెరుగ్గా ఉన్నది. అక్కడ ప్రతి వంద మందిలో 27 మందికి డ్రైవింగ్ లైసెన్స్ ఉన్నది. గోవాలో ప్రతి 25 మందికి లైసెన్స్ ఉన్నదని గణాంకాలు వెల్లడిస్తున్నాయి. కేరళలో ప్రతి వంద మంది మహిళలకు 20 మందికి డ్రైవింగ్ లైసెన్స్ ఉన్నట్టు గణాంకాలు చెప్తున్నాయి.

దేశ రాజధాని ఢిల్లీలో కేవలం 7.1% మంది మహిళలే వాహనాలను నడపగలరట.
అత్యల్పంగా మహారాష్ట్రలో 2 శాతం మంది మహిళలకే డ్రైవింగ్ లైసెన్స్ ఉన్నట్టు నివేదిక వెల్లడించింది.
తెలంగాణలో ప్రతి వంద మంది మహిళల్లో ఏడుగురికే డ్రైవింగ్ లైసెన్స్ ఉన్నదట.
దేశవ్యాప్తంగా ఉన్న పురుష, మహిళా డ్రైవర్ల సంఖ్యను పరిశీలించినప్పుడు.. మొత్తం లైసెన్స్‌డ్ డ్రైవర్లలో 11 శాతం మంది మహిళలు ఉన్నట్టు నివేదికలు చెప్తున్నాయి.

పెరుగుతున్న సంఖ్య

ఏటికేడు డ్రైవింగ్ లైసెన్స్ తీసుకుంటున్న మహిళల సంఖ్య పెరుగుతున్నది. 2020లో దేశవ్యాప్తంగా దాదాపు కోటి మందికి డ్రైవింగ్ లైసెన్స్‌లు ఇవ్వగా.. అందులో 15 లక్షల మంది మహిళలు ఉన్నారు. 2022లో ఆ సంఖ్య భారీగా పెరిగింది. కేరళ ప్రభుత్వం 11 లక్షల మందికి లర్నింగ్ లైసెన్స్‌లు జారీ చేయగా.. ఇందులో 40 శాతం మంది మహిళలే ఉన్నట్టు ఆ రాష్ట్ర రవాణా శాఖ వెల్లడించింది. ఇది దేశంలోనే అత్యధికం. గోవాలో లర్నింగ్ లైసెన్స్ పొందినవారిలో 33 శాతం మంది మహిళలే కాగా, చండీగఢ్ (30 శాతం), పుదుచ్చేరి (29.5 శాతం), లక్షద్వీప్ (25 శాతం) తర్వాతి స్థానాల్లో ఉన్నాయి. అతి తక్కువగా బీహార్‌లో 3.82 శాతం మంది మాత్రమే లర్నింగ్ లైసెన్స్ పొందారు.

మహిళా డ్రైవర్లే సేఫ్

పురుషులతో పోల్చితే మహిళల డ్రైవింగే సురక్షితమని ప్రపంచవ్యాప్తంగా అన్ని దేశాలు అంగీకరిస్తున్నాయి. ఇందుకు అనేక కారణాలు చెప్తున్నారు. ఏపీ ప్రభుత్వం ఇటీవల విడుదల చేసిన ఓ నివేదిక ప్రకారం రాష్ట్రంలో 2019-22 మధ్య హైవేలపై ప్రమాదాల్లో 14,217 మంది డ్రైవర్లు మరణించారు. ఇందులో 462 మంది మాత్రమే మహిళలు ఉన్నారు. సర్వేల ప్రకారం.. పురుషుల వేగంతో పోల్చితే మహిళలు 12 శాతం తక్కువ స్పీడ్‌తో వాహనాలను నడుపుతారట. అత్యధిక ప్రమాదాలు ఓవర్‌టేక్ చేసే సమయంలోనే జరుగుతుంటాయి. అయితే మహిళలు తక్కువగా ఓవర్‌టేక్ చేస్తారట. ట్రాఫిక్ ఉల్లంఘనల విషయంలోనూ మహిళల సంఖ్య తక్కువ ఉన్నట్టు రాష్ట్రాల గణాంకాలు చెప్తున్నాయి. ట్రాఫిక్ నిబంధనల ప్రకారమే వారు డ్రైవింగ్ చేస్తారని, అనవసరంగా రిస్క్ తీసుకోవడం ఎందుకని ఆలోచిస్తుంటారని నివేదికలు చెప్తున్నాయి.

# జడ్జీల నియామకాలపై నిరంతర జగడం

**నియామకాలపై నియంత్రణ కోసం పోరు**
**సీజేఐ జస్టిస్ డీవై చంద్రచూడ్ వ్యాఖ్యలు**



ముంబై, డిసెంబర్ 8: దేశంలో న్యాయమూర్తుల నియామకాలపై సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ చంద్రచూడ్ కీలక వ్యాఖ్యలు చేశారు. న్యాయమూర్తుల ఖాళీలు భారీగా పెరిగిపోతున్నప్పటికీ, నియామకాలు సుదీర్ఘకాలం పెండింగ్‌లో ఉంటున్నప్పటికీ, ఈ నియామకాల్లో అంతిమంగా ఎవరి నియంత్రణ ఉండాలనే విషయంలో నిరంతర పోట్లాట జరుగుతున్నదని ఆవేదన వ్యక్తం చేశారు. సెంట్రల్ అడ్మినిస్ట్రేటివ్ ట్రైబ్యునల్ (సీఏటీ) ముంబై బెంచ్‌కు నిర్మించిన నూతన భవనం ప్రారంభోత్సవం సందర్భంగా శుక్రవారం ఆయన మాట్లాడారు. కోర్టుల్లో కేసుల విచారణలో జాప్యాన్ని నివారించడంలో, న్యాయ సేవలు అందించడంలో ట్రైబ్యునళ్లు కీలక పాత్ర పోషిస్తాయని చెప్పారు. న్యాయమూర్తుల నియామకాల కోసం సుప్రీంకోర్టు కొలీజియం చేసిన సిఫారసులు కేంద్ర ప్రభుత్వం వద్ద చాలా కాలం నుంచి పెండింగ్‌లో ఉన్న సంగతి తెలిసిందే. ఈ విషయంలో కేంద్రం, సుప్రీంకోర్టు మధ్య తరచూ వివాదం నడుస్తున్నది.

చట్టానికి, రాజ్యాంగానికి సేవకుడిని

భారత ప్రధాన న్యాయమూర్తి సీజేఐ చంద్రచూడ్ శుక్రవారం ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. ఒక న్యాయమూర్తిగా తాను చట్టానికి, రాజ్యాంగానికి సేవకుడినని, తనకు నిర్దేశించిన స్థాయిని అనుసరించాల్సి ఉందని, వ్యక్తిగత ఇష్టాయిష్టాలకు తావులేదని అన్నారు. రోజువారీ కార్యకలాపాలలో భాగంగా సీజేఐ నేతృత్వంలోని జేబీ పార్థివాలా, మనోజ్ మిశ్రాల ధర్మాసనం ఆసీనులైనప్పుడు న్యాయవాది మాథ్యూస్ జె నెడుంపర ఒక అంశాన్ని ప్రస్తావించగా చంద్రచూడ్ ఈ వ్యాఖ్యలు చేశారు. కొలీజియం వ్యవస్థలో సంస్కరణలు తీసుకురావాలని, సీనియర్ న్యాయవాది హోదాను రద్దు చేయాలని మాథ్యూస్ ధర్మాసనాన్ని కోరారు. 'మీ మనస్సాక్షి చెప్పిన విధంగా స్వేచ్ఛగా వ్యవహరించే హక్కు మీకుంది. అయితే భారత ప్రధాన న్యాయమూర్తిగా, మరీ ముఖ్యంగా ఒక న్యాయమూర్తిగా తొలుత నేను చట్టానికి, రాజ్యాంగానికి సేవకుడిని' అని చంద్రచూడ్ పేర్కొన్నారు. 'నాకు నిర్దేశించిన స్థాయిని నేను అనుసరించాలి. నాకిదే ఇష్టం.. నేనిదే చేస్తాను అని చెప్పలేను' అని ఆయన అన్నారు.

# ఆరున్నర లక్షల మందికి మహాలక్ష్మి

**నేటి నుంచే ఆర్టీసీ బస్సుల్లో మహిళలకు ఉచిత ప్రయాణం**
**గ్రేటర్‌లో సుమారు 2550 ఆర్డినరీ, మెట్రో ఎక్స్‌ప్రెస్ సర్వీసుల్లో అవకాశం**
**రోజుకు దాదాపు రూ. 90 లక్షల వరకు ప్రభుత్వంపై భారం**
**2.70 లక్షల మంది విద్యార్థినులకు ప్రయోజనం**
**జీరో టికెట్ జారీకి కండక్టర్లకు ఆదేశాలు**




**హైదరాబాద్, డిసెంబర్ 8 (అక్షరం న్యూస్):**
రాష్ట్ర ప్రభుత్వం మహాలక్ష్మి పథకం ద్వారా ఆర్టీసీ బస్సుల్లో మహిళలకు ఉచిత ప్రయాణాన్ని శనివారం నుంచి అందుబాటులోకి తీసుకురానున్నది. ఈ మేరకు అధికారులు ఏర్పాట్లు పూర్తి చేశారు. ఈ పథకంతో గ్రేటర్ పరిధిలో సుమారు ఆరున్నర నుంచి ఏడు లక్షల మంది మహిళలు, విద్యార్థినులకు ప్రయోజనం చేకూరనున్నది. సర్కారుపై రోజుకు సుమారు రూ.90 లక్షల వరకు భారం పడనున్నదని అధికారులు ప్రాథమికంగా అంచనా వేస్తున్నారు. అసలే కిక్కిరిసిపోయే సిటీ బస్సుల్లో ఈ పథకం అమలు ఎలా ఉంటుంది? తదుపరి చర్యలు ఏం తీసుకోవాలనే దానిపై దృష్టి సారించారు. సిటీలో ఆర్డినరీ, మెట్రో ఎక్స్‌ప్రెస్ సర్వీసుల్లో అమలు చేయనున్న ఈ పథకంలో భాగంగా జీరో టికెట్లు జారీ చేయాల్సిందిగా ఇప్పటికే కండక్టర్లకు ఆదేశాలు జారీ అయ్యాయి.

గ్రేటర్ పరిధిలో 2638 ఆర్టీసీ బస్సులు నడుస్తుండగా, ఇందులో సుమారు 2550 వరకు ఆర్డినరీ, మెట్రో ఎక్స్‌ప్రెస్ సర్వీసులున్నాయి. మిగిలినవి ఏసీ, పుష్పక్ తదితర బస్సులు ఉన్నాయి. ఆర్టీసీ నగరంలో రోజుకు 7.68 లక్షల కిలోమీటర్ల మేర 30వేల పైచిలుకు ట్రిప్పుల్లో దాదాపు 18 లక్షల మంది ప్రయాణికులను తమ గమ్యస్థానాలకు చేరవేస్తున్నది. ఇందులో ఆరున్నర నుంచి ఏడు లక్షల వరకు మహిళలు, విద్యార్థినులు ఉంటారు. ఐదు లక్షల వరకు బస్ పాసులు ఉండగా.. అందులో 2.70 లక్షల వరకు విద్యార్థినులకు సంబంధించిన పాస్‌లు ఉన్నాయి. ప్రస్తుతం నగరంలో ఆర్టీసీకి రూ.4 కోట్ల వరకు ఆదాయం వస్తుండగా.. కోటిన్నర వరకు డీజిల్‌కు ఖర్చు చేస్తున్నారు. కాగా, ఆర్డినరీ, మెట్రో ఎక్స్‌ప్రెస్ బస్సుల్లో మహిళలు, విద్యార్థినులకు ఉచిత ప్రయాణం పథకం అమలు చేసే విధంగా అన్ని చర్యలు తీసుకోవాలని గ్రేటర్‌లోని 29 డిపో మేనేజర్లకు ఆదేశాలు జారీ అయ్యాయి.

పథకం అమలులో భాగంగా లోటుపాట్లు, సాధక బాధకాలు తెలిసే అవకాశం ఉన్నందున%¯% కొన్నిరోజుల తర్వాత అమలు ఎలా ఉందనే దానిపై స్పష్టత వస్తుందని, తదనంతరం ఇంకా ఎలాంటి చర్యలు తీసుకోవాలనే విషయమై ప్రణాళిక రూపొందిస్తామని అధికారులు చెబుతున్నారు. ఇదిలా ఉంటే ఉచిత ప్రయాణ సౌకర్యం వల్ల ప్రైవేటు, సొంత వాహనాలు, ఇతర ప్రత్యామ్నాయ మార్గాల్లో ప్రయాణం చేసే మహిళలు కూడా ఇక నుంచి ఆర్టీసీ బస్సుల్లో ప్రయాణం చేయడానికి ముందుకు వచ్చే అవకాశాలు ఉన్నాయని అధికారులు భావిస్తున్నారు. ప్రస్తుతం ఉన్న సంఖ్యతో పోల్చితే.. 10 నుంచి 20 శాతం వరకు మహిళా ప్రయాణికులు పెరగవచ్చని గ్రేటర్ ఆర్టీసీ జోన్ అధికారులు అంచనా వేస్తున్నారు.

## బల్దియాలో మళ్లీ ప్రజావాణి

**ప్రతి సోమవారం కార్యక్రమం.. త్వరలోనే అమలు**
**ఏర్పాట్లు చేస్తున్న అధికారులు**

**హైదరాబాద్, డిసెంబర్ 8 (అక్షరం న్యూస్):**
అనేక సమస్యలకు పరిష్కార వేదికగా నిలిచే ప్రజావాణి కార్యక్రమాన్ని మళ్లీ ప్రారంభించాలని బల్దియా కమిషనర్ రోనాల్డ్‌రాస్ నిర్ణయించారు. ప్రతి సోమవారం జీహెచ్‌ఎంసీ ప్రధాన కార్యాలయంతో పాటు జోనల్ కార్యాలయాల్లోనూ ఈ కార్యక్రమాన్ని నిర్వహించాలని భావించి.. ఈ మేరకు ఏర్పాట్లు చేస్తున్నారు. 2020 సంవత్సరం కరోనా సమయంలో ప్రజావాణి నిలిపివేశారు.

వార్డు కార్యాలయాలు, కాల్‌సెంటర్ 040-2111 1111ల ఫిర్యాదులను స్వీకరించి పరిష్కరిస్తున్నారు. ఎక్కువ శాతం డబుల్ బెడ్రూం ఇండ్లు, ఆస్తిపన్ను, అక్రమ నిర్మాణాలపై ఫిర్యాదులు వస్తున్నాయి. ఈ నేపథ్యంలోనే ప్రధాన కార్యాలయంలో ప్రజావాణి మళ్లీ నిర్వహించి, ఆయా సమస్యలపై వచ్చిన ఫిర్యాదులను వారానికో.. రెండు వారాలతో పరిష్కరించేలా అధికారులు కసరత్తు చేస్తున్నారు. ఈ నెల చివరి సోమవారం కానీ వచ్చే ఏడాది జనవరి నెల నుంచి ప్రజావాణి అమలు చేసేలా ఏర్పాట్లు చేస్తున్నారు. త్వరలోనే కమిషనర్ రోనాల్డ్‌రాస్ అధికారికంగా ప్రకటించనున్నట్లు తెలిసింది.

GHMC

## నేత కార్మికులకు చేయూతగా నిలవాలి

**మేయర్ గద్వాల్ విజయలక్ష్మి**




మాదాపూర్, డిసెంబర్ 8: నేత కార్మికులకు ప్రతి ఒక్కరూ చేయూతగా నిలవాలని నగర మేయర్ గద్వాల్ విజయలక్ష్మి కోరారు. మాదాపూర్‌లోని హైటెక్స్ ఎగ్జిబిషన్ సెంటర్‌లో ఏర్పాటు చేసిన గ్లామ్ పరిక్రమ లగ్జరీ ఎగ్జిబిషన్‌కు ముఖ్య అతిథిగా నగర మేయర్ గద్వాల్ విజయలక్ష్మి హాజరై ఆయూష్ డైరెక్టర్ హరిచందన, జేఎన్‌ఏఎఫ్‌ఏయూ వీసీ కవితా దర్యానీరావు, వీ హబ్ సీఈవో దీప్తి రావుల, క్రాఫ్ట్ కౌన్సిల్ ఆఫ్ తెలంగాణ చైర్ పర్సన్ అనురాధా బిష్ణోయ్, ఫిక్కీ ఫ్లో హైదరాబాద్ ఛాప్టర్ రీతూ షా, ఐఐఐడీ చైర్ పర్సన్ పల్లవి అంచూరి, ఇంటీయిర్ డిజైనర్, కడనీ ఆర్ట్ గ్యాలరీ వ్యవస్థాపకురాలు సుప్రజా రావు, మిసెస్ ఇండియా తెలంగాణ 2023 విజేత రాను శర్మలతో పాటు నిర్వాహకురాలు సోనా చెట్వానీతో కలిసి శుక్రవారం జ్యోతి ప్రజ్వలన చేసి ఘనంగా ప్రారంభించారు.

ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ %¯% నేత కార్మికులను చేయూతగా ప్రతి ఒక్కరూ ముందుకు రావాలన్నారు. మహిళల మనసును దోచే అన్ని రకాల ఫ్యాషన్ ఉత్పత్తులు ప్రదర్శనలో కొలువుదీరడం సంతోషంగా ఉందన్నారు. కాగా, ఈ నెల 9వ తేదీ వరకు కొనసాగనున్న ఈ ప్రదర్శనలో 150కి పైగా స్టాళ్లను ప్రదర్శించగా, స్టాల్స్‌లో పోచంపల్లి, గద్వాల్, కంచి, ఇక్కత్ వస్త్రాలతో పాటు పలు రకాల డ్రెస్ మెటీరియల్స్, గృహోపకరణ ఉత్పత్తులు, చేతితో తయారు చేసిన ఉత్పత్తులతో పాటు దేశంలోని పలు ప్రముఖ నగరాల విచ్చేసిన ఉత్పత్తులను ప్రదర్శించారు. ఇందులో భాగంగా తెలంగాణ క్రాఫ్ట్ కౌన్సిల్ వారు 5 స్టాళ్లను ఏర్పాటు చేశారు.

## కట్టలు కుక్కేశారు!

**బీరువాలు.. అల్మరాలు.. సహా అంతటా నోట్ల కట్టలే**
**లిక్కర్ కంపెనీల పన్ను ఎగవేత కేసులో స్వాధీనం**
**చేసుకున్న ఐటీ.. జార?ండ్, ఒడిసాల్లో దాడులు**



భువనేశ్వర్/రాంచీ, డిసెంబరు 8: ఆఫీసులు, ఇళ్లు.. ఇలా ఎటు చూసినా నోట్ల కట్టలే. బీరువాలు, అల్మరాలు, పడకగదులు.. ఎందెందు వెతికినా కట్టలకు కట్టల సొమ్ము బయటపడింది! దేశంలోనే అతిపెద్ద లిక్కర్ తయారీ కంపెనీ ఒడిసాలోని బాల్దేవ్ సాహు గ్రూప్ పన్నుల ఎగవేత కేసుకు సంబంధించి ఆదాయపన్ను శాఖ అధికారులు ఒడిసా, జార?ండ్ రాష్ట్రాలు, కొల్‌కతాలలో జరిపిన దాడుల్లో ఈ నోట్ల కట్టలు వెలుగు చూశాయి గత మూడు రోజులుగా సాగుతున్న ఈ దాడుల్లో ఇప్పటి వరకు పట్టుబడిన సొమ్మును సంచుల్లో కుక్కగా.. ఏకంగా 156 గోనె సంచులు నిండిపోయాయి. వీటిని 36 కరెన్సీ మిషన్లతో లెక్కించడం ప్రారంభించారు. శుక్రవారం సాయంత్రం వరకు రూ.250 కోట్లను మాత్రమే లెక్కించారు. లెక్కింపు కొనసాగుతోందని, దాడులు కూడా కొనసాగుతున్నాయని ఐటీ వర్గాలు తెలిపాయి.

ఇది మోదీ గ్యారెంటీ: ప్రధాని

తాజా ఐటీ దాడులపై ప్రధాని నరేంద్ర మోదీ తీవ్రంగా స్పందించారు. ప్రజల సొమ్మును దోచుకున్న వారి నుంచి ప్రతి పైసా కక్కిస్తామని పేర్కొన్నారు. "ప్రజలారా ఈ నోట్లకట్టల వంక ఒకసారి దృష్టి పెట్టండి. నీతి వాక్యాలు పలికే నాయకుల చేష్టలు తెలుసుకోండి. ప్రజల నుంచి దోచుకున్న ప్రతి పైసాను రాబడతాం. ఇది మోదీ గ్యారెంటీ!" అని ఒడిసా, జార?ండ్ నాయకులను ఉద్దేశించి ఎక్స్‌లో ఆయన పోస్టు చేశారు. దీనికి హిందీ దినపత్రికలో వచ్చిన 'నోట్ల కట్టల' ఫొటోను ప్రధాని జోడించారు.

## మళ్లీ నేనే ప్రధాని

**మూడోసారి పదవి చేపడతా: మోదీ**

న్యూఢిల్లీ, డిసెంబరు 8: వరుసగా మూడోసారీ తానే ప్రధానమంత్రి పదవిని చేపడతానని నరేంద్రమోదీ స్పష్టంచేశారు. మూడోసారి తాను ప్రధాని కాగానే ప్రపంచంలోనే అతి పెద్ద మూడో ఆర్థిక వ్యవస్థగా భారత్‌ను తయారుచేస్తానని తెలిపారు. ఆశావాహ భారతం సుస్థిర ప్రభుత్వాన్ని కోరుకుంటోందని మోదీ వ్యాఖ్యానించారు. ఇటీవలి అసెంబ్లీ ఎన్నికలే దీనికి నిదర్శనమన్నారు. తాను అధికారంలోకి వచ్చిన తొమ్మిదేళ్లలో విధానపర నిర్ణయాలు పక్కాగా అమలు చేయగలుగుతున్నామని తెలిపారు. ఉత్తరాఖండ్‌లోని డెహ్రాడూన్‌లో శుక్రవారం అంతర్జాతీయ పెట్టుబడిదారుల సదస్సులో ఆయన ప్రసంగించారు. కొవిడ్ కష్టం, పారిశ్రామిక సంక్షో భం చుట్టుముట్టినా భారత్ అతి వేగంగా అభివృద్ధి చెందుతోందని మోదీ అన్నారు. దేశాభివృద్ధికి పాటుపడటం తన బాధ్యత అని ప్రతి ఒక్కరూ అనుకోవడమే దీనికి కారణమ ని తెలిపారు. మిగతా ప్రపంచ దేశాల ఆర్థిక వ్యవస్థలకు భిన్నంగా భారత్ ప్రగతిపథంలో పయనిస్తోందని, 2023 జీడీపీ ర్యాంకింగ్స్‌లో అమెరికా, చైనా, జపాన్, జర్మ నీ తర్వాతిస్థానంలో మనం ఉన్నామని తెలిపారు.

వివాహ వేదికలు విదేశాల్లోనా?

బాగా ఖర్చుచేసి పెళ్లిళ్లు జరిపిస్తున్న సంపన్న కుటుంబాలు వివాహ వేదికలను విదేశాల్లో ఎంచుకోవడం మానాలని ప్రధాని మోదీ కోరారు. స్వదేశీ తయారీ కోసం మేక్ ఇన్ ఇండియాను ప్రారంభించినట్టే.. భారత్‌లోనే వెడ్డింగ్ డెస్టినేషన్‌లను ఎంచుకొనేలా 'వెడ్ ఇన్ ఇండియా'ను ప్రారంభిస్తున్నట్టు ఉత్తరాఖండ్ పెట్టుబడిదారుల సదస్సు వేదికగా మోదీ ప్రకటించారు.



# ముున్నూరు కాపు ముద్దు బిడ్డ ఆది శ్రీనివాస్‌కు మంత్రి పదవి ఇవ్వాలి...!

- ప్రభుత్వానికి మున్నూరు కాపు సంఘ నాయకుల వినతి.



రాజన్న సిరిసిల్ల /వేములవాడ, డిసెంబర్ – 08 (అక్షరం న్యూస్):
తెలంగాణ రాష్ట్రంలోనే కాంగ్రెస్ పార్టీ వేములవాడ నియోజకవర్గం అభ్యర్థి మున్నూరు కాపు ముద్దుబిడ్డ ఆది శ్రీనివాస్ గెలుపొందడం పట్ల మున్నూరు కాపు సంఘ నాయకులు హర్షం వ్యక్తం చేస్తూ, తెలంగాణ రాష్ట్రంలోనే 56 లక్షల 47,824 మంది మున్నూరు కాపు బిడ్డలు ఉన్నారని, అందులో వేములవాడ నుండి గెలుపొందిన ఏకైక నాయకుడు ఆది శ్రీనివాసు కు మంత్రి పదవి ఇచ్చి రేవంత్ రెడ్డి గౌరవించాలని మున్నూరు కాపు నాయకులు ముక్తకంఠంతో కోరారు. ఈ కార్యక్రమంలో మున్నూరు సంఘ అధ్యక్షులు బింగి శ్రీనివాస్, ఉపాధ్యక్షులు ఆకుల శ్రీనివాస్, ఉప్పుల దేవరాజు, ప్రధాన కార్యదర్శి సోమినేని మహేష్, సభ్యులు నామాల శేఖర్, జాయారపు శ్రీధర్ ప్రభుత్వాన్ని కోరారు.

# దేవాలయాన్ని వ్యాపార కేంద్రంగా మార్చొద్దు..!

- పెంచిన ధర్మశాలల, ఆర్జిత సేవలు, ప్రసాదాల ధరలను తగ్గించాలి.
- విశ్వహిందూ పరిషత్ నాయకులు గడప కిషోర్ రావు.





రాజన్న సిరిసిల్ల /వేములవాడ, డిసెంబర్ – 08 (అక్షరం న్యూస్):
ప్రసిద్ధి పుణ్యక్షేత్రమైన వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి దేవాలయాన్ని వ్యాపార కేంద్రంగా మార్చి సామాన్య, పేద భక్తులకు దేవున్ని దర్శించుకునే భాగ్యాన్ని దూరం చేస్తున్నారని ఆలయ అధికారులపై శుక్రవారం విశ్వహిందూ పరిషత్ నాయకులు గడప కిషోర్ రావు మండిపడ్డారు. దేవాలయంలో ధర్మశాలలు, ఆర్జితసేవలు, ప్రసాదాల ధరలను ఎలాంటి పేపర్ ప్రకటన ఇవ్వకుండా భక్తులకు, పట్టణ ప్రజలకు తెలుపకుండా రేట్లు పెంచడం హేయమైన చర్య అని అన్నారు. పెంచిన ధరలను వెంటనే తగ్గించి సామాన్య పేద భక్తులకు దేవున్ని దర్శించుకునే భాగ్యాన్ని కల్పించాలని లేనియెడల పెద్ద ఎత్తున విశ్వహిందూ పరిషత్ ఆధ్వర్యంలో ధర్నా నిర్వహిస్తామని హెచ్చరిస్తున్నాం.


# ఆది శ్రీనివాసును మర్యాదపూర్వకంగా కలిసి, సన్మానించిన న్యాయవాదులు...!



రాజన్న సిరిసిల్ల /వేములవాడ, డిసెంబర్ – 08 (అక్షరం న్యూస్):
వేములవాడ నియోజకవర్గ ఎమ్మెల్యేగా గెలుపొందిన ఆది శ్రీనివాసును శుక్రవారం వారి నివాసంలో వేములవాడ న్యాయవాదుల బృందం మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సన్మానించి శుభాకాంక్షలు తెలపడం జరిగింది. ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ మాజీ అధ్యక్షులు పిట్టల మనోహర్, కటకం జనార్ధన్, వంగల కర్ణ, నరాల శ్రీనివాస్, పుప్పాల భాను కృష్ణ, కనికరపు శ్రీనివాస్, కోయల్ కార్ శశిధర్, ఆసరి శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

# వేములవాడ మున్సిపల్ వైస్ చైర్మన్ మధు రాజేందర్ పదవికి రాజీనామా...!





రాజన్న సిరిసిల్ల /వేములవాడ, డిసెంబర్ – 08 (అక్షరం న్యూస్):
వేములవాడ మున్సిపల్ వైస్ చైర్మన్ మధు రాజేందర్ తన పదవికి రాజీనామా చేస్తున్నట్లు మున్సిపల్ కమిషనర్ కు తన రాజీనామా పత్రాన్ని పంపించారు. కొన్ని సమస్యల వలన తన బాధ్యతను నిర్వర్తించలేకపోతున్నానని కావున నా రాజీనామా పత్రాన్ని స్వీకరించాలని ఆయన ఆ పత్రంలో కోరారు. తన ఎన్నికకు సహకరించిన తన వార్డు ప్రజలకు కౌన్సిలర్లకు ఆయన ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. బీఆర్ఎస్ పార్టీకి చెందిన మధు రాజేందర్ తన పదవికి రాజీనామా చేయడంతో ప్రస్తుతం వేములవాడ పట్టణంలో సంచలనంగా మారింది...

# అధికారులపై అవినీతి ఆరోపణలు

- సుమారుగా 85 లక్షల అవినీతి
- జిల్లా కలెక్టర్ కి ఫిర్యాదు
- కౌన్సిల్ ఫర్ సిటిజన్ రై సంస్థ




రాజన్న సిరిసిల్ల బ్యూరో/8 డిసెంబర్ (అక్షరం న్యూస్): ఇల్లంతకుంట మండలం వల్లంపట్ల గ్రామంలో 85 లక్షల అవినీతి జరిగిందని కౌన్సిల్ ఫర్ సిటిజన్ రైట్స్ సంస్థ ఆధ్వర్యంలో సాక్షాదారాలతో సిరిసిల్ల ప్రెస్ క్లబ్ లో ప్రెస్ మీట్ నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఇల్లంతకుంట మండలం వల్లంపట్ల గ్రామం లో గ్రామ రికార్డును తనిఖీ చేయగా సుమారుగా 85 లక్షల వరకు అవినీతి జరిగిందని సాక్షాదారాలు తమ వద్ద ఉన్నాయని తెలిపారు. ఒకే గ్రామంలో ఇంత పెద్ద మొత్తంలో అవినీతి జరిగితే అవినీతి ఏ స్థాయిలో ఉందో అర్థం చేసుకో వచ్చున్నారు. అంతే కాకుండా ఈ విషయ మై జిల్లా కలెక్టర్ కూడా ఫిర్యాదు చేశా మని తెలిపారు. మొక్కల పంపిణీ విషయంలో, రోడ్ల విషయంలో, గ్రామ పంచాయతీ అవసరాల విషయంలో, భారీ స్థాయిలో అవినీతి జరిగిందని ఆరోపించారు. సంబంధిత అధికారులపై చర్యలు తీసుకొని రాష్ట్రాన్ని ప్రగతి వైపు తీసుకెళ్లాలని కోరారు. ఈ కార్యక్రమంలో శివచంద్ర, రత్నాకర్, సంపత్ కుమార్, ప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.

# వైభవంగా సాగిన పల్లి వేట మహోత్సవం

**సర్వసైన్యా అధ్యక్షుడు డాక్టర్: రాణా ప్రతాప్ రెడ్డి**









వరంగల్ జిల్లా/నర్సంపేట డిసెంబర్ 8 అక్షరం న్యూస్/ నర్సంపేట పట్టణంలోని శ్రీ ధర్మ శాస్త్ర అయ్యప్ప దేవాలయ ప్రాంగణంలో వ్యవస్థాపక చైర్మన్ ఉత్తమ సేవ అవార్డు గ్రహీత కీర్తిశేషులు శింగిరికొండ రామాంజనేయులు గుప్తా ఆశీస్సులతో ఆలయ సేవ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ శింగిరికొండ మాధవశంకర్ గుప్తా ఆధ్వర్యంలో 23వ మండల పూజ మహోత్సవం లో 23వ మహా అన్నదానంలో పల్లి వేట దాతగా గోగుల రాణా ప్రతాప్ రెడ్డి కుటుంబ సమేతంగా పాల్గొనగా ఆలయ ప్రధాన అర్చకులు శ్రీమాన్ బ్రహ్మశ్రీ సి. వెంకటేష్ శర్మ గురుస్వాములు పూజా నిర్వహణలో ఆలయ చైర్మన్ చేతుల మీదుగా కుటుంబ సమేతంగా నూతన వస్త్రాలు ధరించి గర్భగుడిలోని స్వామివారి ని మండపంలోకి తీసుకురాగా పుష్పాభిషేకంతో పూజలు నిర్వహించగా స్వామివారి పల్లకి సేవలో మహిళలు అంగరంగ వైభవంగా ప్రదక్షిణలు చేస్తూ ధ్వజస్తంభం నుండి పడిమెట్ల మీదుగా స్వామి వారిని తీసుకురాగా చైర్మన్ చేతుల మీదుగా ఈరోజు అయ్యప్ప స్వామి సర్వ సైన్య అధ్యక్షుడు గోగుల రాణా ప్రతాపరెడ్డి శిరస్సుపై స్వీకరించగా కోలాట బృందాలు మంగళ వాయిద్యాలు నర్సంపేట కిక్కిరిసిపోయేలాగా భక్తులు పాల్గొనగా ఆలయ ముఖద్వారంలో గుమ్మడికాయ టెంకాయలు సమర్పించగా ర్యాలీగా నగరాన్ని తిలకింపచేస్తూ ప్రధాన ద్వారాలు గుండా నగర పంచాయతీ చేరుకోగా చైర్మన్ గుంటి రజిని కిషన్ దంపతులకు చేతులమీగ నూతన వస్త్రాలు స్వీకరించి మంగళహారలతో స్వాగతిస్తూ నగర పంచాయతీ ఆవరణలో అందాలను తిలకిస్తూ అడవి ప్రాంగణం అలంకరించగా స్వామి వారు అడవిలో వేట సాగించి చిరుతపులి సైతం తన భక్తిలో పరవశింప చేసుకుంటూ శ్రీ శ్రీ ధర్మశాస్త్ర అయ్యప్ప స్వామికి అభిషేకాలు సమర్పిస్తూ స్వాముల శరణు ఘోష లో భక్తులు పరవశం చెందుతూ తీర్థ ప్రసాదాలు స్వీకరించగా ఆలయంలో ఘనంగా మహాఅన్నాదానం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో అన్నదాతలుగా గోగుల ప్రతాపరెడ్డి జయశ్రీ, గూగుల రాణా ప్రతాపరెడ్డి లక్ష్మీ భార్గవి, జనగం రామారావు సాంబలక్ష్మి, వడ్డూరి తిరుమల చారి, కాకతీయ గురుకులం రుద్రగూడెం గుజ్జుల మాధవ రెడ్డి పద్మ, ఆలయ చైర్మన్ శింగిరికొండ మాధవశంకర్ గుప్తా, మాదారపు చంద్రశేఖర్ గుప్తా, దొడ్డ రవీందర్ గుప్తా, శ్రీరాం ఈశ్వరయ్య, చింతల కమలాకర్ రెడ్డి, శ్రీరాముల శంకరయ్య, భూపతి లక్ష్మీనారాయణ, దొడ్డ వేణు గుప్త, మల్యాల రాజు గుప్తా, శింగికొండ వేణుగోపాల్ గుప్తా, పబ్బ రమేష్, పాలకుర్తి శ్రీనివాస్, నగర పంచాయతీ సానియేటర్ ఇన్స్పెక్టర్ నాగరాజు, బృందం అర్జున్, సైఫా సురేష్, అచ్చ దయాకర్ ఆముదాల రమేష్ అబ్బరబోయిన రాజు రఘు సాయి రంజిత్ సందీప్,నవీన్, ఆలయ కమిటీ సభ్యులు వాసవి యువజన మహిళ సంఘం ఆలయ అర్చకులు గుమస్తాలు ఘంటసాల బృందం పలు గ్రామాల నుండి భక్తులు మాలదర స్వాములు పాల్గొన్నారు.

# మంత్రి తుమ్మల నాగేశ్వరావును కలిసిన మారెళ్ళ లక్ష్మణ్ రావు..

ఖమ్మం/ తల్లాడ డిసెంబర్ 8 (అక్షరంన్యూస్)
నూతనంగా రోడ్లు భవనాల శాఖ మంత్రిగా ప్రమాణ స్వీకారం చేసిన తుమ్మల నాగేశ్వరరావును తల్లాడ మండలం అన్నారుగూడెం గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మారెళ్ళ లక్ష్మణరావు కలిశారు. శుక్రవారం హైదరాబాదులోని మంత్రి తుమ్మలను ఆయన మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా లక్ష్మణరావు మాట్లాడుతూ ఖమ్మం జిల్లాలో మరలా అభివృద్ధి వేగవంతమవుతుందని తెలిపారు. జిల్లా అన్ని రంగాల్లో సస్యశ్యామలం చేస్తారని ఆయన ఆశాభవం వ్యక్తం చేశారు. తనకున్న సంబంధాలు పరిచయాలతో తల్లాడ మండలాన్ని, అన్నారుగూడెం గ్రామాన్ని మంత్రులు తుమ్మల నాగేశ్వరావు, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, మల్లు బట్టి విక్రమార్క ఆధ్వర్యంలో అభివృద్ధి చేస్తానని ఈ సందర్భంగా తెలిపారు.



# కేసీఆర్ త్వరగా కోలుకోవాలని ఎంపీ నామ ఆకాంక్ష....




ఖమ్మం/ తల్లాడ డిసెంబర్ 8 (అక్షరంన్యూస్)
ఇంట్లో ప్రమాదవశాత్తు గాయపడి, ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు, మాజీ ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖరరావు త్వరగా కోలుకోవాలని పార్టీ లోక్ సభా పక్ష నేత, ఖమ్మం పార్లమెంట్ సభ్యులు నామ నాగేశ్వరరావు ఆకాంక్షించారు. ఈ మేరకు శుక్రవారం ఇక్కడ ఆయన పత్రికా ప్రకటన విడుదల చేశారు. దేవుని ఆశీస్సులతో త్వరగా కోలుకుని ప్రజా క్షేత్రంలోకి వచ్చి ప్రజలకు సేవలందిస్తారని పేర్కొన్నారు .అద్భుత పాలనతో కేసీఆర్ ప్రజల హృదయాల్లోనే ఉన్నారని చెప్పారు. కేసీఆర్ కు ప్రజల ఆశీస్సులు ఎల్లవేళలా ఉంటాయని నామ నాగేశ్వరరావు అన్నారు.

# తుమ్మల నాగేశ్వరరావును అత్యధిక మెజారిటీతో గెలిపించిన యాదవ కురుమలకు కృతజ్ఞతలు..

**పొంగులేటి ప్రధాన అనుచరుడు, డిసిసిబి డైరెక్టర్ మేకల మల్లి బాబు యాదవ్**

ఖమ్మం/తల్లాడ డిసెంబర్ 8 (అక్షరంన్యూస్)

ఖమ్మం నియోజకవర్గం లో దాదాపు 45000 మందిఉన్న యాదవ కురుమలు కాంగ్రెస్ పార్టీకి మద్దతు ఇచ్చి తుమ్మలను అత్యధిక మెజార్టీతో గెలిపించినందుకు కృతజ్ఞతలు తెలుపుకుంటున్నానని, కాంగ్రెస్ పార్టీ హయాంలో నూతనంగా ఏర్పాటు అయిన ప్రభుత్వంలో రాజకీయాలకతీతంగా వర్గాలకతీతంగా సమస్యల్ని పరిష్కరించుకుందామని, పొంగులేటి ప్రధాన అనుచరుడు డిసిసిబి డైరెక్టర్ మేకల మల్లిబాబు యాదవ్ పేర్కొన్నారు. శుక్రవారం ఖమ్మం లోనే తుమ్మల క్యాంపు కార్యాలయంలో యాదవ కురుమల సమావేశం జరిగింది. ఈ సమావేశంలో పాల్గొన్న మల్లిబాబు యాదవ్ మాట్లాడుతూ మాజీ మంత్రి పువ్వాడ అజయ్ ఎన్ఎస్ పి స్థలంలో వెయ్యి గజాల లో కమ్యూనిటీ హాలు కట్టిస్తానని , మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని విలీన గ్రామాలకు గొర్రెలకు బదులు పాడి గేదెలు ఇప్పిస్తానని, గొర్రెల మార్కెట్ యార్డును అభివృద్ధి పరుస్తానని వాగ్దానాలు ఇచ్చి మోసం చేశారని అంతేకాకుండా యాదవ కురుమలలో చీలికలు తెచ్చి, నచ్చని వారిపై అక్రమంగా కేసులు పెట్టి దౌర్జన్యంగా జైలుకు పంపించిన ఘనత ఆయనకే దక్కిందని, ఆ పాపం తగి లిందని, కసితో యాదవ కురుమలు ఓడించారని దుయ్యబట్టారు. కుట్రలు కుతంత్రాలు తెలియని మచ్చలేని ప్రజా నాయకుడిగా ఉన్న తుమ్మల నాగేశ్వరరావు గారు కేవలం ప్రజా సంక్షేమం అభివృద్ధిని మాత్రమే కాంక్షిస్తారని, అదేవిధంగా నీతి నిజాయితీలకు మారుపేరైన జిల్లావ్యాప్తంగా మల్లు భట్టి విక్రమార్క, పొంగులేటి శీనన్న, తుమ్మలను అఖండ మెజారిటీతో గెలిపించిన మనమంతా,వారి హయాంలో తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న యాదవుల, కురుమల సమస్యలను పరిష్కరించుకుందామని, కాంగ్రెస్ పార్టీ తమ మేనిఫెస్టోలో ప్రకటించిందని, తెలిపారు. ఈ కార్యక్రమంలో అఖిల భారత యాదవ మహాసభ జాతీయ నాయకులు ఈర్ల వరప్రసాద్, మాజీ కార్పొరేటర్ చేతుల నాగేశ్వర రావు, బమ్మిడి శ్రీనివాస్, జోనబోయిన పాపయ్య, సత్తి మోహన్ రావు,అంగడాల నరసింహారావు, దొంత బోయిన ఉపేందర్, చంద్రకాని వెంకన్న, కాలువ నరసింహారావు చంద్రకాని లింగయ్య, బట్ట కోటేశ్వరరావు, మారుతి రామారావు మెరిగల ఉపేందర్, పొదిల పెద్ద పాపారావు , పొదిల ఉపేందర్ తదితరులు పాల్గొన్నారు.





# జిల్లాలోనే మొదటి సారి ఘనంగా యస్.బి.ఐ.టి.లో విద్యార్థులకు వివిధ ప్రముఖ బహుళజాతి కంపెనీ హెచ్. ఆర్ లతో ముఖాముఖి..



ఖమ్మం/ తల్లాడ డిసెంబర్ 8 (అక్షరంన్యూస్)

ఖమ్మం స్థానిక యస్.బి.ఐ.టి. ఇంజనీరింగ్ కళాశాలలో శనివారం నాడు ఖమ్మం జిల్లా చరిత్రలోనే మొట్ట మొదటి సారి ఘనంగా వివిధ బహుళజాతి కంపెనీ ప్రతినిధులతో ముఖాముఖి కార్యక్రమం నిర్వహించనున్నట్లు కళాశాల చైర్మన్ గుండాల కృష్ణ ఒక ప్రకటనలో తెలిపారు.తమిళనాడుకు చెందిన ఐటిసి అకాడమీతో కుదుర్చుకున్న ఒప్పందంలో భాగంగా వారు

ఈ కార్యక్రమాన్ని కళాశాలలో నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమం ద్వారా విద్యార్థులకు ఒక కంపెనీలో ఉద్యోగం రావాలంటే ఎలాంటి తర్ఫీదు అవసరం, కమ్యూనికేషన్ స్కిల్స్ ఎలా పెంపొందించుకోవాలి, ఇంటర్వ్యూస్కిల్స్ మరియు మిగతా ఉద్యోగులతో ఎలా మెలగాలి, ప్రాబ్లమ్ సాల్వింగ్ స్కిల్స్, మొదలగు అంశాల మీద 'క్లుప్తంగా తర్ఫీదు ఇవ్వడం జరుగనుందని అన్నారు. ఈ ముఖాముఖి కార్యక్రమానికి హెచ్.సి.యల్ కంపెనీ నుండి అసోసియేట్ వైస్ ప్రెసిడెంట్ శివప్రసాద్, సర్వీస నవ్ కంపెనీ నుండి డైరెక్టర్ జి. భాస్కర్, టీ.సి.యస్. కంపెనీ నుండి రీజియన్ హెడ్ సి.హెచ్. రిచర్డ్ కింగ్, బిర్లా సాఫ్ట్ కంపెనీ నుండి ఐ.టి. హెడ్ అబువ్ బెకర్ మొదలగు వారు హాజరు అయ్యి, విద్యార్థులకు వివిధ అంశాల మీద ఉన్న సందేహాలను క్లుప్తంగా వాటికి సంబంధించిన సమాధానాలను వివరించనునట్లు తెలిపారు. కావున ఈ మహత్తర కార్యక్రమంలో అధిక సంఖ్యలో కళాశాల విద్యార్థులు పాల్గొని, వాళ్ళ సందేహాలను నివృత్తి చేసుకొని, సాఫ్ట్వేర్ రంగంలో తమ ప్రతిభను కనబరచి ఉన్నత స్థానాలకు అధిరోహించాలని తెలిపారు.

# మీచాంగ్ తుఫాను వల్ల పంట నష్టపోయిన రైతులను ఆదుకోవాలి..





**ఖమ్మం జిల్లా నాయకులు ఎస్కే లాల్మియా**

ఖమ్మం/ తల్లాడ డిసెంబర్ 8 (అక్షరంన్యూస్)

తల్లాడ మండలం పినపాక వెంకటాపురం కేశపురం గ్రామాలలో సిపిఐ ఎంఎల్ ప్రజాపంద ఆధ్వర్యంలో పంట నష్టపోయిన రైతులను కలిసి వారి పంట నష్టాన్ని పరిశీలన చేశారు. ఈ సందర్భంగా సిపిఐ ఎంఎల్ ప్రజాపంథ ఖమ్మం జిల్లా నాయకులు ఎస్కే లాల్ మియా మాట్లాడుతూ మీ చాంగు తుఫాను వల్ల పత్తి మిర్చి వరి పంటలు రైతులు చీడ పీడల నుండి అధికమించి పెట్టుబడులు పెట్టి తీరా పంట నోటి దగ్గరకు వచ్చిన తర్వాత ఈ తుపాను వలన అది నేలపాలైనవి. మండలంలో దాదాపుగా రైతుల పరిస్థితి అంగమోగోచారంగా ఉంది .పెట్టిన పెట్టుబడులు వస్తాయా రావు అని ఒకవైపు ఆలోచిస్తుంటే ఈ అకాల తుఫాను వలన పంటలన్నీ సర్వనాశనం అయినాయి. ఇప్పటికైనా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు స్పందించి ఎకరానికి 25 వేల రూపాయల నష్టపరిహారం ఇవ్వాలని సిపిఐ ఎంఎల్ ప్రజా పందాగా డిమాండ్ చేశారు.

కొత్తగా ఏర్పడ్డ కాంగ్రెస్ ప్రభుత్వం ఈ తుఫాను వల్ల పంట నష్టపోయిన రైతుల్ని సర్వే చేయించి వెంటనే ఆదుకోవాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో నత అనిల్ కుమారి, మోదిన్షా, పాషా, టి. వీరయ్య, పి. లక్ష్మణ్, రాణి, రాధా, అనిల్, నరేష్, శ్రీను, అనసూయ, ప్రమీల, నాగమణి, లక్ష్మి, రుక్మిణి, తదితరులు పాల్గొన్నారు.

## జిన్నింగ్ రైస్ మిల్లులు తనిఖీ



గద్వాల్ జిల్లా/అయిజ మండలం/డిసెంబర్08/అక్షరం న్యూస్:-మండల పరిధిలో జిన్నింగ్ రైస్ మిల్లులు తనిఖీఅయిజ మండల కేంద్రంలో పాన్ ఇండియా రెస్క్యూ అండ్ రిహాబిలిటేషన్ ప్రోగ్రాం కార్మిక శాఖ పోలీస్ శాఖ మహిళాభివృద్ధి మరియు శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో మండలంలో ప్రతి జిన్నింగ్ మిల్లులు రైస్ మిల్లులు తనిఖీలు చేయడం జరిగింది. చైల్డ్ లేబర్ కోసం ఒక అమ్మాయిని రెస్క్యూ చేసి సి డబ్ల్యూ సి ముందు ప్రొడ్యూస్ చేయడం జరిగింది. ఈ రెసిపీలో కార్మిక శాఖ తరపున మెయిన్ పాషా సార్ జూనియర్ అసిస్టెంట్ మహిళాభివృద్ధి మరియు శిశు సంక్షేమ శాఖ తరపున జిల్లా బాలల సంరక్షణ విభాగం లక్ష్మీదేవి మరియు చైల్డ్ హెల్ప్ లైన్ టీమ్ మెంబర్ లక్ష్మి హెడ్ కానిస్టేబుల్ స్టేషన్ పిసి హనుమంతు పాల్గొనడం జరిగింది

## వైరా గ్రేట్ విజన్ క్లబ్ ఆధ్వర్యంలో కుట్టు మిషన్ వితరణ..




ఖమ్మం/ వైరా డిసెంబర్ 8 (అక్షరంన్యూస్)

వైరా గ్రేట్ విజన్ క్లబ్ అధ్యక్షురాలు ఉంద్రు వరలక్ష్మి అధ్వర్యంలో శుక్రవారం పెళ్ళి రోజు జరుపుకుంటున్న లయన్ జాలా పుల్లారావు మహాలక్ష్మి దంపతుల పెళ్ళి రోజు సందర్భం గా వైరా కి చెందిన సిటిమోరే పద్మలత కు కుట్టు మిషన్ అందించారు.ఈ కార్యక్రమంలో పాస్ట్ డిస్టిక్ గవర్నర్ లయన్ డాక్టర్ కాపా మురళీకృష్ణ మాట్లాడుతూ దాతలను అభినందించారు పేద మహిళలను ఆర్థికం గా ఆదుకోవటం లో గ్రేట్ విజన్ క్లబ్ ముందు వుంటది అని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిఎం టి కోఆర్డినేటర్ ఉంద్రు శ్యామ్ బాబు, ఆర్సి లగడపాటి ప్రభాకరరావు, జెసి డాక్టర్ శ్రీధర్ గౌడ్, తోటకూర శ్రీకాంత్, గంగవరపు కిషన్, వుయ్యూరు రామకృష్ణ, కె. గోపి, తదితరులు పాల్గొన్నారు.

## మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ త్వరితగతిన కోలుకోవాలి ఆకాంక్షించిన.. ఎంపీ వద్దిరాజు

ఖమ్మం/ తల్లాడ డిసెంబర్ 8 (అక్షరంన్యూస్)

ప్రమాదవశాత్తు గాయపడి ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న బీఆర్ఎస్ అధ్యక్షులు, మాజీ ముఖ్యమంత్రి చంద్రశేఖర రావు త్వరితగతిన కోలుకోవాలని రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర ఆకాంక్షించారు.కేసీఆర్ ప్రమాదవశాత్తు గాయపడినట్లు తెలిసిన వెంటనే ఎంపీ రవిచంద్ర గురువారం మధ్య రాత్రి సోమాజిగూడ యశోదా ఆస్పత్రికి చేరుకుని తెల్లవారుజాము వరకు అక్కడే ఉన్నారు.కేసీఆర్ ని, వారి కుటుంబ సభ్యులను పరామర్శించి,వైద్య నిపుణులతో సంప్రదింపులు జరిపారు.కేసీఆర్ త్వరితగతిన కోలుకుని సంపూర్ణ ఆరోగ్యవంతులై ప్రజా సేవలో నిమగ్నం కావాలని, నిండూ నూరేళ్ళ ఆయురారోగ్యాలతో జీవించాలని ఎంపీ రవిచంద్ర భగవంతున్ని ప్రార్థించారు.

## ఉద్యోగులు సమయపాల పాటించకుంటే ఉపేక్షించేది లేదు..

- అసంక్రిమిత వ్యాధులపై అవగాహన కల్పించాలి...
- జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి వైద్యులు అంబాల అంబరీష్.



మహబూబాద్, బ్యూరో అక్షరం న్యూస్ డిసెంబర్. 08

ఉద్యోగులు సమయ పాల పాటించకుంటే ఉపేక్షించేది లేదని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి వైద్యులు అంబాల అంబరీష్ హెచ్చరించారు. గురువారం జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ అంబరీష్ జిల్లాలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం బయ్యారం, గంధంపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని, గౌరారం, రామచంద్రపురం,బాలాజీ పేట, ఉప్పలపాడు,వెంకటాపురం, ఇస్లాపురం, లింగగిరి, పాత కంబాలపల్లి,మిరియాల పేట, ఆకస్మికంగా ఆరోగ్య కేంద్రాన్ని సందర్శించి, వైద్య అధికారుల, సిబ్బంది పనితీరును పరిశీలించారు. ఈ సందర్భంగా వైద్యాధికారి మాట్లాడుతూ సిబ్బంది సమయపాలన పాటించాలని పేర్కొంటూ అసంక్రమిత వ్యాధులైన బిపి, షుగర్,క్యాన్సర్ 30 ఏళ్ల పైబడిన వారందరినీ స్క్రీనింగ్ చేయాలని, మందులు అందించాలని, అదేవిధంగా కీటక జనిత వ్యాధులైన మలేరియా,ఫైలేరియా,డెంగు, చికెన్ గునియ, వ్యాపించకుండా ఫ్రైడే డ్రై డే, చేయాలని, పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని, అప్పుడే పుట్టిన బిడ్డ నుండి ఐదు సంవత్సరాల పిల్లలందరికీ వ్యాధి నిరోధక టీకాలు ఇప్పించాలని, రక్తహీనత ఉన్న గర్భిణీ స్త్రీలను, గుర్తించి, రక్త పరీక్ష చేయించి, ఐరన్ ఫోలిక్ టాబ్లెట్స్ అందించేటట్టు చూడాలని, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో రక్త మూత్ర పరీక్షలు జరుగుతున్నాయని ప్రజలకు అవగాహన కల్పించాలని , ఆశా కార్యకర్తలకు, వైద్య సిబ్బందికి ఆదేశించారు. వారి వెంట డాక్టర్ విజయకుమార్, డాక్టర్ సాగర్, సబ్ యూనిట్ ఆఫీసర్ వడ్డబోయిన శ్రీనివాస్, డిపిఎం రుక్ముద్దీన్, వైద్య సిబ్బంది ఉన్నారు.

# వరి ,మిర్చి పంటలను పరిశీలించిన జిల్లా బిజెపి నాయకులు





**నష్టపోయిన రైతులకు పరిహారం చెల్లించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేసిన.. కిషన్ మోర్చా జిల్లా నాయకులు చావా కిరణ్ వైరా నియోజకవర్గ కన్వీనర్ నెల్లూరు కోటేశ్వరరావు**

ఖమ్మం/ వైరా డిసెంబర్ 8 (అక్షరంన్యూస్)

ఉమ్మడి ఖమ్మం జిల్లాలో తుఫాను ప్రభావంతో నష్టపోయిన పంటల కు పంట నష్ట పరిహారం ఇవ్వాలని బీజేపీ కిసాన్ మోర్చా జిల్లా అధ్యక్షులు చావా కిరణ్ డిమాండ్ చేసారు..ఖమ్మం జిల్లా వైరా మున్సిపాలిటీ పరిధిలోని లాలాపురం గ్రామంలో తుఫాను ప్రభావంతో నష్టపోయిన మిర్చి వరి పంటలను బిజెపి కిసాన్ మోర్చా జిల్లా అధ్యక్షుడు చావా కిరణ్ బిజెపి నియోజకవర్గ కన్వీనర్ నెల్లూరు కోటేశ్వరరావు పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వైరా నియోజకవర్గంలోని ఐదు మండలాల్లో రైతులు సాగు చేసిన పంటలు తుఫాను ప్రభావంతో తీవ్రంగా నష్టపోయారని అన్నారు పంటలు నష్టపోయిన రైతుకు ఎకరానికి 25 వేల రూపాయలు నష్టపరిహారం ఇప్పించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా నాయకులు ఏలే భద్రయ్య, సిహెచ్ రామారావు, సిపిఐ ఎంఎల్ పార్టీ జిల్లా నాయకులు కంకణాల అర్జున్ రావు, పుల్లయ్య రైతులు పాల్గొన్నారు.

# గర్భిణీ స్త్రీలు ఆరోగ్య పట్ల తగు జాగ్రత్తలు తీసుకోవాలి..డాక్టర్ రత్న మనోహర్






ఖమ్మం/ తల్లాడ డిసెంబర్ 8 (అక్షరంన్యూస్)

తల్లాడ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో గర్భిణీ స్త్రీలకు వైద్య పరీక్షలు డాక్టర్ రత్న మనోహర్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా వైద్య అధికారి మాట్లాడుతూ గర్భిణీ స్త్రీలు తప్పకుండా తల్లాడ స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నందు రెండుసార్లు జిల్లా ఆరోగ్య కేంద్రం నందు రెండుసార్లు వైద్య పరీక్షలు చేయించుకోవాలని తెలియజేశారు. ఈ వైద్య పరీక్షలు చేయించుకోవడం వల్ల ఏటువంటి అనారోగ్య సమస్యలు ఉన్న వెంటనే వాటికి తగిన చికిత్స చేయటం వల్ల తల్లి బిడ్డల ఆరోగ్యం మంచిగా ఉంటుందని తెలియజేశారు. ఈ సందర్భంగా ఈరోజు వైద్య పరీక్షల్లో చేయించుకున్న గర్భిణీ స్త్రీలకు న్యూట్రిషన్ కిట్టును అందజేశారు. ఈ కిట్టు నందు గర్భిణీ స్త్రీలలో రక్తహీనత రాకుండా కావలసిన పోషకాహార పదార్థాలు అనగా ఖర్జూరం, పాలపొడి, తల్లి వాడే హార్లిక్స్ పొడి, ఐరన్ సిరప్ ,పల్లి పట్టి మొదలైనవి ఉంటాయి అదేవిధంగా గర్భిణీ స్త్రీలు ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో కాన్పు చేయించుకున్నట్లయితే సహజ ప్రవచనాలు చేస్తారని ఈ నార్మల్ డెలివరీ వల్ల స్త్రీలకు భవిష్యత్తులో ఎటువంటి ఆరోగ్య సమస్యలు తల ఎత్తకుండా ఉంటాయని తెలియజేశారు. గర్భిణీ స్త్రీలందరూ ప్రభుత్వ ఆసుపత్రి నందు తప్పకుండా నార్మల్ డెలివరీ చేయించుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో పిహెచ్సి సూపర్వైజర్స్ పెద్ద పుల్లయ్య, మేరమ్మ వసంతకుమారి, భద్రమ్మ లు పాల్గొన్నారు.

# మూడు రోజుల నుండి అంధకారంలో "ముష్టిపెల్లి"



- **దృష్టికి తీసుకువచ్చిన స్పందించని సెస్ అధికారులు**
- **వెంటనే స్పందించి పునరుద్ధరించాలని కౌన్సిలర్ బోల్గం నాగరాజ్ గౌడ్ డిమాండ్**

రాజన్న సిరిసిల్ల/ సిరిసిల్ల అర్బన్/డిసెంబర్ 8 (అక్షరం న్యూస్): సిరిసిల్ల పట్టణం మున్సిపల్ పరిధిలోని పదో వార్డు చిన్న బోనాల ముష్టిపెల్లి గ్రామంలో 11 కెవి కరెంట్ పోలు వంగిపోయి స్ట్రీట్ లైట్ లైన్ పై పడిందని దీనివల్ల గత రెండు మూడు రోజుల నుండి రాత్రి సమయంలో స్ట్రీట్ లైట్ వెలుగు వెలగక ముష్టిపెల్లి ప్రజలు రాత్రి వేళలో బయటకు వెళ్లాలంటే చాలా భయపడుతున్నారని పదవ వార్డ్ బిజెపి కౌన్సిలర్ బొల్గమ్ నాగరాజు గౌడ్ అన్నారు. ఈ విషయమై సిరిసిల్ల సెస్ అధికారుల దృష్టికి తీసుకువెళ్లిన ఇది మా పరిధిలో లేదని మున్సిపల్ పరిధిలో ఉందని దాటవేస్తున్నారు. ఇదే విషయమై మున్సిపల్ అధికారులను అడగగా వారు కూడా ఈ అంశం సెస్ పరిధిలోనిదని చెప్తున్నారు. ఈ విధంగా వాళ్లంటే వీళ్ళు, వీళ్ళు అంటే వాళ్ళు అని నిర్లక్ష్యపు సమాధానం చెబుతు కాలయాపన చేస్తున్నారని మండిపడ్డారు. ఇది సెస్ అధికారుల నిర్లక్ష్య వైఖరి వల్లే జరిగిందని కావున దీనిపై వెంటనే సెస్ అధికారులు స్పందించి ఈ యొక్క లైన్ పునరుద్ధరించాలని స్థానిక బిజెపి కౌన్సిలర్ సెస్ అధికారులను డిమాండ్ చేశారు.

# విజయ స్వచ్ఛంద సేవా సొసైటీ ఆధ్వర్యంలో అంగన్వాడి కుర్చీలు వితరణ..



ఖమ్మం/ తల్లాడ డిసెంబర్ 8 (అక్షరంన్యూస్)

తల్లాడ మండల కొత్త వెంకటగిరి గ్రామం చెందిన విజయ్ స్వచ్ఛంద సేవ సొసైటీ ఆధ్వర్యంలో అంగన్వాడి స్కూల్ కు కుర్చీలను వితరణ గా చైర్మన్ దొబ్బల శ్రీనివాసరావు చేతుల మీదుగా అంగన్వాడి సూపర్వైజర్ ఎం రోజా టీచర్ మాధవి కి అందజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ సెక్రెటరీ చాపల కోటేశ్వరరావు, టీచర్ సైదులు స్వామి, ఆయా కెనరా లక్ష్మి, నునవత్ రమేష్, గ్రామంలో తదితరులు పాల్గొని చైర్మన్ శ్రీనివాసరావు ని శాలువా కప్పి ఘనంగా సన్మానించారు.

# మాజీ ఎమ్మెల్యే జీవన్ రెడ్డి పై చర్యలు తీసుకోవాలి...

**కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు పచ్చునూరి కరుణాకర్ డిమాండ్**



హనుమకొండ/భీమదేవరపల్లి/డిసెంబర్ 8 (అక్షరం న్యూస్):

ఆర్మూర్ నియోజవర్గంలో బస్టాండ్ ఆవరణలో ఏర్పాటుచేసిన షాపింగ్ కాంప్లెక్స్ బకాయిలు ఎగ్గొట్టిన బి ఆర్ ఎస్ పార్టీ మాజీ ఎమ్మెల్యే జీవన్ రెడ్డి పై విచారణ జరిపి చట్టపరమైన చర్యలు తీసుకోవాలని కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు పచ్చునూరి కర్ణాకర్ డిమాండ్ చేశారు. శుక్రవారం మండలంలోని ముల్కనూర్ గ్రామంలో మీడియాతో మాట్లాడుతూ గత ప్రభుత్వ హయాంలో అధికార బలంతో మాజీ ఎమ్మెల్యే జీవన్ రెడ్డి టీఎస్ ఆర్టీసీ స్థలంలో నిర్మించిన షాపింగ్ కాంప్లెక్స్ కిరాయి, విద్యుత్ బిల్లులు సుమారు రూ. 10 కోట్ల వరకు బాకీ ఉన్నారని, ప్రభుత్వ ఆదాయానికి గండి కొట్టిన జీవన్ రెడ్డి, తన అనుచరులపై విచారణ చేపట్టాలని కోరారు. తన ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తూ అక్రమాలకు పాల్పడుతున్న జీవన్ రెడ్డి పై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

# ఖమ్మం జిల్లా మంత్రులను మర్యాదపూర్వకంగా కలిసిన సత్తుపల్లి ఎమ్మెల్యే మట్టా రాగమయి దయానంద్...



ఖమ్మం/ తల్లాడ డిసెంబర్ 8 (అక్షరంన్యూస్)

తెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్కను, మంత్రివర్యులు తుమ్మల నాగేశ్వరరావు, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, వారిని మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్చం అందజేసి, శుభాకాంక్షలు తెలియజేసిన సత్తుపల్లి నియోజకవర్గ ఎమ్మెల్యే, డాక్టర్ మట్టా రాగమయి దయానంద్, ఖమ్మం జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు డాక్టర్ మట్టా దయానంద్

# గుజ్జు లక్ష్మీనారాయణ కుటుంబన్ని పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య





ఖమ్మం/ తల్లాడ డిసెంబర్ 8 (అక్షరంన్యూస్)

వైరా జడ్పీటీసీ కనకదుర్గ భర్త లక్ష్మీనారాయణ ఇటీవల గుండెపోటు తో మృతి చెందారు. శుక్రవారం తల్లాడ పట్టణంలో వారి నివాసానికి మాజీ ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య వెళ్లి లక్ష్మీనారాయణ కుటుంబ సభ్యులను పరామర్శించి, ఆయన చిత్ర పటానికి పూలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు.ఈ కార్యక్రమంలో తల్లాడ మండల ప్రజాప్రతినిధులు కార్యకర్తలు తదితరులున్నారు.

# అమెరికాలో భారతీయ సంతతి వ్యాపారి కాల్చివేత

వాషింగ్టన్,డిసెంబర్8అక్షరం న్యూస్

అమెరికాలోని నార్త్ కరోలినా రాష్ట్రం న్యూపోర్టు సిటీలో భారతీయ

సంతతికి చెందిన మోటెల్ యజయానిని ఓ ఆగంతకుడు కాల్చి చంపాడు. అనంతరం అతను కూడా కాల్చుకుని చనిపోయాడని పోలీసులు చెప్పారు. ఈ ఘటన బుధవారం జరిగింది. తాము వచ్చే సమయానికి మోటెల్ యజమాని 46 ఏళ్ల సత్యేన్ నాయక్ మోటెల్ బయట తూటా గాయాలతో పడి ఉన్నట్లు పోలీసులు చెపారు. తీవ్రంగా గాయాలయిన నాయక్‌ను చికిత్స కోసం ఆస్పత్రికి తరలించగా ఆయన అప్పటికే చనిపోయినట్లు డాక్టర్లు ప్రకటించారు. మోటెల్‌లోని ఓ గదిలో నిందితుడు ట్రాయ్ కెల్లమ్ తలుపులు వేసుకుని దాక్కుని ఉన్నాడని, లొంగిపోవాలని కోరినా అతను పట్టించుకోలేదని, స్పెషల్ రెస్పాన్స్ టీమ్ గదిలోకి వెళ్లబోయే సరికి అతను తన దగ్గర ఉన్న హ్యాండ్‌గన్‌తో కాల్చుకుని చనిపోయాడని పోలీసు అధికారి కీత్ లూయిస్ చెప్పారు.

## మరణించిన పోలీస్ కుటుంబాలకు ఆర్థిక సాయం

**అందచేసిన రాచకొండ కమిషనర్ చౌహాన్**

హైదరాబాద్,డిసెంబర్8(అక్షరం న్యూస్

అనారోగ్యంతో మృతిచెందిన పోలీసులకు కుటుంబాలకు రాచకొండ పోలీస్ కమిషనర్ డిఎస్ చౌహాన్ ఆర్థిక సాయాన్ని అందజేశారు. నేరెడ్‌మెట్‌లోని రాచకొండ పోలీస్ కమిషనరేట్‌లో శుక్రవారం నిర్వహించిన కార్యక్రమంలో కుటుంబ సభ్యులకు అందజేశారు. కీసర పోలీస్ స్టేషన్‌లో కానిస్టేబుల్‌గా విధులు నిర్వర్తిస్తున్న శ్రీనివాస్ కుటుంబ సభ్యులకు భద్రత నుంచి వచ్చిన రూ.6,80,951ల చెక్కు, నారాయణ్‌పూర్ పోలీస్ స్టేషన్‌లో కానిస్టేబుల్‌గా పనిచేస్తున్న అశోక్ కుటుంబ సభ్యులకు రూ.7,39,100 చెక్కు అందజేశారు. మల్కాజ్‌గిరి పోలీస్ స్టేషన్‌లో కానిస్టేబుల్‌గా విధులు నిర్వర్తిస్తున్న వినోద్‌కుమార్ కుటుంబ సభ్యులకు భద్రత నుంచి వచ్చిన రూ.7,92,440 చెక్కు అందజేశారు. మృతిచెందిన కానిస్టేబుల్ కుటుంబ సభ్యులకు పింఛన్, ఉద్యోగం త్వరగా వచ్చే విధంగా చర్యలు తీసుకోవాలని సిపి డిఎస్ చౌహాన్ సంబంధిత అధికారులను ఆదేశించారు. కార్యక్రమంలో అడిషనల్ డిసిపి అడ్మిన్ శ్రీనివాస్ రెడ్డి, పోలీసు అధికారుల సంఘం అధ్యక్షుడు భద్రారెడ్డి, మృతుల కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

## బైకును ఢీకొన్న టూరిస్ట్ బస్సు..వ్యక్తి అక్కడిక్కడే మృతి

హైదరాబాద్,డిసెంబర్8అక్షరం న్యూస్

నగరంలోని బాలానగర్ పోలీస్ స్టేషన్ పరిధిలో గల నర్సాపూర్ చౌరస్తా వద్ద రోడ్డు ప్రమాదం జరిగింది. ఈ ప్రమాదంలో బైక్ పై వస్తున్న మహమ్మద్ సలీమ్ అనే వ్యక్తిని ప్రైవేట్ ట్రావెల్స్ బస్సు ఢీకొంది. దీంతో మహమ్మద్ సలీమ్ అక్కడికక్కడే మృతి చెందాడు. రాఘవేంద్ర వైన్స్ పక్కన గల్లీ నుంచి రోడ్డు పైకి ఆ వ్యక్తి బైక్‌పై వస్తుండగా ఒక్కసారిగా మార్నింగ్ ట్రావెల్స్ కి చెందిన బస్సు ఢీ కొట్టింది. పోలీసులు సమాచారం అందుకుని సంఘటన స్థలానికి చేరుకున్నారు. పరిసరా ప్రాంతాలను పరిశీలించి ప్రమాదానికి కారణమైన బస్సు డ్రైవర్‌పై పోలీసులు కేసు నమోదు చేశారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం స్థానిక ఆస్పత్రికి పోలీసులు తరలించారు. కుటుంబ సభ్యులకు పోలీసులు సమాచారం అందించారు.

## మిజోరంలో కొత్త ప్రభుత్వం ఏర్పాటు

**•సిఎంగా లాల్‌దుహోమా ప్రమాణ స్వీకారం**

ఐజ్వాల్,డిసెంబర్8(అక్షరం న్యూస్

మిజోరం కొత్త ముఖ్యమంత్రిగా జోరం పీపుల్స్ మూవ్‌మెంట్ నేత 73 ఏళ్ల లాల్‌దుహోమా శుక్రవారంనాడు ప్రమాణ స్వీకారం చేశారు. ఆయనతో పాటు పలువురు జడ్‌పీఎం నేతలు మంత్రులుగా ప్రమాణం చేశారు. ఐజ్వాల్‌లోని రాజ్‌భవన్‌లో జరిగిన కార్యాక్రమంలో వీరిచేత గవర్నర్ హరిబాబు కంభంపాటి ప్రమాణస్వీకారం చేయించారు. మిజోరంలో ఎంఎన్, కాంగ్రెస్సేతర ప్రభుత్వం కొలువుదీరడం ఇదే మొదటిసారి. జడ్‌పీఎం నుంచి నలుగురు సహాయక మంత్రులుగా, ఏడుగురు క్యాబినెట్ మంత్రులుగా శుక్రవారం ప్రమాణ స్వీకారం చేశారు. ముఖ్యమంత్రి లాల్‌దుహోమా ఆర్థిక, ప్రణాళికలు, పథకాల అమలు, విజిలెన్స్, జనరల్ అడ్మినిస్ట్రేషన్, పొలిటికల్ అండ్ కాబినెట్, లా అండ్ జ్యుడిషియల్ శాఖలను తనవద్ద ఉంచుకున్నారు. మంత్రి కె.సప÷-దాంగకు హోం శాఖ, పట్టణాభివృద్ధి, పోవర్టీ ఎలివేషన్, సిబ్బంది వ్యవహారాలు అడ్మినిస్ట్రేటివ్ సంస్కరణలు, డిజాస్టర్ మేనేజిమెంట్ అండ్ రిహాబిలేషన్ శాఖలను కేటాయించారు. ఇటీవల జరిగిన మిజోరం అసెంబ్లీ ఎన్నికల్లో 40 అసెంబ్లీ స్థానాలకు గాను 27 స్థానాలకు జడ్‌పీఎం గెలుచుకుంది. జడ్‌పీఎం లెజిస్లేచర్ పార్టీ నేతగా లాల్‌దుహోమా మంగళవారంనాడు ఎన్నిక కాగా, కె.సప÷-దాంగ డిప్యూటీ లీడర్‌గా ఎన్నికయ్యారు. మిజోరంలో ఎంఎన్, కాంగ్రెస్సేతర ప్రభుత్వం కొలువుదీరడం ఇదే మొదటిసారి.

## మాలీవుడ్‌లో తీవ్ర విషాదం

**గుండెపోటుతో మళయాల నటి మృతి**

తిరువనంతపురం,డిసెంబర్8((అక్షరం న్యూస్

వర్ధమాన మలయాళ సినీ, టెలివిజన్ నటి లక్ష్మిక సజీవన్ శుక్రవారంనాడు యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్‌లో కన్నుమూసింది. ఆమె వయస్సు 24 సంవత్సరాలు. గుండెపోటు కారణంగా ఆమె కన్నుమూసింది. ఈ వార్త మాలీవుడ్ ఇండస్ట్రీని దిగ్భ్రాంతికి గురిచేసింది. 'కాక్క' అనే షార్ట్‌ఫిల్మ్‌లో పంచమిగా నటించిన లక్ష్మిక మంచి పేరు తెచ్చుకుంది. పంచవర్ణతతా, సౌదీ వెల్లక్కా, పూజయమ్మ, ఉయారే, ఒరు కుట్టనాథక్ బ్లాగ్, నిత్యహరిత నాయగన్, దుల్మర్ సల్మాన్ వంటి చిత్రాల్లో ఆమె నటించింది. లక్ష్మిక చివరిసారిగా నవంబర్ 2న ఇన్‌స్టాగ్రామ్‌లో పెట్టిన ఒక పోస్ట్ ఇప్పుడు వైరల్ అవుతోంది. సూర్యుడు అస్తమిస్తున్నప్పటి ఒక అందమైన ఫోటోను ఆమె షేర్ చేశారు. 'హోప్. లైట్ డిస్పుయిట్ ఆల్ ఆఫ్ ది డార్క్‌నెస్' అంటూ ఆమె చేసిన పోస్ట్‌కు ఆమె అభిమానుల నుంచి ఇప్పుడు స్పందనలు వెల్లువెత్తుతున్నాయి. ఇటీవల కాలంలో నలుగురు మలయాళ నటీమణులు మరణించడం, వీరిలో ముగ్గురు ఆత్మహత్య చేసుకోవడం సంచలనమైన తరుణంలో చిన్న వయస్సులోనే లక్ష్మిక గుండెపోటుతో మరణించిందన్న వార్త మాలీవుడ్‌ను మరోసారి దుఃఖ సాగరంలో ముంచేసింది.

# లూటీ చేసిన ప్రతిపైసా కక్కిస్తా

**•ఇది మోడీ గ్యారెంటీ అంటూ ట్వీట్**

**•ఎక్స్ వేదికగా మోడీ ఘాటు వ్యాఖ్యలు**

న్యూఢిల్లీ,డిసెంబర్8అక్షరం న్యూస్

ప్రజల నుంచి లూటీ చేసిన ప్రతి పైసాను వెనక్కి రప్పిస్తామని, ఇది మోదీ గ్యారెంటీ అని 'ఎక్స్' వేదికపై మోదీ శుక్రవారంనాడు ఘాటు వ్యాఖ్యలు చేశారు. ప్రతిపక్షాలపై ప్రధానంగా కాంగ్రెస్ పార్టీపై ఆయన తన ట్వీట్‌లో వ్యంగ్యాస్త్రాలు సంధించారు. జార్ఖండ్ కాంగ్రెస్ ఎంపీ ధీరజ్ ప్రసాద్ సాహుతో సంబంధం ఉన్న ఒక వ్యాపార సంస్థకు చెందిన వేర్వేరు ప్రదేశాల నుంచి కోట్లాది రూపాయల నగదు ఐటీ దాడుల్లో పట్టుబడింది. ఈ కథనాన్ని తన పోస్ట్‌కు మోదీ జత చేశారు. ఈ కరెన్సీ నోట్ల గుట్టలను దేశప్రజలంతా చూసిన తర్వాత ఆ పార్టీ నాయకుల నిజాయితీ, చెప్పే ఉపన్యాసాలు వినాలని, ప్రజల నుంచి లూటీ చేసిన ప్రతి పైసాను వాపలు చేయాల్సిందేనని, ఇది మోదీ గ్యారెంటీ అంటూ పలు ఇమోజీలతో మోదీ హెచ్చరించారు. బీరువాల నిండా నోట్ల కట్టలున్న ఒక కథనం కూడా ట్వీట్‌కు ఆయన జోడించారు. ఒడిశా, జార్ఖండ్‌లలో ఐటీ శాఖ గురువారం జరిపిన పలు దాడుల్లో వివిధ మద్యం తయారీ సంస్థలకు చెందిన రూ.300 కోట్లు పట్టుబడ్డాయి. పన్ను ఎగవేత ఆరోపణలపై బుధవారం నుంచి సుమారు అర డజనుకు పైగా సంస్థల్లో ఈ దాడులు కొనసాగుతున్నాయి. కేవలం ఒడిశాలోని బౌద్ధ్, రాయడిహ్, సంబల్‌పూర్, బాలంగీర్ జిల్లాల్లోని బీడీపీఎల్ పర్మిసెస్, జార్ఖాండ్‌లోని రాంచీ, లోహర్‌డగ జిల్లాల్లో రూ.150 కోట్లు పట్టుబడినట్టు అధికారులు చెబుతున్నారు. బీడీపీఎఎల్ యజామానులతో సన్నిహత సంబంధాలు ఉన్నాయన్న కారణంగా కాంగ్రెస్ ఎంపీ ధీరజ్ సాహు ఇంటిపై కూడా అధికారులు దాడులు జరిపినట్టు సమాచారం. దాడులు జరిగిన కంపెనీలతో బీజపీ నేత జోగేష్ సిన్హాకు సంబంధాలున్నట్టు బీజేపీ ఎమ్మెల్యే సుందర్‌గఢ్ కుసుమ్ టెటే ఆరోపించారు. అయితే ఆ ఆరోపణలను సిన్హా తోసిపుచ్చారు. డిస్టలరీ యజమానులతో తనకు ఫ్యామిలీ పరమైన సంబంధాలు మాత్రమే ఉన్నాయని చెప్పారు. కాగా, ఇటీవల మూడు రాష్ట్రాల అసెంబ్లీ ఎన్నికల్లో బీజేపీ విజయం సాధించడం, లోక్‌సభ ఎన్నికలు సమీపిస్తున్న తరుణంలో 'ఎక్స్' వేదకగా మోదీ తన యుద్దాన్ని ఉధృతం చేస్తున్నారు. ప్రతిపక్షాల విచ్ఛినకర కుట్రలను తిప్పికొట్టారంటూ ఎన్నికల ఫలితాల అనంతరం మోదీ ట్వీట్ చేశారు.

# కీలక వడ్డీరేట్లు యథాతథం

- మానిటరీ పాలసీ కమిటీ నిర్ణయం
- ధరల సూచీ ఆధారిత ద్రవ్యోల్బణం 5.40 శాతం
- వివరాలు వెల్లడించిన శక్తికాంత్ దాస్





**ముంబై, డిసెంబర్8** అక్షరం న్యూస్

రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా కీలక వడ్డీ రేట్లను యథాతథంగా ఉంచింది. శుక్రవారం జరిగిన మానిటరీ పాలసీ కమిటీ సమావేశంలో రేపో రేటుని యథాతథంగా ఉంచుతున్నట్లు ఆర్‌బిఐ గవర్నర్ శక్తికాంత దాస్ వెల్లడించారు. అయితే ఆర్‌బీఐ పాలసీ రేట్లలో ఎలాంటి మార్పు చేయకుండా స్థిరంగా ఉంచడం ఇది వరుసగా ఐదోసారి కావడం గమనార్హం. పెరుగుతున్న ద్రవ్యోల్బణాన్ని కట్టడి చేసేందుకు ఈ నిర్ణయం తీసుకున్నట్లు ఆర్బీఐ గవర్నర్ చెబుతున్నారు. అందుకే కీలక వడ్డీ రేట్లను 6.5 శాతం దగ్గరే ఉంచాలన్న ప్రతిపాదనకు మానిటరీ పాలసీ కమిటీ ఏక గ్రీవంగా అంగీకారం తెలిపిందని చెప్పారు. స్టాండింగ్ డిపాజిట్ ఫెసిలిటీ రేటును 6.25 శాతం వద్ద, మార్జినల్ స్టాండింగ్ ఫెసిలిటీ రేటు, బ్యాంకు రేటును 6.75 శాతం వద్ద యథాతథంగా కొనసాగిస్తున్నట్లు శక్తికాంత దాస్ తెలిపారు. ప్రపంచ ఆర్థిక వ్యవస్థ సాధారణ స్థితికి చేరుకోవడానికి సమయం పట్టనుంది. ఓ వైపు అప్పులు పెరగడం, మరోవైపు భౌగోళిక ఉద్రిక్తతల కారణంగా అంతర్జాతీయ ఆర్థిక వ్యవస్థ కాస్త బలహీనంగా ఉన్నట్లు తెలుస్తున్నది. 2023-24 ఆర్థిక సంవత్సరానికి (ఈజ24) సంబంధించి రిజర్వ్ బ్యాంక్ ద్రవ్య విధాన కమిటీ (ఖీఃఎ ఓఖఅ ఓ॥బితినిణ) ఐదో సమావేశంలో కీలక నిర్ణయాలు వెలువడ్డాయి. ఆర్‌బీఐ తన రెపో రేటులోఎలాంటి మార్పు చేయలేదు. 6.50 శాతం వద్దే కొనసాగించింది. రెపో రేటులో మార్పు ఉండదన్న విషయాన్ని మొదటి నుంచి ఊహిస్తున్నదే కాబట్టి, ఈ నిర్ణయం మార్కెట్‌ను ఆశ్చర్యపరచలేదు. అయితే, రెపో రేటును స్థిరంగా ఉంచితే బ్యాంక్ వడ్డీ రేట్లు పెరిగే ఛాన్స్ ఉండదు. కాబట్టి, రుణం తీసుకున్న/తీసుకోబోయే ప్రజల మీద అదనపు ఇఓఎ భారం పడదు. వడ్డీ రేట్లు తగ్గుతాయి, ఇఓఎల మొత్తం తగ్గుతుందని ఆశ పడినవారికి ఇది పెద్ద ఎదురు దెబ్బ. రెపో రేటును ప్రకటిస్తూనే, ఈజ24లో ద్రవ్యోల్బణం అంచనాలను కూడా ఆర్‌బీఐ గవర్నర్ శక్తికాంత దాస్ వెల్లడించారు. మొత్తం 2023-24 ఆర్థిక సంవత్సరంలో వినియోగదారు ధరల సూచీ ఆధారిత ద్రవ్యోల్బణం 5.40 శాతంగా ఉంటుందని అంచనా వేశారు. అంతకు ముందు, ఈ ఏడాది ఆగస్టులో,ఆర్‌బిఐ తన ద్రవ్యోల్బణ రేటు అంచనాను 5.1 శాతం నుంచి 5.40 శాతానికి పెంచింది. తాజా, కూడా అదే అంచనాను కొనసాగించింది. ఇంత పెద్ద విషయాన్ని ఆర్‌బీఐ గవర్నర్ చాలా కూల్‌గా చెప్పారు. రిజర్వ్ బ్యాంక్ ద్రవ్య విధానాల్లో మార్పుల ప్రభావం మొత్తం ద్రవ్యోల్బణం గణాంకాలపై స్పష్టంగా కనిపిస్తోందని, అయితే ఆహార ద్రవ్యోల్బణం పెరుగుదలకు సరఫరా గొలుసు వంటి చాలా ఇతర కారణాలు ఉన్నాయని దాస్ చెప్పారు. ఆహార పదార్థాల ధరల పెరుగుదల ప్రభావం నవంబర్ నెల ద్రవ్యోల్బణంలో స్పష్టంగా కనిపిస్తుంది. బహుశా డిసెంబర్ నంబర్‌లోనూ ఆ ప్రభావం గట్టిగానే ఉండవచ్చు. 2024 ఆర్థిక సంవత్సరం మూడో త్రైమాసికంలో (2023 అక్టోబర్-డిసెంబర్ కాలం) ద్రవ్యోల్బణం రేటు 5.6 శాతంగా, నాలుగో త్రైమాసికంలో (2024 జనవరి-మార్చి కాలం) 5.20 శాతంగా సెంట్రల్ బ్యాంక్ అంచనా వేసింది. వచ్చే ఆర్థిక సంవత్సరంలో (ఈజ25), ద్రవ్యోల్బణం మొదటి త్రైమాసికంలో 5.20 శాతం, రెండో త్రైమాసికంలో 4 శాతం, మూడో త్రైమాసికంలో 4.70 శాతంగా ఉంటుందని ఆర్‌బీఐ లెక్కగట్టింది.

# విద్యుత్ శాఖ బకాయిలు రూ. 85 వేల కోట్లు

- సిఎం సమీక్షలో అధికారుల వెల్లడి
- పిలిచినా హాజరుకాని ప్రభాకర్ రావు
- తనను ఎవరూ పిలవలేదన్న సిఎండి

**హైదరాబాద్, డిసెంబర్8** అక్షరం న్యూస్

వినడానికి ఆశ్చర్యంగా ఉన్నా..ధనిక రాష్ట్రంలో విద్యుత్ శాఖ బకాయిలు 85 కోట్లు ఉన్నట్లు తేలింది. విద్యుత్ శాఖపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రత్యేక సమీక్షలో అధికారులు ఈ విషయం వెల్లడించారు. సచివాలయంలో జరుగుతున్న ఈ సమావేశానికి సీఎండీ ప్రభాకర్ రావు గైర్హాజరయ్యారు. ఈనెల 3న ట్రాన్స్‌కో, జెన్‌కో సీఎండీ పదవికి ప్రభాకర్ రావు రాజీనామా చేశారు. రాజీనామా చేసినా రివ్యూకు హాజరుకావాలని సీఎం రేవంత్ ఆదేశించారు. స్వయంగా సీఎం రేవంత్ ఆహ్వానించినప్పటికీ సీఎండీ ప్రభాకర్‌రావు సమావేశానికి హాజరుకాని పరిస్థితి ఏర్పడింది. విద్యుత్ శాఖ అంశంలో గురువారం సీఎం సీరియస్ అయిన విషయం తెలిసిందే. విద్యుత్ శాఖలో రూ.85 వేల కోట్ల నష్టం వచ్చిందని అధికారులు చెప్పారు. సీఎండీ ప్రభాకర రావును సమీక్షకు రప్పించాలని అధికారులకు సీఎం ఆదేశాలు జారీ చేశారు. అయినప్పటికీ శుక్రవరాం జరుగుతున్న విద్యుత్ శాఖ ప్రత్యేక సమీక్షకు సీఎండీ ప్రభాకర్ రావు గైర్హాజరవడం చర్చనీయాంశంగా మారింది. అయితే విద్యుత్ శాఖపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సచివాలయంలో నిర్వహించిన సమీక్ష సమావేశానికి హాజరు కావాలంటూ తనను ఎవరూ పిలవలేదని ట్రాన్స్ కో, జెన్కో సిఎండీ దేవులపల్లి ప్రభాకరరావు స్పష్టం చేశారు. తనకు ఎలాంటి సమాచారం లేదన్నారు. కరెంటు లెక్కల్లో అవకతవకలు జరిగాయనీ, అవి తేలేవరకూ సిఎండీ దేవులపల్లి రాజీనామాను ఆమోదించవద్దనీ ముఖ్యమంత్రి ఆదేశించినట్లుగా వార్తలు వచ్చాయి. అలాగే విద్యుత్ శాఖపై జరిగే సమీక్షా సమావేశానికి ఆయనను పిలవాలని సిఎం అధికారులను ఆదేశించారని కూడా తెలిసింది. అయితే తనకు ఎలాంటి సమాచారం లేదని, ముఖ్యమంత్రి పిలిస్తే వెళ్లకుండా ఎందుకుంటానని దేవులపల్లి అన్నారు.

# నేడు బిఆర్ఎస్ ఎల్పి భేటీ

**కెసిఆర్‌నే లీడర్‌గా ఎన్నుకునే ఛాన్స్**

**హైదరాబాద్, డిసెంబర్8** అక్షరం న్యూస్

తెలంగాణ అసెంబ్లీ సమావేశాలు ప్రారంభం కానున్నా నేపథ్యంలో బిఆ÷-ఎస్ ఎల్పీ సమావేశం కానుంది. శనివారం ఉదయం 9 గంటలకు బీఆర్ఎస్ ఎల్పీ భేటీ జరగనుంది. తెలంగాణ భవన్‌లో జరగనున్న ఈ భేటీకి బీఆర్ఎస్ ఎమ్మెల్యేల ఒదరూ హాజరు కానున్నారు. తాజాగా జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీ 39 స్థానాలను గెలుపొందిన సంగతి తెలిసిందే. పార్టీ వర్కింగ్ ప్రసిడెంట్ కెటిఆర్ అధ్యక్షతన భేటీ జరుగనుంది. బీఆర్ఎస్ శాసన సభా పక్ష నేతగా కేసీఆర్‌నే ఎన్నికో వచ్చిని తెలుస్తోంది. వనున్నారు. సమావేశంలోనే పార్టీ శాసన సభా పక్ష నేతగా కేసీఆర్ ను ఎమ్మెల్యేలు ఎన్నుకోనున్నారు. అసెంబ్లీలో ను కేసీఆర్ ప్రతిపక్ష నేతగా వ్యవహరించనున్నట్లు పార్టీ వర్గాల సమాచారం. మొదట కేసీఆర్ ఎల్పీ లీడర్ గా ఉండటం లేదన్న వార్తలు వచ్చాయి. కేటీఆర్ , హరీశ్ రావు లేదా కడియం శ్రీహరి ఎల్పీ లీడర్ గా ఎన్నికవు తారని, అసెంబ్లీలో పార్టీని నడిపిస్తారని వార్తలు వచ్చాయి. కాని అసెంబ్లీలో అధికార పార్టీని దీటుగా అడ్డుకునేందుకు కేసీఆరే బరిలోకి దిగుతారని పార్టీ వర్గాలు చెబుతున్నాయి. కేసీఆరే బీఆర్ఎస్ఎల్పీ నేతగా ఉండాలనుకుం టున్నట్లు ఎమ్మెల్యేలు కోరు కుంటున్నారు. ఆయన హాజరు కాలేని పరిస్థితుల్లో ఉన్నప్పటికీ కేసీఆర్ నే తమ నేతగా ఎంపిక చేసుకోవాలని ఎమ్మెల్యేలు నిర్ణయించుకున్నారని ఆ పార్టీ వర్గాలు చెబుతు న్నాయి. కాంగ్రెస్ ప్రభుత్వంపై పోరాటానికి కేసీఆర్ నేతృత్వంలోనే ముందుకెళ్లాలని అనుకుంటున్నారు. రెండు నెలల వరకూ.. అసెంబ్లీలో సమావేశాలు జరిగితే.. ఉపనేతలుగా ఎన్నికయ్యే వారు బాధ్యతలు నిర్వహిస్తారు. అధికారికంగా ప్రతిపక్ష నేతగా మాత్రం కేసీఆరే ఉంటారు. అలాగే కేసీఆర్ ఇక పార్లమెంట్ ఎన్నికలపై దృష్టి పెట్టాలని అనుకున్నారని.. కేటీఆర్ కు ప్రతిపక్ష నేతగా బాధ్యతలు ఇవ్వాలనుకుం టున్నారని రెండు రోజులుగా విస్తృతంగా చర్చ జరుగుతోంది. కానీ కాంగ్రెస్ పార్టీ ప్రతీకార రాజకీయాలకు పాల్పడే అవకాశం ఉందని భావిస్తున్నారు. అందుకే ప్రతిపక్ష హోదాలో కేసీఆర్ ఉండటమే మంచిదన్న వాదనను కొంతమంది సీనియర్ నేతలు వినిపించినట్లుగా చెబుతున్నారు. కేసీఆర్ కూడా.. పార్లమెంట్ ఎన్నికల తర్వాత ఎలాగూ.. జాతీయ రాజకీయాలకు వెళ్లాలని నిర్ణయించుకున్నందున... అప్పుడే ఎమ్మెల్యే పదవికి.. ప్రతిపక్ష నత పదవికి కూడా రాజీనామా చేయవచ్చునని.. ఇప్పటికైతే తానే ఉండటం మంచిదని ఆయన నిర్ణయానికి వచ్చారని అంటున్నారు.

# ముఖ్యమంత్రుల ఎంపికపై ఇంకా వీడని ఉత్కంఠ

న్యూఢిల్లీ,డిసెంబర్8(అక్షరంన్యూస్ :

ఐదు రాష్ట్రాల అసెంబ్లీ ఎన్నికల్లో మధ్యప్రదేశ్, రాజస్థాన్, ఛత్తీస్‌గఢ్ రాష్ట్రాల్లో బీజేపీ విజయం సాధించింది. అయితే ఎన్నికల ఫలితాలు వెలువడి ఐదు రోజులైనా ఆ మూడు రాష్ట్రాల్లో ఇంకా ముఖ్యమంత్రులను ఎంపిక చేయలేదు. ఆయా రాష్ట్రాల కొత్త ముఖ్యమంత్రుల పేర్లు ఇప్పటికీ ఖరారు కాలేదు. ఈ క్రమంలో ఆ మూడు రాష్ట్రాల్లో సీఎంల ఎంపిక కోసం బీజేపీ తొమ్మిది మంది పరిశీలకులను నియమించింది. ఒక్కో కమిటీలో ముగ్గురు పరిశీలకుల చొప్పున మూడు రాష్ట్రాలకు మూడు కమిటీలను ఏర్పాటు చేసింది. ఈ కమిటీల్లో ముగ్గురు కేంద్రమంత్రులు కూడా ఉన్నారు. రాజస్థాన్ సీఎం ఎంపిక కోసం ఏర్పాటైన కమిటీలో కేంద్ర రక్షణమంత్రి రాజ్‌నాథ్ సింగ్, నేషనల్ జనరల్ సెక్రెటరీ వినోద్ తావ్డే, రాజ్యసభ ఎంపీ సరోజ్ పాండే సభ్యులుగా ఉన్నారు. మధ్యప్రదేశ్ సీఎం ఎంపిక కోసం ఏర్పాటు చేసిన కమిటీలో హర్యానా సీఎం మనోహర్‌లాల్ ఖట్టర్, పార్టీ సీనియర్ నేతలు డాక్టర్ కే లక్ష్మణ్, ఆశా లక్డా పరిశీలకులుగా ఉన్నారు. కేంద్ర వ్యవసాయ, గిరిజన వ్యవహారాల శాఖ మంత్రి అర్జున్ ముండా, షిప్పింగ్ మంత్రి సర్బానంద సోనోవాల్, నేషనల్ జనరల్ సెక్రెటరీ దుష్యంత్ కుమార్ గౌతమ్ ఛత్తీస్‌గఢ్ సీఎం ఎంపిక కోసం ఏర్పాటు చేసిన పరిశీలకుల కమిటీలో సభ్యులుగా ఉన్నారు. ఈ మూడు కమిటీల్లో ఏ రాష్ట్రానికి సంబంధించిన కమిటీ పరిశీలకులు ఆ రాష్ట్రంలో ముఖ్యమంత్రి ఎంపిక కోసం కసరత్తు చేస్తున్నారు. ఆయా రాష్ట్రాల్లో ఎమ్మెల్యేల అభిప్రాయాలను తెలుసుకుంటున్నారు. ఎమ్మెల్యేల అభిప్రాయాల ఆధారంగా సీఎం అభ్యర్థులను ఖరారు చేస్తారు. ఈ కమిటీలు ఎంపిక చేసిన అభ్యర్థుల పేర్లను బీజేపీ జాతీయ నాయకత్వం కూడా పరిశీలించి ఫైనల్ చేస్తుంది.

# విచారణ పేరుతో ఎక్కువ కాలంలో జైలులో ఉంచడం సరికాదు : సుప్రీంకోర్టు



న్యూఢిల్లీ,డిసెంబర్8అక్షరంన్యూస్ :

లిక్కర్ పాలసీ కేసులో దర్యాప్తు సంస్థల సుదీర్ఘ విచారణ తీరుపై సుప్రీంకోర్టు ధర్మాసనం శుక్రవారంనాడు అసంతృప్తి వ్యక్తం చేసింది. విచారణ పేరుతో సుదీర్ఘ కాలం ఎవరినీ కటకటాల వెనుక ఉంచడం సరికాదని స్పష్టం చేసింది. ఢిల్లీ లిక్కర్ పాలసీ కుంభకోణంపై విచారణ సందర్భంగా అత్యున్నత న్యాయస్థానం ఈ వ్యాఖ్యలు చేసింది. పేరనోడ్ రికార్డ్ ఇండియా సీనియర్ ఎగ్జిక్యూటివ్ బినయ్ బాబుకు సుప్రీంకోర్టు బెయిల్ మంజూరు చేసింది. "విచారణకు ముందు ఎక్కువకాలం ఎవరినీ మీరు జైలులో ఉంచరాదు. ఇది సరికాదు. ఇలా ఎందుకు జరుగుతోందో మాకు తెలియడం లేదు. సీబీఐ, ఈడీ చేస్తున్న ఆరోపణలు పరస్పర విరుద్ధంగా ఉంటున్నాయి" అని జస్టిస్ సంజీవ్ ఖన్నా అభిప్రాయపడ్డారు. బినయ్ బాబు ఇప్పటికే 13 నెలలు జైలులో ఉన్నారని జస్టిస్ ఎస్వీఎన్ భట్‌తో కూడిన డివిజన్ బెంచ్ పేర్కొంది. ఢిల్లీ లిక్కర్ పాలసీ కుంభకోణం కేసులో పలువురిని అరెస్టు చేయడం బీజేపీ, విపక్షాల మధ్య రాజకీయ వివాదం సృష్టించింది. ముఖ్యంగా ఢిల్లీలో అధికారంలో ఉన్న ఆమ్ ఆద్మీ పార్టీ ఈ అరెస్టులను తీవ్ర స్థాయిలో తప్పుపట్టింది. ఢిల్లీ మాజీ ఉప ముఖ్యమంత్రి మనీష్ సిసోడియాతో సహా ఇద్దరు సీనియర్ ఆప్ నేతలను ఈ కేసులో అరెస్టు చేశారు. సిసోడియా గత ఫిబ్రవరి నుంచి జైలులోనే ఉండగా, రాజ్యసభ ఎంపీ సంజయ్ సింగ్ అక్టోబర్ నుంచి జైలులో ఉన్నారు. గత అక్టోబర్‌లో మనీష్ సిసోడియాకు బెయిల్ ఇచ్చేందుకు సుప్రీంకోర్టు నిరాకరించింది. అయితే ఈ ఉత్తర్వును పునఃసమీక్షించాలని కోరుతూ సిసోడియా గతవారం సుప్రీంకోర్టును ఆశ్రయించారు. గత ఫిబ్రవరి 26న సిసోడియాను సీబీఐ అరెస్టు చేసింది. తీహార్ జైలులో ఈడీ సుదీర్ఘ విచారణ జరిపి రెండు వారాల తర్వాత మార్చి 9న ఆయనను అరెస్టు చేసింది. ఢిల్లీ ప్రభుత్వం 2021 నవంబర్ 17న సవరించిన లిక్కర్ ఎక్సైజ్ పాలసీని అమల్లోకి తెచ్చింది. అయితే అవినీతి ఆరోపణలు రావడంతో ఏడాది లోపే లిక్కర్ పాలసీ అమలును రద్దు చేసింది. హోల్‌సేలర్ల మార్జిన్ లాభం అసాధారణ రీతిలో 5 నుంచి 12 శాతం పెంచేసినట్టు దర్యాప్తు సంస్థల అభియోగంగా ఉంది.

# టీఎంసీ ఎంపీ మహువా మొయిత్రాపై బహిష్కరణ వేటు



న్యూఢిల్లీ,డిసెంబర్8(అక్షరంన్యూస్ :

డబ్బులు తీసుకుని ప్రశ్నలు అడిగారనే ఆరోపణలను ఎదుర్కొంటున్న టీఎంసీ ఎంపీ మహువా మొయిత్రా పై బహిష్కరణ వేటు పడింది. పార్లమెంటు నైతిక విలువల కమిటీ ఇచ్చిన నివేదికను లోక్‌సభ ఆమోదించింది. ఆమెను లోక్‌సభ నుంచి బహిష్కరించాలంటూ 500 పేజీల నివేదకలో ఎథిక్స్ కమిటీ సిఫారసు చేసింది. దీనిపై చర్చ జరిపిన అనంతరం ఓటింగ్ నిర్వహించారు. నివేదికను లోక్‌సభ ఆమోదించడంతో ఆమెను లోక్‌సభ నుంచి బహిష్కరిస్తున్నట్టు స్పీకర్ ఓం బిర్లా ప్రకటించారు.నివేదికపై చర్చ సందర్భంగా కాంగ్రెస్ నేతలు అధీర్ రంజన్ చౌదరి, మనీష్ తివారీ తదితరులు మహువా మొయిత్రీని మాట్లాడేందుకు అవకాశం ఇవ్వాలని స్పీకర్‌కు విజ్ఞప్తి చేశారు. అయితే అందుకు స్పీకర్ నిరాకరించారు. లోక్‌సభ నుంచి తనను బహిష్కరించడంపై మహువా మొయిత్రా పార్లమెంటు వెలుపల నిప్పులు చెరిగారు. బహిష్కరించే హక్కు ఎథిక్స్ కమిటీకి లేదని అన్నారు. ఇది మీ (బీజేపీ) ముగింపునకు ఆరంభం అంటూ ఘాటుగా విమర్శించారు.

లోక్‌సభ నుంచి బహిష్కరించాలంటూ పార్లమెంటు ఎథిక్స్ కమిటీ సిఫారసు చేయడం, నివేదికను లోక్‌సభలో శుక్రవారంనాడు ప్రవేశపెట్టడంపై ఆమె ఘాటుగా స్పందించారు. "ఇక మహాభారత యుద్ధాన్ని చూస్తారు" అంటూ వ్యాఖ్యానించారు. నివేదికపై మహువా మొయిత్రా పార్లమెంటు వద్ద మీడియాతో మాట్లాడుతూ.."దుర్గా మాత వచ్చింది. ఇక చూసుకుందాం. వినాశనం సంభవించినప్పుడు మొదట కనుమరుగయ్యేది వివేకమే, వస్త్రాపహరణను వాళ్లు మొదలుపెట్టారు. ఇక మహాభారత యుద్ధాన్ని చూస్తారు" అంటూ బీజేపీ సర్కార్‌పై ఘాటు విమర్శలు చేశారు. లోకసభలో 500 పేజీలతో కూడిన నివేదికను బీజేపీ ఎంపీ, ఎథిక్స్ కమిటీ చైర్మన్ విజయ్ సోన్కర్ టీఎంసీ ఎంపీల ఆందోళనల మధ్య శుక్రవారం ఉదయం ప్రవేశపెట్టారు. ఎథిక్స్ కమిటీ నివేదక కాపీ తమకు ఇవ్వాలని, ఓటింగ్‌కు ముందు చర్చ జరిపాలని, టీఎంసీ మొయిత్రీ తన వాదన వినిపించేందుకు అవకాశం ఇవ్వాలని స్పీకర్‌ను టీఎంసీ ఎంపీలు కోరారు. కాగా, సభలో మహువా మొయిత్రా మాట్లాడేందుకు లోక్‌సభ స్పీకర్ ఓం బిర్లా అనుమతి నిరాకరించారు. 2005లో స్పీకర్ సోమనాథ్ ఛటర్జీ తీసుకున్న నిర్ణయాన్ని ఆయన ఈ సందర్భంగా ప్రస్తావించారు. డబ్బులు తీసుకుని ప్రశ్నలు అడిగారనే ఆరోపణలను ఎదుర్కొన్న 10 మంది ఎంపీలను సభలో మాట్లాడేందుకు అప్పటి స్పీకర్ సోమ్‌నాథ్ ఛటర్జీ అనుమతి నిరాకరించారని అన్నారు. నాటి స్పీకర్లు పాటించిన సంప్రదాయాన్నే తాను అనుసరిస్తున్నట్టు ఓం బిర్లా చెప్పారు.

# దోషులపై కఠిన చర్యలు తీసుకోవాలి

**సిపికి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్‌రెడ్డి ఫిర్యాదు**



హైదరాబాద్,డిసెంబర్8(అక్షరంన్యూస్ :

బెదిరింపు కాల్స్‌పై విచారణ చేపట్టి, దోషులను గుర్తించి, వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని మల్కాజిగిరి శాసన సభ్యులు మర్రి రాజశేఖర్‌రెడ్డి డిమాండ్ చేశారు. శుక్రవారం ఎమ్మెల్యే, బాధితులతో కలిసి రాచకొండ సీపీ డిఎస్ చౌహన్‌కు లిఖిత ఫిర్యాదు చేశారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ.. ఇటువంటి బెదిరింపులకు భయ పడే వారు ఎవరూ లేరని, బాధితులకు తాను అండగా ఉంటానని ఆయన స్పష్టం చేశారు. ఎవరూ ఆందోళన చెందాల్సిన అవసరం లేదన్నారు. ఇప్పటి వరకు తమ పార్టీకి చెందిన వారు 10 మందికి పైగా బెదిరింపు ఫోన్ కాల్స్ వచ్చాయని, ముఖ్యంగా బిఆర్ఎస్ కార్పొరేటర్లు, మాజీ కార్పొరేటర్లు, వారి భర్తలు, నాయకులకు బెదిరింపు కాల్స్ వచ్చాయని చెప్పారు. ఇది హేయమైమన చర్యగా ఆయన అభివర్ణించారు. నిందుతులను గుర్తించి కఠిన చర్యలు తీసుకోవాలని తాము సీపీని కోరినట్లు ఎమ్మెల్యే తెలిపారు. మల్కాజిగిరిలో రాజకీయ కక్షలు ఎగసిపడు తున్నాయి. ముఖ్యంగా బిఆర్ఎస్ కార్పొరేటర్లుకు, నాయకులకు వచ్చే బెదిరింపు ఫోన్ కాల్స్ నియోజకవర్గంలో కలం కలం రేపుతున్నాయి. వివరాలిలా ఉన్నాయి. ఇటీవల జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో మల్కాజిగిరి నియోజకవర్గంలో ప్రధాన పార్టీలైన బిఆర్ఎస్, కాంగ్రెస్, బిజెపి అభ్యర్థుల నడుమ పోటీ తీవ్రంగా జరిగింది. ఎవరికి వారు తామే గెలుస్తామంటూ విశ్వాసం వ్యక్తం చేశారు. కాని, ఎన్నికల ఫలితాలు కొందరికి భిన్నంగా వచ్చాయి. ఈ ఎన్నికల్లో మల్కాజిగిరి బిఆర్ఎస్ అభ్యర్థి మర్రి రాజశేఖర్‌రెడ్డి 49,479 ఓట్ల భారీ మెజారిటీతో ఘన విజయం సాధించారు. రాష్ట్రంలో కాంగ్రెస్ మెజారిటీ సీట్లు దక్కించుకోగా నగర, శివారులలో మాత్రం బిఆర్ఎస్ విజయ ఢంకా మోగించింది. కాని, గత కొద్ది రోజులుగా బిఆర్ఎస్ ప్రజాప్రతినిధులకు, ముఖ్య నాయకులకు బెదిరింపు కాల్స్ అధికంగా వస్తుండటంతో మల్కాజిగిరిలో రాజకీయ మంటలు రేపుతోంది. మా అన్ననే ఓడిస్తారా..రా.. మీ అంతు చూస్తాం అంటూ కార్పొరేటర్లకు , మాజీ కార్పొరేటర్లుకు, నాయకులు ఎన్నికల ఫలితాల అనంతరం ఫోన్‌లు వస్తున్నాయి. గౌతంనగర్ డివిజన్ కార్పొరేటర్ మేకల సునితయాదవ్ భర్త మేకల రాముయాదవ్, నేరేడ్‌మెట్ కార్పొరేటర్ కొత్తపల్లి మీనా భర్త ఉపేందర్‌రెడ్డి, అల్వాల్ కార్పొరేటర్ శాంతి భర్త శ్రీనివాస్‌రెడ్డి , జవహర్‌నగర్ కార్పొరేటర్ ఏకె మురుగేష్, మౌలాలి డివిజన్ మాజీ కార్పొరేటర్ ముంతాజ్ ఫాతిమా భర్త అమీనుద్దీన్, మల్కాజిగిరి డివిజన్ మాజీ కార్పొరేటర్ ఎన్.జగదీష్‌గౌడ్‌లకు వరుసగా గత మూడు రోజుల నుండి బెదిరింపు కాల్స్ వచ్చాయి.

ఇందులో విచిత్రం ఏమిటంటే ఈ కాల్స్ అన్నీ, మల్కాజిగిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్‌రెడ్డి ఫోన్ నుండి రావడంతో ప్రజాప్రతినిధులు, నాయకులు విస్మయం వ్యక్తం చేశారు. వెంటనే స్థానిక ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్‌రెడ్డిని కలిసి ఈ విషయాన్ని ఆయన దృష్టికి తీసుకు వచ్చారు. టెక్నాలజీని ఉపయోగించి ఓడిపోయిన అభ్యర్థి అనుచరులు, ఇలా బెదిరింపు కాల్స్ చేస్తున్నారని తెలిపారు. దీనికి వెంటనే స్పందించిన ఎమ్మెల్యే, బాధితులు మేకల రాము యాదవ్, కొత్తపల్లి ఉపేందర్‌రెడ్డి, శ్రీనివాస్‌రెడ్డి, ఏకె మురుగేష్, అమీనుద్ధీన్, ఎన్.జగదీష్‌గౌడ్‌లతో కలిసి శుక్రవారం రాచకొండ పోలీసు కమిషనర్ డిఎస్ చౌహన్‌కు ఫిర్యాదు చేశారు.

## డిసెంబర్ 30 న జరిగే జాతీయ లోక్ అదాలత్ ను సద్వినియోగం చేసుకోండి

**• జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి జి. భానుమతి...**



భద్రాద్రి కొత్తగూడెం /కొత్తగూడెం/డిసెంబర్ 8/అక్షరంన్యూస్ :

డిసెంబర్ 30వ తారీఖున జరగనున్న జాతీయ లోక్ అదాలత్ ను కక్షిదారులు సద్వినియోగం చేసుకోవాలని జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి జి.భానుమతి శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. రాజీపడదగిన క్రిమినల్ కేసులు, సివిల్ కేసులు,చెక్ బౌన్స్, మనోవర్తి, కుటుంబ తగాదాలు, మోటరు వాహన ప్రమాద కేసులు, ఇ- పెట్టి చాలాన్, డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులు మరియు బ్యాంకు, టెలిఫోన్ ప్రిలిటిగేషన్ కేసులను రాజీమార్గం ద్వారా సామరస్యంగ పరిష్కరించుకునేందుకు లోక్ అదాలత్ చక్కని అవకాశం అని తెలిపారు. కోర్టులో పరిష్కారం కానీ పెండింగ్ కేసులను ఇరుపక్షాలు రాజీమార్గం ద్వారా పరిష్కరించుకోవడం ద్వారా డబ్బు,సమయం ఆదా మరియు ఇరువురు మనసులను గెలుచుకోవచ్చని న్యాయమూర్తి అన్నారు.

## ఉమ్మడి ఖమ్మం జిల్లా గిరిజన గురుకుల విద్యాలయాల రీజనల్ కోఆర్డినేటర్ గా టి వెంకటేశ్వర రాజు



భద్రాద్రి కొత్తగూడెం/ భద్రాచలం /డిసెంబర్ 8 /అక్షరం న్యూస్ : ములుగు జిల్లా ఏటూర్ నాగారం గిరిజన గురుకుల బాలుర జూనియర్ కళాశాలలో సీనియర్ ప్రిన్సిపాల్ గా పని చేస్తూ పదోన్నతిపై భద్రాచలం ఐ టి డి ఏ లో ఆర్ సి ఓ గా పూర్తి అదనపు బాధ్యతలు అప్పగిస్తూ ఆ విభాగం సెక్రటరీ నవీన్ నికోలస్ ఉత్తర్వులు జారీ చేసినారు. శుక్రవారం భద్రాచలం ఐటిడిఏ ప్రాజెక్ట్ అధికారి ప్రతీక్ జై ను మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందించి తన యొక్క విధులలో జాయిన్ అయినానని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏపీవో జనరల్ డేవిడ్ రాజ్ గురుకులం ప్రిన్సిపాల్ దేవదాసు గురుకులం ఆఫీస్ ఏవో నరేందర్ మరియు సిబ్బంది పాల్గొన్నారు.

## విజయవంతంగా సూపర్ స్టూడెంట్ ఎంపికలు



భద్రాద్రి కొత్తగూడెం / భద్రాచలం/ డిసెంబర్ 8 /అక్షరం న్యూస్ : గిరిజన గురుకుల విద్యా సంస్థ ప్రాంగణంలో శుక్రవారం తెలంగాణ గిరిజన గురుకుల విద్యాలయాలు ఖమ్మం, భద్రాద్రి కొత్తగూడెం జిల్లాల సూపర్ స్టూడెంట్ ఎంపికలు విజయవంతంగా నిర్వహించారు. ఐటీడీఏ ఏపీవో జనరల్, ఇన్చార్జ్ ఆర్.సి.ఓ హెచ్ డేవిడ్ రాజు ఈ పోటీలను లాంఛనంగా ప్రారంభించారు. ఈ కాంపిటీషన్లో రెండు జిల్లాల నుంచి 12 ఇన్స్టిట్యూషన్ల పాఠశాలలు,7 కళాశాలల నుంచి మొత్తం 20 మంది బాలబాలికలు పాల్గొన్నారు. ఈ ఎంపికల్లో పాఠశాల విభాగం నుంచి ఏ అశ్విన్, ప్రతిభా కళాశాల ఖమ్మం (ప్రథమ స్థానం), ఆర్ మౌనిక గిరిజన గురుకుల పాఠశాల భద్రాచలం (ద్వితీయ స్థానం), కాలేజీ విభాగం నుంచి నందిని, గిరిజన గురుకుల కళాశాల అంకంపాలెం ( ప్రథమ స్థానం ), బి. జమున,గిరిజన గురుకుల బాలికల కళాశాల భద్రాచలం (ద్వితీయ స్థానం ) సాధించారు. ఈ ఎంపికల్లో ప్రథమ, ద్వితీయ స్థానం పొందిన నలుగురు విద్యార్థులు జనవరి మాసంలో మన టీవీ ప్రత్యక్ష ప్రసారంలో పాఠాలు బోధించనున్నారు. ఈ కార్యక్రమంలో గిరిజన గురుకుల ప్రాంతీయ సమన్వయ అధికారిగా నూతనంగా బాధ్యతలు స్వీకరించిన టి వెంకటేశ్వరరాజు పాల్గొనగ, టి.హరి సింగ్ (ప్రిన్సిపాల్ కృష్ణ సాగర్), బి అరుణకుమారి (ప్రిన్సిపాల్, సుదిమల్ల) ఏం దేవదాసు,(ప్రిన్సిపాల్, గిరిజన గురుకులం భద్రాచలం ) ఆధ్వర్యంలో జరిగాయి. 8 మంది టీచర్స్, లెక్చరర్స్ ఈ సూపర్ స్టూడెంట్ ఎంపికలో న్యాయ నిర్ణీతలుగా వ్యవహరించారు

## రాష్ట్ర స్థాయి క్రీడ మేళాకు సర్వం సిద్ధం

**హైదరాబాద్,డిసెంబర్8(అక్షరంన్యూస్**

తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల విద్యాలయాల సంస్థ 9వ రాష్ట్రస్థాయి క్రీడలు బాలుర విభాగంలో నేటి నుండి 12 వరకు తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాల,కళాశాల రాజాపేట నందు నిర్వహించబడు తుందని, ఈ పోటీల్లో తెలంగాణ రాష్ట్రంలోని ఏడు జోన్లకు సంబంధించిన 1171 మంది విద్యార్థులు ఏడు విభాగాలలో అనగా కబడ్డీ, వాలీబాల్,ఫుట్ బాల్,బాల్ బ్యాడ్మింటన్, టెన్నికైట్, క్యారమ్స్ మరియు చెస్ క్రీడలలో నిర్వహింప బడుతుందని,ఈ క్రీడలకు సంబంధించి వివిధ కమిటీలను ఏర్పాటు చేసి ఆ కమిటీ సభ్యులకు బాధ్యతలను అప్పగించడం జరిగిందని,ఈ క్రీడల నిర్వహణకు సంబంధించిన అన్ని ఏర్పాట్లు చేయబడినవని యాదాద్రి ఆర్ సి ఓ,క్రీడల ఓవరల్ ఇంచార్జ్ ఎన్.రజిని ఒక ప్రకటనలో తెలిపారు.

# విద్యార్థుల హాజరు, ప్రగతిపై ప్రత్యేక దృష్టి

**- జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్**

**పెద్దపల్లి, ప్రతినిధి డిసెంబర్ -08: అక్షరం న్యూస్:** విద్యార్థుల హాజరు, ప్రగతిపై ప్రత్యేక దృష్టి పెట్టాలని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ ప్రధానోపాధ్యాయులను ఆదేశించారు. శుక్రవారం సమీకృత జిల్లా కలెక్టరేట్ లోని కలెక్టర్ క్యాంప్ కార్యాలయంలో జిల్లాలో ఎంపిక చేసిన ఐదు పాఠశాలల ప్రధానోపాధ్యాయులతో జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ సమీక్షించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ఐదు ముఖ్యమైన అంశాలపై సమీక్షించారు. కలెక్టర్ మాట్లాడుతూ, విద్యార్థుల హాజరు శాతం పెంచాలని, పేరెంట్స్ టీచర్ సమావేశం ఏర్పాటు చేసి చర్చించి సమస్యలను పరిష్కరించాలని, ఉపాధ్యాయులు బోధించే పాఠ్యాంశాలకు సంబంధించిన లెస్సన్ ప్లాన్, టి.ఎల్.ఎం. తయారు చేసుకుని లెర్నింగ్ అవుట్ కమ్స్ రాబట్టాలని, ఉపాధ్యాయులు తరగతి గదిలో విద్యార్థులచే చేయిస్తున్న కృత్యాలను వాట్సాప్ గ్రూపుల ద్వారా విద్యార్థుల తల్లిదండ్రులకు పంపించాలని, తల్లిదండ్రులతో ఏర్పాటు చేసే సమావేశంలో విద్యార్థుల ద్వారా ప్రదర్శనలు ఇచ్చే విధంగా చూడాలని, దీని ఫలితంగా పాఠశాలలో జరిగే బోధన, అభ్యాసాలపై నమ్మకం కలుగుతుందని సూచించారు. పాఠశాలలో నిర్వహిస్తున్న కిచెన్ గార్డెన్ ద్వారా వచ్చే కూరగాయలను మధ్యాహ్న భోజనంలో ఉపయోగించాలని, అలాగే అన్ని పాఠశాలల ప్రధానోపాధ్యాయులు ఈ అంశాలను దృష్టిలో పెట్టుకోవాలని సూచించారు. నెల చివరన తొలి



మెట్టు, ఉన్నతి లెర్నింగ్ ఇంప్రూవ్మెంట్ ప్రోగ్రాంపై సమీక్షించడం జరుగుతుందని తెలిపారు. ఈ సమీక్షా సమావేశంలో అకడమిక్ మానిటరింగ్ ఆఫీసర్ డాక్టర్. పి.ఎం.షేక్, ప్రధానోపాధ్యాయులు, తదితరులు పాల్గొన్నారు.

# కొత్త ప్రభుత్వానికి స్వాగతం పల్కిన టీఎన్జీవో సంఘం నేతలు

**పెద్దపల్లి టౌన్ డిసెంబర్ 08 అక్షరం న్యూస్:** తెలంగాణ రాష్ట్రంలో నూతనంగా ప్రభుత్వం ఏర్పాటు చేసి తెలంగాణ రాష్ట్ర రెండవ ముఖ్యమంత్రిగా పదవి బాధ్యతలు చేపట్టి ప్రమాణ స్వీకారం చేసిన ఎనుముల రేవంత్ రెడ్డికి మరియు వారి మంత్రిమండలికి పెద్దపల్లి జిల్లా మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబుకి మరియు శాసనసభ్యులకు శుభాకాంక్షలు తెలుపుతూ కొత్త ప్రభుత్వానికి స్వాగతం పలుకుతూ శుక్రవారం రోజున మధ్యాహ్నం 3 గంటలకు స్థానిక కలెక్టరేట్ కార్యాలయంలో ఉద్యోగులస్తులందరికీ స్వీట్లు పంచుకుని టపాసులు కాల్చి సంబరాలు జరుపుకున్నారు టీఎన్జీఓ సంఘం పెద్దపల్లి జిల్లా అధ్యక్షులు బొంకూరి శంకర్ అధ్యక్షతన వేడుకలు నిర్వహించడం జరిగింది ఈ సందర్భంగా బొంకూరి శంకర్ మాట్లాడుతూ ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం ఇచ్చిన కాంగ్రెస్ పార్టీనే రాష్ట్రంలో అధికారంలోకి రావడం శుభసూచకం అని అన్నారు చిన్న వయసులో రేవంత్ రెడ్డి వంటి నాయకులు రాష్ట్రానికి ముఖ్యమంత్రి కావడం మన రాష్ట్ర భవిష్యత్ కి మంచిపరిణామం అని మన జిల్లాకు చెందిన దుద్దిళ్ల శ్రీధర్ ఆర్థిక మంత్రిగా నియమితులవడం మన జిల్లా చేసుకున్న అదృష్టం అని కొనియాడారు అలాగే కాంగ్రెస్ మేనిఫెస్టోలో ఉన్నట్టు కాంట్రిబ్యూటరీ పెన్షన్ విధానం రద్దు చేసి పాత పెన్షన్ విధానం పునరుద్ధరించాలని పెండింగ్ లో ఉన్న బిల్లులు విడుదల చేసి ఈ.హెచ్.ఎస్. అమలుచేయాలని పెండింగ్ లో ఉన్న డి.ఎ.లు విడుదల చేస్తూ తక్షణమే మంచి పి.ఆర్.సి. ఇచ్చి ఉద్యోగుల శ్రేయస్సుకై ప్రభుత్వం కృషి చేయాలని టీఎన్జీఓ యూనియన్ ఎపుడూ ప్రభుత్వానికి మద్దతుగా నిలుస్తుందని ఉద్యోగులు మరింతగా కష్టపడి పనిచేస్తూ ప్రభుత్వ పథకాలను ప్రజలకు మరింత చేరువకావడానికి కృషిచేయాలని పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి



మేనేని సందీప్ రావు సహ అధ్యక్షులు నూగూరి సుధీర్ కోశాధికారి ఆడెపు శ్రీనివాస్ వైస్ ప్రెసిడెంట్లు కొమురయ్య పబ్లిసిటీ సెక్రటరీ మహేందర్ రెడ్డి పట్టణ అధ్యక్షులు అయిరెడ్డి సందీప్ రెడ్డి కార్యదర్శి ప్రవీణ్ రూరల్ అధ్యక్షులు ఆకుల సురేష్ కార్యదర్శి అంజి సుల్తానాబాద్ అధ్యక్షులు పిస్క సత్యనారాయణ ఏ.ఈ.ఓ. సంఘం అధ్యక్షులు మహేందర్ రాజేందర్ రాజు కుమార్ శ్రీకాంత్ రాజారత్నం ప్రేమ్ మరియు అధిక సంఖ్యలో మహిళా ఉద్యోగులు పాల్గొన్నారు.

# జీవితం జీవించడానికే..

**-అదనపు కలెక్టర్ జివి శ్యామ్ ప్రసాద్ లాల్**

**- కష్టాలు ఎదురైనప్పుడు ధైర్యంతో ఎదుర్కొని ముందుకు సాగాలి**

**పెద్దపల్లి ప్రతినిధి, డిసెంబర్ -08 అక్షరం న్యూస్:** జీవితం జీవించడానికని, ఆత్మహత్యలకు పాల్పడవద్దని, కష్టాలు ఎదురైనప్పుడు ధైర్యంతో ఎదుర్కొని ముందుకు సాగాలని అడిషనల్ కలెక్టర్ జివి శ్యామ్ ప్రసాద్ లాల్ అన్నారు. శుక్రవారం సమీకృత జిల్లా కలెక్టరేట్ లోని అదనపు కలెక్టర్ క్యాంపు కార్యాలయంలో ఆరోగ్య మిత్ర స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో రూపొందించిన కరపత్రాలను అదనపు కలెక్టర్ జి.వి. శ్యామ్ ప్రసాద్ లాల్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ శ్యామ్ ప్రసాద్ లాల్ మాట్లాడుతూ,లి ఆత్మహత్య ప్రయత్నం చేసుకునే వ్యక్తుల పట్ల సమాజం స్వాంతన చేకూర్చి మానసిక ధైర్యాన్ని నింపాలని, తనకూ ఎవరూ లేరనే అగాధాన్ని పూడ్చే ప్రయత్నంతో భరోసా నింపాలని, కష్టాల్లో ఉన్న వ్యక్తికి తనకు ఉన్న అన్నిదారులు మూసుకుపోయినప్పుడు, ఆత్మహత్య ప్రయత్నం అనే దారి తెరుచుకుంటుందని, ఆ ప్రమాదకర క్షణంలో మేమున్నామంటూ భరోసానిస్తే బయట పడతారని తెలిపారు. గత పది సంవత్సరాలుగా ఆత్మహత్యల నివారణకు కృషి చేస్తూ ఇప్పటివరకు 18 మందిని కాపాడిన సంస్థ ప్రతినిధులను అదనపు కలెక్టర్ అభినందించారు.




ఈ కార్యక్రమంలో సైకాలజిస్టసంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు డాక్టర్ పరికిపండ్ల అశోక్, ఆరోగ్య మిత్ర స్వచ్ఛంద సంస్థ ప్రతినిధి సహజ, సింగిల్ విండో మాజీ చైర్మన్ బూర ధనుంజయ్, తదితరులు పాల్గొన్నారు.

## మంత్రి శ్రీధర్ బాబుకు సన్మానం

**రామగిరి (పెద్దపల్లి జిల్లా) డిసెంబర్ 08 అక్షరం న్యూస్:** తెలంగాణ రాష్ట్ర ఆర్థిక శాఖ మంత్రివర్యులుగా బాధ్యతలు చేపట్టిన దుద్దిళ్ల శ్రీధర్ బాబునీ హైదరాబాదులోని టూరిజం హెూటల్ ది ప్లాజాలో భారీ జన సందోహాళ్ళ మధ్యన కలిసి ఘనంగా సన్మానించిన లొంక కేసారం సర్పంచ్ ఎండి మంజూర్ తనయుడు డాక్టర్ ఎండి మోయిన్ పాషా తన స్నేహితుడు డాక్టర్ ఇద్రిస్ ఆర్థోపెడిక్ సర్జన్, బోయిని వంశీకృష్ణ, నాగు తదితరులు పాల్గొన్నారు.



## ఎమ్మెల్యే రేవూరికి కాంగ్రెస్ నాయకుల శుభాకాంక్షలు

**హనుమకొండ/ పరకాల /డిసెంబర్ 08,అక్షరం న్యూస్:** పరకాల నియోజకవర్గం నూతన ఎమ్మెల్యేగా గెలుపొందిన రేవూరి ప్రకాష్ రెడ్డికి శుభాకాంక్షలు తెలిపిన పరకాల పట్టణ కాంగ్రెస్ నాయకులు. శుక్రవారం ఎమ్మెల్యే నివాసం హనుమకొండలో రేవూరి ప్రకాష్ రెడ్డికి కలిసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మంద నాగరాజ్, మహమ్మద్ అలీ తదితరులు పాల్గొన్నారు.





## గణితంలో పూర్వభావనలు కాన్సెప్ట్‌లను క్షుణ్ణంగా అవగాహనపరచాలి

**-దేశ భవిష్యత్తును మార్చే వాడిగా తీర్చిదిద్దాలి**

**గద్వాల్ జిల్లా/అయిజ మండలం/ డిసెంబర్08/అక్షరం న్యూస్:** మండల పరిధిలో మెడికొండ గ్రామంలో జడ్పిహెచ్ఎస్ ప్రభుత్వ పాఠశాలో నందు గణిత కాంప్లెక్స్ యంఎన్ఓ రాములు గణిత ఉపాధ్యాయులనుద్దేశించి కరోనా సమయం నుండి పిల్లలు వెనుకబాటుకు కారణభూతమైన



అంశాలను ప్రస్తావిస్తూ వాటిని తిరిగి పునర్భలనం చేయాల్సిన అవసరముందని, ప్రతి ఉపాధ్యాయుడు గణితంలో పూర్వభావనలు, కాన్సెప్ట్‌లను క్షుణ్ణంగా అవగాహనపరచాలని కోరడమైనది. మీకు అందుబాటులో చదివే ప్రతి విద్యార్థి దేశానికి భారమైన వ్యక్తిగా కాకుండా దేశ భవిష్యత్తును మార్చే వాడిగా తీర్చిదిద్దాలని కోరడం జరిగింది. ఈ కాంప్లెక్స్‌లో ప్రధానోపాధ్యాయులు కర్రెప్ప, కాంప్లెక్స్ అసిస్టెంట్ సెక్రటరీ నాగరాజు మరియు మూడు మండలాల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే సునీత లక్ష్మారెడ్డికి శుభాకాంక్షలు తెలిపిన యూత్ వింగ్ సభ్యులు...



**మెదక్, బ్యూరో, హత్నూర , డిసెంబర్,08( అక్షరం న్యూస్):** సంగారెడ్డి జిల్లా హత్నూర మండలంలోని ఇటీవల జరిగిన తెలంగాణ అసెంబ్లీ సర్వదిక ఎన్నికల్లో గెలిచిన నర్సాపూర్ ఎమ్మెల్యే సునీత లక్ష్మారెడ్డి ని ఘనంగా శాలువాలతో సన్మానించి శుభాకాంక్షలు తెలిపిన బీఆర్ఎస్ మండల యూత్ వింగ్ సభ్యులు ఈ కార్యక్రమంలో పాల్గొన్న మండల యూత్ వింగ్ నరేష్ కుమార్ మండల సోషల్ మీడియా ఇన్చార్జ్ డక్కురి యాదవ్ మహేష్ కృష్ణ నాగేష్ నాగరాజు మల్లికార్జున్ తదితరులు పాల్గొన్నారు.

## కవ్వంపల్లి విజయానికి కృషి చేసిన ప్రతి కార్యకర్తకు ధన్యవాదములు

**కరీంనగర్, తిమ్మాపూర్ డిసెంబర్ 08 (అక్షరం న్యూస్):** అసెంబ్లీ ఎన్నికల ఫలితాల్లో మానకొండూర్ గడ్డపై కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి కవ్వంపల్లి సత్యనారాయణ గెలుపుకు తమ వంతుగా కృషి చేసిన, ప్రతి నాయకునికి, ప్రతి కార్యకర్తకు పేరు పేరు నా శిరస్సు వంచి నమస్కరిస్తున్నానని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు ముంజ శ్రీకాంత్ గౌడ్ అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.... కవ్వంపల్లి గెలుపొందిన సంతోషంలో, గ్రామాల్లో సంబరాలు చేసుకున్నారని అన్నారు. ఈ అసెంబ్లీ ఎన్నికల్లో కవ్వంపల్లి సత్యనారాయణ గెలుపు కోసం 30 రోజులు ప్రతి నాయకుడు, ప్రతి కార్యకర్త కష్టపడ్డ ఫలితమే, ఈ రోజు కవ్వంపల్లి సత్యనారాయణ గెలుపు అని ఆయన ఆనందం వ్యక్తం చేశారు. పార్టీలతో ప్రమేయం లేకుండా, ఎవ్వరు వచ్చిన 24/7 పని చెయ్యడానికి ముందు వరుసలో కవ్వంపల్లి ఉంటారని అన్నారు. మనం 30 రోజులు గెలుపునకు కష్టపడితే, మన అందరి కోసం 5 సం. మనకు ఏ కష్టమొచ్చిన మన ఇంటి పెద్ద అన్నయ్యగా ముందు వరుసలో ఉంటాడని అన్నారు. ఏ కష్ట వచ్చిన, దేవుడిలా ఆదుకునే కవ్వంపల్లి సత్యనారాయణ ను గెలిపించినందుకు విజయానికి కష్టపడ్డా వాళ్లకు రుణపడి ఉంటారని అన్నారు.



## నూతన జంటలను ఆశీర్వదించిన మాజీ ఎమ్మెల్యే మొలుగూరి



**హనుమకొండ/ పరకాల /డిసెంబర్ 08,అక్షరం న్యూస్:** పరకాల పట్టణంలో డి పి ఆర్ గార్డెన్స్ లో దుబాసి వివేక హరీష్, పట్టణంలో దామ కిరణ్ కుమార్ సుస్మిత వివాహ వేడుకల్లో పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించిన పరకాల మాజీ శాసనసభ్యులు మొలుగూరి బిక్షపతి, దేవు సాంబయ్య. వారితోపాటు పరకాల బిజెపి నాయకులు సంఘ పురుషోత్తం, గాజుల నిరంజన్, దుబాసి వెంకటస్వామి, పాలకుర్తి తిరుపతి, సురేష్, చిరంజీవి తదితరులు పాల్గొన్నారు.

## జిన్నింగ్ మిల్లులు రైస్ మిల్లులు తనిఖీలు



**గద్వాల్ జిల్లా/అయిజ మండలం/డిసెంబర్08/అక్షరం న్యూస్:** మండల పరిధిలో జోగుళాంబ గద్వాల్ జిల్లా అయిజ మండల కేంద్రంలో మహిళాభివృద్ధి మరియు శిశు సంక్షేమ శాఖ,కార్మిక శాఖ పోలీస్ శాఖ ఆధ్వర్యంలో జిన్నింగ్ మిల్లులు, రైస్ మిల్లులు తనిఖీలు నిర్వహించడం జరిగింది. కార్మిక శాఖ జూనియర్ అసిస్టెంట్ జిల్లా బాలల సంరక్షణ విభాగం ఓ ఆర్ డబ్ల్యు లక్ష్మీదేవి,చైల్డ్ హెల్ప్ లైన్ నుంచి లక్ష్మి,పోలీస్ శాఖ నుండి హనుమంతు పిసి శేషన్న పిసి లు పాల్గొన్నారు. పత్తి జిన్నింగ్ మిల్లిలో ఒక బాలికను రెస్క్యూ చేసి సిడబ్ల్యుసి ముందు ప్రొడ్యూస్ చేయడం జరిగింది.

## సౌత్ జోన్ బ్యాట్మెంటన్ పోటీలకు ఎంపికైన మిమ్స్ కాలేజ్ సాయి ప్రణీత్

**- స్టూడెంట్ ను అభినందించిన కళాశాల అధ్యాపక బృందం**



**మంచిర్యాలబ్యూరో,డిసెంబరు8, (అక్షరం న్యూస్) :** కాకతీయ యూనివర్సిటీ పరిధిలోని అంతర్ జిల్లాల బ్యాడ్మింటన్ ఎంపిక పోటీలు ఈ నేల-7న కాకతీయ యూనివర్సిటీలో ఆ ఎంపిక పోటీలు నిర్వహించారు. ఆ నేపద్యంలో సంబంధిత క్రీడా పోటీలలో జిల్లా కేంద్రంలోని మంచిర్యాల పట్టణంకు చెందిన మిమ్స్ డిగ్రీ కళాశాలలో ఎంపీసీఎస్ తృతీయ సంవత్సరం చదువుతున్నా సిహెచ్.సాయి ప్రణీత్ ఎంపికయ్యాడు. దాంతో ఈనెల 20,21,22 తేదీలలో బెంగుళూరు యూనివర్సిటీలో జరిగే సౌత్ జోన్ బ్యాట్మెంటన్ పోటీలకు కాకతీయ విశ్వవిద్యాలయం నుంచి ఆ సాయి ప్రణీత్ క్రీడాకారుడు పాల్గొంటున్నట్లు కళాశాల ప్రిన్సిపాల్ పి.ఉపేందర్ రెడ్డి తెలిపారు. ఆ మిమ్స్ కళాశాల విద్యార్థి సాయి ప్రణీత్ ఎంపిక పట్ల సంబంధిత కాలేజ్ కరస్పాండెంట్ టి.శ్రీనివాస్,వైస్ ప్రిన్సిపాల్ పి.శ్రీధర్ రావు,డైరెక్టర్ ఎం.విజయ్ కుమార్,పిడి నూనె శ్రీనివాస్,కళాశాల అధ్యాపక బృందం ఒక ప్రకటనలో అభినందనలు తెలిపారు.

## మానసిక దివ్యాంగుల పట్ల ప్రేమ ఆప్యాయతలు చూపాలి




**హన్మకొండ జిల్లా /సుబేదారి /అక్షరం న్యూస్ :** స్పందన మానసిక దివ్యాంగుల ఆశ్రమంలో ఈ రోజు ప్రపంచ మానసిక దివ్యాంగుల దినోత్సవం పురస్కరించుకుని, ది నేషనల్ కన్జుమర్ రైట్స్ తెలంగాణ రాష్ట్ర వైస్ చైర్మన్ డాక్టర్ అనితా రెడ్డి ముఖ్య అతిథిగా జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు, అనంతరం పిల్లలు పాటలు పాడి, డాన్స్ లు, వివిధ సాంస్కృతిక కార్యక్రమాలు అలరించారు. ఈ సందర్భంగా డాక్టర్ అనితా రెడ్డి మాట్లాడుతూ, మానసిక దివ్యాంగుల ఎదుగుదలకు అందరూ ప్రేమ,ఆప్యాయతలతో చేయ్యుతనీయాలి , వారి హక్కులని కాపాడాల డాక్టర్ అనితా రెడ్డి అన్నారు, మానసిక దివ్యాంగుల కి అందరిలాగే అన్ని హక్కులు ఉంటాయని అన్నారు. మానసిక దివ్యాంగత కొంతైనా నిర్మూలన కావాలంటే మేనరికం దగ్గర సంబంధాలతో పెళ్ళి చేయకూడదని, అలాగే గర్భము తో ఉన్న సమయంలో మహిళ అధిక వత్తిడికి గురికాకూడదని అన్నారు. వీరిని పిచ్చి వారు అని ఎగతాళి చేయడం, కట్టివేయడం,కొట్టడం లాంటివి చేస్తే చట్ట ప్రకారం శిక్షారాహులు అవుతారని అన్నారు, దివ్యాంగుల హక్కుల గురించి గ్రామ స్తాయి నుండి అవగాహన కార్యక్రమాలు చేపట్టాలని డాక్టర్ అనితా రెడ్డి అన్నారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ అనితా రెడ్డి, సంస్థ నిర్వహకురాలు సుచరిత,రాజేందర్ రెడ్డి, హరిత, వసుధ, పిల్లలు పాల్గొన్నారు.

## నేటి నుండి మహిళలకు బస్సుల్లో ఉచిత ప్రయాణం

**హనుమకొండ/భీమదేవరపల్లి/నవంబర్ 8 (అక్షరం న్యూస్):** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు నేటి నుండి టీఎస్ ఆర్టీసీ బస్సుల్లో మహిళలకు ఉచిత ప్రయాణం కల్పిస్తున్నట్లు హుజురాబాద్ డిపో మేనేజర్ పి. అర్పిత ఒక ప్రకటనలో తెలిపారు. మహాలక్ష్మి పథకంలో భాగంగా టి ఎస్ ఆర్ టి సి పల్లె వెలుగు, మినీ పల్లె వెలుగు, ఎక్స్ ప్రెస్ బస్సులలో మహిళలకు ఉచిత రవాణా కు అనుమతిస్తున్నట్లు స్పష్టం చేశారు. బాలికలు, మహిళలు, ట్రాన్స్ జెండర్స్ కు నేటి నుండి బస్సుల్లో ఉచితంగా ప్రయాణించవచ్చని తెలిపారు. బస్సుల్లో ప్రయాణించే మహిళలు ఆధార్ కార్డు లేదా ఏదైనా గుర్తింపు కార్డు చూపించి ప్రయాణం చేసుకోవచ్చన్నారు.



# సిపిఐ (మావోయిస్టు) దళ సభ్యుని అరెస్ట్



**గోదావరిఖని ప్రతినిధి/పెద్దపల్లి/డిసెంబర్ 8/అక్షరం న్యూస్:** సి పి ఐ (మావోయిస్ట్) పార్టీ కోల్ బెల్ట్ ఏరియాలో తన ప్రభవాన్ని పునరుద్ధరించుకోవడానికి చేసే ప్రయత్నాల లో బాగంగా సి కా స కార్యకలాపాలనువిస్తరించడానికి గోదావరిఖని కి వచ్చిన మావోయిస్ట్ పార్టీ సభ్యుడిని అరెస్ట్ చేసి వారి ప్రయత్నాలను రామగుండం కమిషనరేట్ పోలిసులు ఆదిలోనే తిప్పి కొట్టడం జరిగిందని రామగుండం కమిషనరేట్ పోలీస్ కమిషనర్ రేమా రాజేశ్వరి ఐపీఎస్ తెలిపారు.రామగుండం పోలీస్ కమీషనర్ రెమా రాజేశ్వరి ఐపిఎస్.మీడియా తో మాట్లాడుతూ తేదీ 7 డిసెంబర్ 2023 రోజున సమయం రాత్రి 1-00 గంటలకు గోదావరిఖని పట్టణంలోని ఆర్ జీ-1ఏరియా జనరల్ మేనేజర్ కార్యాలయం జంక్షన్ వద్ద పోలీసులు పెట్రోలింగ్ చేస్తూ ఉండగా ఒక వ్యక్తి చేతిలో సంచి తో సీఎస్పీ కాలనీ వైపు వెళ్తూ పోలిసులకు కనిపించాడు. అతను అనుమానాస్పదంగా కనిపించడంతో పోలీసులు అతడిని సమీపించగా పోలీసులను చూసి పారిపోయే ప్రయత్నం చేసినాడు.వెంటనే అప్రమత్త మైన పోలీసులు అతన్ని పట్టుకొని విచారించగా అతడు సి పి ఐ మావోయిస్ట్ పార్టీ సభ్యుడిగా సికాస కార్య కలాపాలను విస్తరించడానికి పార్టీ ఆదేశాలతో గోదావరీఖని కి వచ్చినట్టు తెలిపాడు. నిందితుడు అవినాష్, బి.ఎస్.సి.(నర్సింగ్) పూర్తి చేసి తన గ్రామంలో ప్రింటింగ్ ప్రెస్ నడుపుతూ వుండే వాడు ఆ క్రమంలో అక్కడ ఉన్న ప్రజా సంఘాల వారు కర పత్రాల ముద్రణ కోసం వచ్చి పోయే వారు. వారి పరిచయం ద్వారా సి.పి. ఐ (మావోయిస్టు) పార్టీతో సంబంధాలు ఏర్పడి వారి భావజాలం పట్ల ఆకర్షితుడైనాడు.సుమారు రెండు సంవత్సరములక్రితం సి.పి.ఐ.(మావోయిస్టు)పార్టీలో చేరి పని చేస్తున్నాడు.ప్రస్తుతం మావోయిస్టు పార్టీ సింగరేణి కార్మిక సమాఖ్య విభాగం ఆదేశాల మేరకు తాను ఇక్కడ గోదావరిఖనిలో సికాస కార్యకలాపాలను విస్తరించే పనిలో భాగంగా గోదావరిఖని వచ్చినాడు. ఈ క్రమంలో నిన్న రాత్రి గోదావిఖనిలో వాల్ పోస్టర్లు అతికించి వెళ్లడానికి రాగా పోలీసు పెట్రోలింగ్ వాహనాన్ని గమనించి పారిపోయే ప్రయత్నం చేయగా పోలీసులు అదుపులోకి తీసుకోవడం జరిగింది అని సీపీ తెలిపారు.

**స్వాధీనం చేసుకున్న వస్తువుల వివరాలు:**
ఆతని వద్ద నుండి కొన్ని వాల్ పోస్టర్లు స్వాధీనం చేసుకోవడమైనది

**నిందితుడి వివరాలు:**
పామిడిమల్ల అవినాష్, ఏ మల్లేష్ తండ్రి.వరప్రసాద్, 29 సం.లు.నివాసం.సాతులూరు గ్రా.మండలం, పల్నాడు జిల్లా ఆంధ్రప్రదేశ్.

# కాంగ్రెస్‌పై కడియం చేసిన అనుచిత వ్యాఖ్యలు సిగ్గుచేటు




**జనగామ జిల్లా / రఘునాథపల్లి/( అక్షరం న్యూస్ ) డిసెంబర్ 8 :** ప్రజాస్వామ్య బద్ధంగా ఎన్నికైన కడియం శ్రీహరి కొత్తగా ఏర్పడిన కాంగ్రెస్ ప్రభుత్వంపై చేసిన అనుచిత వ్యాఖ్యలు సిగ్గుచేటు అని కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపా ధ్యక్షుడు లింగాల జగదీష్ చందర్ రెడ్డి, ఎంపీపీ మేకల వరలక్ష్మి అన్నారు.శుక్రవారం మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు కోల్ల రవి గౌడ్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సమావేశంలో వారు మాట్లాడారు, కాంగ్రెస్ ప్రభుత్వం కొలువు దీరిన శుభ సందర్భంగా మండల ప్రజలకు శు భాకాంక్షలు తెలియ జేశారు.కాంగ్రెస్ ప్రభుత్వంపై అనుచిత వ్యాఖ్యలు వ్యాఖ్యలు చేసిన కడియం శ్రీహరిపై మండిపడ్డారు. రాజ్యాంగం బద్దంగా ఎమ్మెల్యే అయ్యావు అన్న సంగతి మరిచి, నోటికి వచ్చిన విధంగా కడియం మాట్లాడడం ఎంత మాత్రం సరికాదు అన్నారు. ప్రజలకు ప్రజాస్వామ్య బద్దంగా పాలన అందించడమే కాంగ్రెస్ పార్టీ లక్ష్యమని అన్నారు.కడియం శ్రీహరి లా వెన్నుపోటు రాజకీ యాలు చేస్తూ,పూటకో పార్టీ మారే శ్రీహరి ఇలా మాట్లాడటం విడ్డురంగా ఉందన్నారు.బిఆర్ఎస్ పార్టీ అధికారంలో ఉన్నపుడు మా కాంగ్రెస్ పారీ ఎమ్మెల్యే లను చేర్చుకున్న నీచ సంస్కృతి తెర లేపింది కెసిఆర్ కాదా అనివారు ప్రశ్నించారు.అయిన కూడా తాము ఏనాడు బిఆర్ఎస్ ప్రభుత్వం పై బురదజల్లే ప్రయత్నం చేయలేదన్న విషయాన్నీ గుర్తుంచు కోవాల న్నారు.కాంగ్రెస్ పార్టీ ప్రజాస్వామ్య బద్దంగా పరిపాలన కొనసాగిస్తూ ప్రజల మన్ననలను చురగొం టుందని ఓర్వలేని తనంతో కడియం కాంగ్రెస్ ప్రభుత్వం పై విషాన్ని కక్కుతున్నాడని అన్నారు. ఇప్పటికైనా కడియం శ్రీహరి కాంగ్రెస్ పార్టీ పట్ల నోరు అదుపులో పెట్టుకొని మాట్లాడాలని హెచ్చరించారు. ఇది ఇలాగే కొనసాగితే చూస్తూ ఊరుకునేది లేదన్నారు.ఎమ్మెల్యే రాజయ్య అధికారంలో ఉన్నప్పుడు దళితులను వంచించే విధంగా ప్రభుత్వం అందిస్తున్న దళిత బంధు పథకం విషయంలో లబ్ధిదారుల వద్ద డబ్బులు వసూలు చేశాడని కడియం శ్రీహరి ఆరోపించారని, మరిప్పుడు లబ్ధిదారుల దగ్గర తీసుకున్న డబ్బులను వెంటనే వారికీ ఇచ్చేలా చేసి తన నిజాయితీని చాటు కోవాలని కడియంకు సూచిం చారు. టిఆర్ఎస్ పార్టీ పదేళ్ల పాలనలో విసిగిపోయిన ప్రజలు కాంగ్రెస్ పార్టీని ఆదరించి గెలిపించారని అన్నారు.బిఆర్ఎస్ ఎమ్మెల్యేలకు ప్రజలు ప్రతిపక్ష హెూదా కల్పించారాని, కాబట్టి తెలంగాణ రాష్ట్ర అభివృద్ధికి ప్రతిపక్షంలో తమ వంతు సహకారం అందించాలని కోరారు. స్థానిక సంస్థల ఎన్నికలకు ఇప్పటినుండే కాంగ్రెస్ పార్టీ శ్రేణులు సిద్ధం కావాలని పిలుపు నిచ్చారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో సర్పంచులను,ఎంపీటీసీలను. అత్యధిక మెజారిటీతో గెలిపించుకుని కాంగ్రెస్ పార్టీ సత్తా ఎంతో చూపిస్తామని అన్నారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు మాసన్ పల్లి లింగాజీ, మేకల నరేందర్, గాదె మహేందర్ రెడ్డి, మినుములు యాదవ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ మండల ప్రధాన కార్యదర్శి కావటి భాస్కర్ యాదవ్, కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధి జీడికంటి రాజకుమార్, స్టేషన్ఘన్పూర్ నియోజకవర్గ నాయకులు మంద రమేష్, నీలం యువరాజ్, మండల నాయకులు తోటకూరి రమేష్,గుగులోత్ కొంరెల్లి,గంగసాని అరవింద్ రెడ్డి,అంజి రెడ్డి,సర్పంచ్ ముప్పిడి శ్రీధర్ గౌడ్,ఎంపీటీసీ లు పెర్నె ఉష రవి,రచ్చ సోమనాధ్ తదితరులు పాల్గొన్నారు.

# రామకృష్ణాపూర్ ప్రతి వార్డులో పర్యటిస్తా.. అందరి కోసం పని చేస్తా...

- ఆర్కేపీలో భారీఎత్తున ఎమ్మెల్యే వివేక్ విజయోత్సవ బైక్ ర్యాలీ
- చెన్నూరు ఎమ్మెల్యే గడ్డం వివేక్ వెంకటస్వామి

**మంచిర్యాలబ్యూరో/రామకృష్ణాపూర్,డిసెంబరు8, (అక్షరం న్యూస్) :** చెన్నూరు అసెంబ్లీ నియోజకవర్గంలోని క్యాతనపల్లి మున్సిపాలిటీ పరిధిలో గల 22 వార్డులలో తప్పకుండా పర్యటిస్తామని అక్కడి ప్రజల సమస్యలు నేరుగా తెలుసుకొని అందరికోసం- అభివృద్ధి కోసమే పనిచేస్తామని కాంగ్రెస్ పార్టీ చెన్నూరు శాసనసభ్యులు డాక్టర్ గడ్డం వివేక్ వెంకటస్వామి అన్నారు.ఆ క్రమంలో చూస్తే..చెన్నూరు ఎమ్మెల్యేగా వివేక్ వెంకటస్వామి భారీ మెజార్టీతో విజయం సాధించిన దృష్ట్యా రామకృష్ణాపూర్ పట్టణంలో శుక్రవారం విజయోత్సవ మోటార్ సైకిల్ ర్యాలీ పెద్ద ఎత్తున నిర్వహించారు.దాంతో పట్టణంలోని ఆర్కే-1 మార్కెట్,శ్రీ కోదండ రామాలయం వద్ద అమరవీరుల స్తూపం,సిపిఐ ఆఫీసు,కొత్త క్వార్టర్స్ మీదుగా సూపర్ బజార్ చౌరస్తాలోని కాంగ్రెస్ ఆఫీసు వద్దకు విజయోత్సవ ఆ రోజు ర్యాలీ చేపట్టారు.కాగా ఆ ర్యాలీలో చైతన్య రథంపై చెన్నూరు ఎమ్మెల్యే వివేక్ పట్టణ ప్రజలకు అభివాదం తెలిపారు.అనంతరం కాంగ్రెస్ ఆఫీస్ వద్ద ఏర్పాటుచేసిన సన్మాన సభలో కాంగ్రెస్ పార్టీ నాయకులు స్థానిక ప్రజలు ప్రజాప్రతినిధులు ఎమ్మెల్యే వివేక్ వెంకటస్వామికి శాలువా కప్పి పుష్పగుచ్చం సమర్పించి గౌరవంగా పెద్ద ఎత్తున సన్మానించారు.అటుపిమ్మట ఎమ్మెల్యే వివేక్ వెంకటస్వామి మాట్లాడుతూ..పింఛన్ల విషయంలో ముఖ్యమంత్రి కేసీఆర్ తో మాట్లాడి తపోకుండా న్యాయం జరిగేలా చేస్తామని తెలిపారు.ప్రజలు భారీ మెజార్టీతో గెలిపించడంతోపాటు ఎమ్మెల్యే వివేక్ ను పెద్ద ఎత్తున సన్మానించడం పట్ల చాలా సంతోషం వ్యక్తం చేశారు.తాను అత్యవసరంగా హైదరాబాద్ వెళ్లడంతో పాటు ఎమ్మెల్యేగా గెలిచిన దృష్ట్యా తిరుపతి వెళ్లి మొక్కుబడులు కూడా సమర్పించుకుంటామని త్వరలోనే మళ్లీ రామకృష్ణాపూర్ చేరుకొని అన్ని వార్డులో పర్యటిస్తూ పట్టణ అభివృద్ధి కోసం తప్పకుండా కృషి చేస్తామని హామీ ఇచ్చారు.సింగరేణిలో మాజీ సీఎం కేసీఆర్ హయాంలో ఏర్పడిన సమస్యలను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దృష్టికి తీసుకవెళ్లి రెగ్యులర్ కాంట్రాక్టు ఉద్యోగుల సమస్యలు పరిష్కరించే విధంగా కృషి చేస్తామని ప్రకటించారు.ఆ కార్యక్రమంలో చెన్నూరు మాజీ ఎమ్మెల్యే నల్లాల ఓదెలు,కాంగ్రెస్ పార్టీ చెన్నూర్ ఇంచార్జి పి రఘునాథరెడ్డి,పట్టణ అధ్యక్షులు పల్లె రాజు, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు గోపతి రాజయ్య,సీనియర్ నాయకులు అబ్దుల్ అజీజ్,ఐఎన్టియుసి,సీనియర్ నాయకులు పట్టణ ఉపాధ్యక్షులు టి.రాంబాబు,నాయకులు సత్యపాల్,ఎర్రబెల్లి రాజేష్,పట్టణ నాయకులు,స్థానిక ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.ఆ ర్యాలీలో మందమర్రి సిఐ ఆధ్వర్యంలో ఎస్సైలు,పోలీసులు గట్టి బందోబస్తు నిర్వహించారు.



## ప్రజల మనిషి మన దయన్న

- అధైర్య పడొద్దు కార్యకర్తలను కాపాడుకుంటాం, ప్రజల్లోనే ఉంటాం
- భావోద్వేగానికి లోనైన బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు సిందె రామోజీ




**కొడకండ్ల, డిసెంబర్08(అక్షరం న్యూస్):** రాజకీయంలో గెలుపు ఓటములు సహజమని పాలకుర్తి నియోజకవర్గ ప్రజలు ఇచ్చిన్న తీర్పు మేము అంగీకరిస్తున్నామని బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు సిందె రామోజీ అన్నారు.శుక్రవారం రోజున కొడకండ్ల మండల కేంద్రంలోని బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన పార్టీ కార్యకర్తల సమావేశంలో సిందె రామోజీ మాట్లాడుతూ పాలకుర్తి నియోజక వర్గం మరియు కొడకండ్ల మండలమును అన్ని విధాలా అభివృద్ధి చేసిన దయాకర్ రావుని గెల్పించుకోక పోవడం చాలా బాధాకరం అని అన్నారు.ఎర్రబెల్లి దయాకర్ రావు ప్రజల మనిషని, ఓటమితో క్రుంగి పోకుండా ప్రజలల్లో ఉండి ప్రజలను కచ్చితంగా కంటికి రెప్పలా కాపాడుకుంటారని తెలిపారు.కార్యకర్తలు మనోధైర్యం కోల్పోవొద్దని అన్ని విధాలా కార్యకర్తలను,ప్రజలను కంటికి రెప్పలా కాపాడుకుంటానని ఈ సందర్భంగా తెలిపారు.ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, పార్టీ శ్రేణులు,దయన్న అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రగతి భవన్ పేరు మార్చడం హర్షించదగ్గ విషయం

- బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు బొమ్మగాని విక్రమ్ గౌడ్

**కొడకండ్ల,డిసెంబర్08(అక్షరం న్యూస్):** ప్రగతి భవన్ ను మహాత్మ జ్యోతిబాపులే ప్రజాభవన్ గా పేరు మార్చడం శుభపరిణామమని బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు బొమ్మగాని విక్రమ్ గౌడ్ అన్నారు.శుక్రవారం రోజున కొడకండ్ల మండల కేంద్రంలో విలేకరుల సమక్షంలో ఆయన మాట్లాడుతూ సీఎం రేవంత్ రెడ్డి తీసుకున్న నిర్ణయం పట్ల యావత్ తెలంగాణ ప్రజల తరపున సీఎంకి ధన్యవాదాలు తెలియజేస్తు న్నట్లు తెలిపారు.రాష్ట్రంలో బీసీల అభివృద్ధికి మహాత్మ జ్యోతిబాపూలే ప్రజా భవన్ వేదిక కావాలని వారు ఆశ భావం వ్యక్తం చేస్తున్నట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో బిసి రాష్ట్ర నాయకులు,మండల నాయకులు తండ రమేష్ గౌడ్, గిరగాని కార్తీక్ గౌడ్,పొడి శెట్టి వెంకన్న గౌడ్,పోగుల సైదులు, శ్రావణ్ తదితరులు పాల్గొన్నారు.



## గంజాయి అక్రమంగా నిల్వా ఉంచిన వ్యక్తిని పట్టుకున్న టాస్క్ ఫోర్స్ పోలీసులు

- 450 గ్రాముల గంజాయి స్వాధీనం.




**గోదావరిఖని ప్రతినిధి/పెద్దపల్లి/డిసెంబర్ 8/అక్షరం న్యూస్:** గోదావరిఖని వన్ టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలోని పరుశురాం నగర్ లోని ఒక ఇంట్లో గంజాయి ఉన్నదనే నమ్మదగిన సమాచారం మేరకు టాస్క్ ఫోర్స్ పోలీసులు శుక్రవారం ఇంటీనీ తనిఖీ చేయగా 450 గ్రాములు డ్రై గంజాయి లభించింది.దీని విలువ సుమారు,10,000/- రూపాయలు ఉంటుంది. అనంతరం అతడిని విచారించగ అతని పేరు ఎండి గౌస్ పాషా అని తెలిపి చెడు అలవాట్లకు, గంజాయి కి బానిసై గంజాయి తను తాగడం కోసం తక్కువ సమయంలోఎక్కువ డబ్బులు సంపాదగించాలనే దురుదేశ్యంతో మహారాష్ట్ర బల్లార్ష లో ఒక గుర్తు తెలియని వ్యక్తి వద్ద గంజాయి కొనుగోలు చేసి గోదావరిఖని ప్రాంతంలోని అమాయకపు స్టూడెంట్స్, యువత కి ఎక్కువ ధరకు అమ్ముతానని తెలపడం జరిగింది.నిందితున్ని అతని వద్ద లభించిన గంజాయి స్వాధీనం చేసుకొని తదుపరి విచారణ కోసం గోదావరిఖని వన్ టౌన్ పోలీస్ స్టేషన్ లో అప్పగించడం జరిగిందని టాస్క్ ఫోర్స్ పోలీసులు తెలిపారు.

**నిందితుడి వివరాలు:**
ఎండి గౌస్ పాషా తండ్రి సలీం 19 సంవత్సరాలు పరశురాం నగర్ గోదావరిఖని పెద్దపల్లి జిల్లా.

## రేవంత్ రెడ్డి సీఎం గా ప్రమాణ స్వీకారం చేసిన సందర్భంగా సంబరాలు



**మెదక్ బ్యూరో శివ్వంపేట డిసెంబర్ 7 (అక్షరం న్యూస్):** మండల కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పులిమామిడి నవీన్ కుమార్ గుప్త ఆధ్వర్యంలో, శివ్వంపేట మండల కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మాజీ సర్పంచ్ స్రవంతి నవీన్ కుమార్ గుప్తా ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం టిపిసిసి అధ్యక్షుడు రేవంత్ రెడ్డి ముఖ్యమంత్రిగా ప్రమాణ స్వీకారం చేసిన సందర్భంగా, శివంపేట మండల కేంద్రంలోని ప్రధాన రహదారిపై పటాకులు కాల్చి, స్వీట్లు తినిపించుకొని రేవంత్ రెడ్డి సీఎం, అంటూ నినాదాలు , జై కాంగ్రెస్, జై జై కాంగ్రెస్,జై తెలంగాణ అంటూ నినాదాలు చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు కొడకంచి రవీందర్ గౌడ్, వారాల గణేష్, వంజరి నాగభూషణం, ఈసారపు శ్రీనివాస్ గౌడ్, రాజా గౌడ్, వజ్జ శ్రీను, వజ్జ నాగేష్,ఇసుగారి అరుణ్, దేవున బోయిన కృష్ణ, బిచ్కుంద ఆంజయ్య, వంజరి గౌరీ శంకర్, కమలయ్య గారి వెంకటేష్, బిజిలిపురం సత్తయ్య,తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే వాకిటి సునీతారెడ్డికి గజమాలతో శుభాకాంక్షలు...



**మెదక్, బ్యూరో, హత్నూర, డిసెంబర్,07( అక్షరం న్యూస్):** సంగారెడ్డి జిల్లా హత్నూర మండలంలోని ఇటీవల గెలుపొందిన నర్సాపూర్ ఎమ్మెల్యే వాకిటి సునీత లక్ష్మారెడ్డి వారి నివాసం ముషీరాబాద్ లో షేర్ ఖాన్ పల్లి చింతల్ చెరువు గ్రామాల బీఆర్ఎస్ మండల నాయకులు ఎమ్మెల్యే సునీత లక్ష్మారెడ్డి ని గజమాలతో శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న జాతీయ సేవరత్న అవార్డు గ్రహీత కోటగళ్ల శివరామకృష్ణ నాయకులు శ్యామ్ లింగం ఎరుపుల బాబు పోచయ్య తదితరులు పాల్గొన్నారు.

## బిఆర్ఎస్ చేతిలో అణచివేతకు గురైన రాష్ట్రం

- కాంగ్రెస్ నాయకురాలు కర్ణకంటి మంజుల రెడ్డి



**హనుమకొండ/భీమదేవరపల్లి/డిసెంబర్ 8 (అక్షరం న్యూస్):** గత పది ఏళ్లుగా బి.ఆర్.ఎస్ చేతిలో తెలంగాణ రాష్ట్రం అణిచివేతకు గురైందని ఇప్పుడే తెలంగాణ రాష్ట్రానికి కాంగ్రెస్ పార్టీతో స్వేచ్ఛ వచ్చిందని కాంగ్రెస్ నాయకురాలు కర్ణ కంటి మంజుల రెడ్డి స్పష్టం చేశారు. తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే కొత్తకొండ శ్రీ వీరభద్ర స్వామి ఆలయంలో స్వామివారికి 101 కొబ్బరికాయలతో మొక్కు చెల్లించుకుంటానన్నా మంజుల రెడ్డి, మొక్కులో భాగంగా శుక్రవారం స్వామివారికి 101 కొబ్బరికాయలు కొట్టి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా మంజుల రెడ్డి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రాన్ని పోరాడి సాధించుకున్నామని, ఎంతోమంది అమరవీరుల త్యాగ ఫలితం తెలంగాణ రాష్ట్రమని పేర్కొన్నారు. హుస్నాబాద్ ప్రాంతం నుండి పొన్నం ప్రభాకర్ ఎమ్మెల్యేగా గెలుపొంది, క్యాబినెట్ మంత్రి అవడం సంతోషించదగ్గ విషయం అన్నారు. గత ప్రభుత్వం ఈ ప్రాంత దేవాలయాలను నిర్లక్ష్యం చేసిందని, రానున్న కాలంలో మంత్రి పొన్నం ప్రభాకర్ ఆధ్వర్యంలో హుస్నాబాద్ ప్రాంతంలోని అన్ని దేవాలయాలు అభివృద్ధి చెందుతాయని ఆశాభావం వ్యక్తం చేశారు. కాంగ్రెస్ పార్టీలో చేరి పొన్నం ప్రభాకర్ గెలుపు కోసం కృషి చేసిన తనకు పార్టీ ఏ బాధ్యతలు అప్పగించిన సమర్థవంతంగా నిర్వర్తిస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో గజ్జల సురేష్, మాడుగుల సంపత్, రవీందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.